www.akshratimes.com
తెలుగు దినపత్రిక
# అక్షర టైమ్స్
మా అక్షరం ప్రజల పక్షం
PRGI.NO : APTEL /26/A4786



రూ.100 కోట్లకు పైగా ఆదాయం చూపుతున్న వారి సంఖ్యలో భారీ పెరుగుదల!
576కు పెరిగిన రూ.100 కోట్ల ఆదాయం ఉన్నవాళ్లు

సంపుటి : 01 సంచిక : 48 పేజిలు : 08, వెల రూ. 1 రూ/ మంగళవారం 28 - 07 - 2026
Published by EAST GODAVARI : Circulated by: East Godavari, Polavaram, Kakinada

## వ్యవసాయ రంగంపై
# ఎల్‌నినో ప్రభావం

- ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు
- రైతుల్లో మరింత అవగాహన కల్పించాలి
- ఎల్‌నినో ప్రభావంపై రైతులకు అవగాహన కల్పించాలి
- ఏయే పంటలు సాగు చేయాలనేదానిపై రైతులకు వివరించాలి
- ఆర్టీజీఎస్‌పై అధికారులతో సీఎం చంద్రబాబు సమీక్ష




**అమరావతి :** ఎల్‌నినో ప్రభావంపై రైతుల్లో అవగాహన కల్పించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు సూచించారు. రాష్ట్ర సచివాలయంలో ఆర్టీజీఎస్ కేంద్రం నుంచి వివిధ శాఖల పనితీరుపై సీఎం చర్చించారు. ఈ ఏడాది అంతటా ఎల్‌నినో ప్రభావం చాలా ఎక్కువగా ఉంటుందని అంచనాలు వస్తున్న నేపథ్యంలో ఇప్పటికే తీసుకున్న చర్యలతో పాటు, రైతుల్లో మరింత అవగాహన కల్పించాలని సీఎం ఆదేశించారు. ఎల్‌నినో ప్రభావం వల్ల ఉత్పన్నమయ్యే పరిణామాలను రైతులకు వివరించడంతోపాటు ప్రత్యామ్నాయ పంటలు వేసుకునేలా రైతులను ప్రోత్సహించాలని సూచించారు.ఏ ప్రాంతాల్లో ఏయే పంట సాగు చేయాలనే దానిపై రైతులకు వివరించాలని ముఖ్యమంత్రి చెప్పారు. పంటల బీమా యాక్షన్ ప్లాన్‌ను అమలు చేయాలని సూచించారు. - మిగతా 2 లో

# తక్కువ ధరకే నాణ్యమైన బియ్యం



- పౌరసరఫరాల శాఖ నిర్ణయాన్ని స్వాగతించిన పవన్ కల్యాణ్
- ఆగస్టు 1 నుంచి తక్కువ ధరకే నాణ్యమైన బియ్యం
- సూపర్ ఫైన్ బియ్యం కేజీ రూ. 52
- పచ్చి బియ్యం కేజీ రూ. 50

**అమరావతి :** ఆంధ్రప్రదేశ్ ప్రజలకు ఊరట కలిగిస్తూ పౌర సరఫరాల శాఖ తీసుకున్న నిర్ణయంపై డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ హర్షం వ్యక్తం చేశారు. ఆగస్టు 1వ తేదీ నుంచి రాష్ట్రవ్యాప్తంగా తక్కువ ధరకే నాణ్యమైన బియ్యాన్ని విక్రయించనున్నట్లు ప్రకటించారు. బహిరంగ మార్కెట్లో విపరీతంగా పెరుగుతున్న - మిగతా 2 లో

# రాష్ట్రంలో విద్యా సంస్కరణల పర్వం ముగిసింది

## ఇక ఫలితాలపై దృష్టి సారించాలి

- రాష్ట్ర విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్
- పునాదిపాడు జిల్లా పరిషత్ పాఠశాలలో మంత్రి లోకేశ్ ఆకస్మిక తనిఖీ
- మీకు మార్కులు రాకపోతే సీఎం నా మార్కులు తగ్గిస్తారని విద్యార్థులతో వ్యాఖ్య
- మౌలిక వసతులున్నా అభ్యసన సామర్థ్యాలు తక్కువగా ఉండటంపై అసంతృప్తి
- మధ్యాహ్న భోజనం నాణ్యత, విద్యాకానుకలపై విద్యార్థులను అడిగి తెలుసుకున్న వైనం



**అమరావతి :** రాష్ట్రంలో విద్యా రంగంలో సంస్కరణల పర్వం ముగిసిందని, ఇకపై కేవలం ఫలితాలపైనే పూర్తిస్థాయిలో దృష్టి సారించాలని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ అధికారులను స్పష్టంగా ఆదేశించారు. విద్యార్థులకు మంచి మార్కులు రాకపోతే ముఖ్యమంత్రి చంద్రబాబు తన పనితీరుకు మార్కులు - మిగతా 2 లో



# ఆ ప్రభుత్వ ఉద్యోగాలు చెల్లవు

- సీఎం విజయ్ సర్కార్‌కు హైకోర్టులో ఎదురుదెబ్బ
- కరూర్ బాధితుల నియామకాలు రద్దు
- ఈ నియామకాలు అధికరణ 14,16కు విరుద్ధమని పేర్కొంటూ ప్రభుత్వం జారీ చేసిన జీవోలను కొట్టివేసిన కోర్టు
- ప్రభుత్వ ఉద్యోగాలను విషాదాలకు పరిహారంగా ఇవ్వలేమన్న కోర్టు

**చెన్నై :** కరూర్ తొక్కిసలాట బాధితుల కుటుంబాలకు కారుణ్య నియామకాల కింద ప్రభుత్వ ఉద్యోగాలు కల్పిస్తూ తమిళనాడు ప్రభుత్వం - మిగతా 2 లో

## మతం మారితే
# 'ఎస్సీ' హోదా కోల్పోయినట్లే



- మరోసారి స్పష్టం చేసిన సుప్రీంకోర్టు
- మతం మారితే తక్షణమే ఎస్సీ హోదా రద్దవుతుందన్న సుప్రీంకోర్టు
- హిందూ, సిక్కు, బౌద్ధం కాకుండా వేరే మతంలోకి మారితే ఎస్సీ హోదా కోల్పోతారని గతంలో తీర్పు ఇచ్చిన సుప్రీంకోర్టు
- మతం మారితే ఎస్సీ ప్రయోజనాలు కోల్పోతారని స్పష్టీకరణ
- తాజాగా దానిని పునఃసమీక్షించాలని దాఖలు వేసిన పిటిషన్‌ను కొట్టేసిన సర్వోన్నత న్యాయస్థానం

**ఢిల్లీ :** షెడ్యూల్డ్ కులాల (ఎస్సీ) వర్గానికి చెందిన వ్యక్తి ఇతర మతంలోకి మారితే వారి ఎస్సీ హోదా తక్షణమే రద్దవుతుందని దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు మరోసారి స్పష్టం చేసింది. హిందూ, సిక్కు, బౌద్ధ మతాలను కాదని క్రిస్టియానిటీ లేదా ఇతర మతాలను స్వీకరించిన వ్యక్తులకు ఎస్సీ రిజర్వేషన్లు, కుల ధ్రువీకరణ పత్రాలు చెల్లవంటూ గతంలో - మిగతా 2 లో

భారత వైమానిక స్థావరాలకు దగ్గర్లో
## చైనా అత్యాధునిక ఫైటర్ జెట్లు




# ప్లాస్టిక్ కరెన్సీ నోట్ల ట్రయల్స్‌కు కేంద్రం గ్రీన్ సిగ్నల్

- త్వరలో ప్లాస్టిక్ కరెన్సీ రూ.10, రూ.20 నోట్ల ట్రయల్స్‌కు కేంద్రం గ్రీన్ సిగ్నల్
- ప్రయోగాత్మక పరిశీలన కోసం వంద కోట్ల చొప్పున నోట్లను ముద్రించనున్న ఆర్బీఐ
- కాగితం నోట్లను రద్దు చేసే ఆలోచన లేదని ప్రభుత్వం స్పష్టీకరణ
- ఎక్కువ కాలం మన్నిక, నకిలీని అరికట్టడం పాలిమర్ నోట్ల ప్రత్యేకత



**ఢిల్లీ :** దేశంలో ప్లాస్టిక్ లేదా పాలిమర్ కరెన్సీ నోట్లను ప్రవేశపెట్టే దిశగా కేంద్ర ప్రభుత్వం కీలక ముందడుగు వేసింది. రూ. 10, రూ. 20 విలువ కలిగిన ప్లాస్టిక్ పాలిమర్ నోట్లను ప్రయోగాత్మకంగా పరీక్షించేందుకు భారత రిజర్వ్ బ్యాంక్ (ఆర్బీఐ) చేసిన ప్రతిపాదనకు ప్రభుత్వం ఆమోదం తెలిపింది. ఈ విషయాన్ని కేంద్ర ఆర్థిక శాఖ సహాయ మంత్రి పంకజ్ చౌదరి సోమవారం లోక్‌సభలో ఒక లిఖితపూర్వక సమాధానంలో వెల్లడించారు. ఈ ప్రయోగాల్లో భాగంగా రూ. 10, రూ. 20 డినామినేషన్లలో వంద కోట్ల చొప్పున పాలిమర్ నోట్లను ఆర్బీఐ జారీ చేయనుంది. భారతీయ వాతావరణ పరిస్థితుల్లో ఈ నోట్ల మన్నిక, పనితీరును పరిశీలించడమే ఈ క్షేత్రస్థాయి పరీక్షల ప్రధాన ఉద్దేశం. ఈ ప్రయోగాలు విజయవంతమైతేనే, వీటిని దేశవ్యాప్తంగా విస్తృత స్థాయిలో అందుబాటులోకి - మిగతా 2 లో




# ప్రభుత్వ వైఫల్యాల నుంచి దృష్టి మరల్చేందుకే ఈ ఎత్తుగడ

- తెలంగాణ బీజేపీ చీఫ్ తీవ్ర ఆగ్రహం
- చట్టసభలకు పోటీ చేసే కనీస వయసును 21కి తగ్గించాలన్న సీఎం
- ప్రభుత్వ వైఫల్యాల నుంచి దృష్టి మరల్చేందుకే ఈ ఎత్తుగడ అని రామచందర్ రావు ఆరోపణ
- దమ్ముంటే ఖర్గేను తప్పించి యువనేతకు పగ్గాలు ఇవ్వాలని సవాల్



## సింగరేణిని కేసీఆర్ దారుణంగా
# మోసం చేశారు

- కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి
- సింగరేణి దక్షిణాదిలోనే అతిపెద్ద బొగ్గు ఉత్పత్తి సంస్థ అన్న కిషన్ రెడ్డి
- నాలుగు రాష్ట్రాలతో పాటు ఎన్టీపీసీకి బొగ్గు సరఫరా చేస్తోందని వెల్లడి
- కేసీఆర్ పాలనలో సింగరేణిని రాజకీయ వేదికగా మార్చేశారని మండిపాటు

**హైదరాబాద్ :** మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ సింగరేణి సంస్థను తీవ్రంగా మోసం చేశారని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ఢిల్లీలో ఏర్పాటు చేసిన - మిగతా 2 లో

## తెలంగాణ జాగృతికి
# కొత్త సారథి



- మాధవికి బాధ్యతలు అప్పగించిన కవిత
- రాష్ట్ర అధ్యక్షురాలిగా మారిపల్లి మాధవి
- ఫౌండర్ ఛైర్‌పర్సన్‌గా కొనసాగనున్న కవిత
- నియామక ఉత్తర్వులు జారీ
- కొత్త నాయకత్వంపై కవిత ఆశాభావం

**హైదరాబాద్ :** తెలంగాణ సాంస్కృతిక చైతన్యానికి ప్రతీకగా నిలిచిన తెలంగాణ జాగృతి సంస్థలో కీలక మార్పు చోటుచేసుకుంది. రెండు దశాబ్దాలుగా సంస్థను నడిపించిన కల్వకుంట్ల కవిత - మిగతా 2 లో

## హైడ్రా కమిషనర్ రంగనాథ్
# తొలగింపునకు ఆదేశాలు

- ఐజీ స్థాయి అధికారిని నియమించాలని సూచన
- హైడ్రా కమిషనర్ స్థానం నుంచి రంగనాథ్‌ను తప్పించాలని సీఎస్‌కు ఆదేశం
- లోతుకుంబ భూవ్యవహారంపై విచారణ సందర్భంగా కోర్టు కీలక వ్యాఖ్యలు
- 63 కోర్టు ధిక్కరణ పిటిషన్లపై తీవ్ర ఆగ్రహం
- కోర్టు ఉత్తర్వులను ధిక్కరించడం సరికాదన్న హైకోర్టు
- బేషరతు హైకోర్టుకు క్షమాపణలు చెప్పిన రంగనాథ్



**హైదరాబాద్ :** హైడ్రా కమిషనర్ స్థానం నుంచి రంగనాథ్ ను తప్పించాలని హైకోర్టు ఆదేశించింది. సెక్రటరీ స్థాయి అధికారితో ఆ స్థానాన్ని భర్తీ చేయాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిని ఆదేశించింది. లోతుకుంట భూముల వ్యవహారంలో ఈ మేరకు హైకోర్టు కీలక ఆదేశాలు జారీ చేసింది. లోతుకుంటలోని సర్వే నెంబర్ 1, 2 లలో ఉన్న 40 ఎకరాల భూములు శాంతా శ్రీరామ్ కన్‌స్ట్రక్షన్స్ కంపెనీ స్వాధీనంలో ఉన్నాయి. ఈ భూముల్లో హైడ్రా జోక్యం చేసుకొని ఫెన్సింగ్ వేసిందని, కోర్టు ఉత్తర్వులున్నప్పటికీ లెక్కచేయకుండా హైడ్రా వ్యవహరిస్తోందని శాంతాశ్రీరామ్ కంపెనీ కోర్టు ధిక్కరణ పిటిషన్ దాఖలు చేసింది. ఈ పిటిషన్ పై వరుస విచారణలు చేపట్టిన హైకోర్టు వాదనల సందర్భంగానూ - మిగతా 2 లో

# సంపాదకీయం

## విద్యాసంస్థలు మాదకద్రవ్య రహితంగా మారితేనే భవిష్యత్ సురక్షితం

విద్యాసంస్థలు కేవలం పాఠ్యాంశాలను బోధించే కేంద్రాలు మాత్రమే కావు; అవి భావి పౌరుల వ్యక్తిత్వాన్ని తీర్చిదిద్దే విలువల ఆలయాలు. విద్యార్థుల్లో జ్ఞానం, క్రమశిక్షణ, సామాజిక బాధ్యత, నైతిక విలువలను పెంపొందించే ఈ పవిత్ర వాతావరణం మాదకద్రవ్యాల ప్రభావానికి లోనైతే, దాని దుష్పరిణామాలు ఒక వ్యక్తికే పరిమితం కాకుండా కుటుంబం, సమాజం, దేశ భవిష్యత్తుపైనా తీవ్ర ప్రభావం చూపుతాయి. అందుకే పాఠశాలలు, కళాశాలలు, విశ్వవిద్యాలయాలను పూర్తిగా మాదకద్రవ్య రహిత ప్రాంగణాలుగా తీర్చిదిద్దడం అత్యవసరమైన జాతీయ కర్తవ్యంగా మారింది.ప్రపంచ ఆరోగ్య సంస్థ అంచనాల ప్రకారం, మాదకద్రవ్యాలకు అలవాటు పడే వారిలో అత్యధికులు 15 నుంచి 24 సంవత్సరాల మధ్య వయస్సు కలిగిన యువతే. ఐక్యరాజ్యసమితి మాదకద్రవ్యాలు మరియు నేరాల కార్యాలయం నివేదిక ప్రకారం, ప్రపంచవ్యాప్తంగా 29 కోట్ల మందికి పైగా ఏదో ఒక రూపంలో మాదకద్రవ్యాలను వినియోగిస్తున్నారు. ఈ పరిస్థితి యువత భవిష్యత్తుపై పెను ముప్పుగా మారుతోంది. భారతదేశంలో కూడా పరిస్థితి ఆందోళనకరంగానే ఉంది. కేంద్ర ప్రభుత్వ గణాంకాల ప్రకారం, 2024లో దేశవ్యాప్తంగా స్వాధీనం చేసుకున్న మాదకద్రవ్యాల విలువ సుమారు ?25,330 కోట్లు, ఇది అంతకుముందు ఏడాదితో పోలిస్తే దాదాపు 55 శాతం అధికం. ఈ గణాంకాలు అక్రమ మాదకద్రవ్యాల వ్యాపారం ఎంత వేగంగా విస్తరిస్తోందో స్పష్టం చేస్తున్నాయి.ఈ సవాలును ఎదుర్కొనేందుకు కేంద్ర ప్రభుత్వం పలు చర్యలు చేపట్టింది. నార్కో కోఆర్డినేషన్ సెంటర్ (ఎన్కోర్డ్) ద్వారా కేంద్ర, రాష్ట్ర సంస్థల మధ్య సమన్వయాన్ని బలోపేతం చేస్తుండగా, "నషా ముక్త్ భారత్ అభియాన్" ద్వారా దేశవ్యాప్తంగా విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తోంది. అధికారిక సమాచారం ప్రకారం, ఈ కార్యక్రమం ద్వారా ఇప్పటివరకు 16.5 కోట్ల మందికి పైగా ప్రజలకు అవగాహన కల్పించగా, లక్షలాది మంది యువతకు కౌన్సెలింగ్, చికిత్స, పునరావాస సేవలు అందించబడ్డాయి. విద్యాసంస్థల పరిసరాల్లో ప్రత్యేక నిఘా, హాస్టళ్లలో ఆకస్మిక తనిఖీలు, అనుమానాస్పద కార్యకలాపాలపై సమాచార సేకరణ వంటి చర్యలు కూడా వేగవంతమవుతున్నాయి. అంతర్జాతీయంగా కూడా విద్యాసంస్థలను మాదకద్రవ్య రహిత ప్రాంతాలుగా తీర్చిదిద్దేందుకు అనేక దేశాలు సమగ్ర విధానాలను అమలు చేస్తున్నాయి. పాఠశాల స్థాయి నుంచే మాదకద్రవ్యాల దుష్పరిణామాలపై తప్పనిసరి పాఠ్యాంశాలు, కౌన్సెలింగ్ కేంద్రాలు, తల్లిదండ్రుల భాగస్వామ్యం, విద్యార్థుల మానసిక ఆరోగ్య పర్యవేక్షణ వంటి కార్యక్రమాలు మంచి ఫలితాలను ఇస్తున్నాయి. కేవలం శిక్షలతో కాకుండా అవగాహన, నివారణ, పునరావాసం అనే మూడు అంశాల సమన్వయంతో సమస్యను పరిష్కరించే ప్రయత్నం జరుగుతోంది.భారత్‌లో కూడా ప్రతి విద్యాసంస్థలో యాంటీ-డ్రగ్ కమిటీలు, క్రమానుగత అవగాహన సదస్సులు, విద్యార్థుల కోసం మానసిక ఆరోగ్య సలహా కేంద్రాలు, తల్లిదండ్రులతో నిరంతర సంప్రదింపులు, విద్యార్థుల ప్రవర్తనలో మార్పులను ముందుగానే గుర్తించే వ్యవస్థలను బలోపేతం చేయాల్సిన అవసరం ఉంది. అదే సమయంలో విద్యార్థుల్లో క్రీడలు, యోగా, సాంస్కృతిక కార్యక్రమాలు, సామాజిక సేవా కార్యక్రమాల పట్ల ఆసక్తిని పెంపొందించడం ద్వారా వ్యసనాలకు దూరంగా ఉంచవచ్చు.మాదకద్రవ్య రహిత విద్యాసంస్థలు ఏర్పడితేనే ఆరోగ్యవంతమైన, బాధ్యతాయుతమైన యువతను దేశానికి అందించగలం. ప్రభుత్వం, విద్యాసంస్థలు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు, సమాజం సమిష్టిగా కృషి చేసినప్పుడే ఈ లక్ష్యం సాకారమవుతుంది. యువతను వ్యసనాల బారిన పడకుండా కాపాడడం అంటే ఒక వ్యక్తిని మాత్రమే కాదు, దేశ భవిష్యత్తును సంరక్షించినట్లే. మాదకద్రవ్య రహిత విద్యాసంస్థలే సురక్షిత సమాజానికి, శక్తివంతమైన భారత నిర్మాణానికి తొలి పునాది.

హెచ్.ప్రతాప్ ,
మొబైల్ నెం: 78938 00733

# రాష్ట్రంలో విద్యా సంస్కరణల పర్వం ముగిసింది

**మొదటిపేజీ తరువాయి -** తగ్గిస్తారని, కాబట్టి విద్యార్థులంతా బాగా చదివి మంచి ఫలితాలు సాధించాలని ఆయన ఉత్సాహపరిచారు. సోమవారం కృష్ణా జిల్లా కంకిపాడు మండలం పునాదిపాడులోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను మంత్రి లోకేశ్ ఆకస్మిక ంగా తనిఖీ చేశారు. పాఠశాలలోని వసతులు, విద్యా ప్రమాణాలపై సుదీర్ఘంగా ఆరా తీశారు.తనిఖీలో భాగంగా మంత్రి లోకేశ్ నేరుగా పదో తరగతి 'ఏ' సెక్షన్ గదిలోకి వెళ్లి విద్యార్థులతో ముచ్చటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "గతేడాది ఈ పాఠశాలలో పదో తరగతి ఉత్తీర్ణత శాతం కేవలం 67 శాతంగా ఉంది. ఇది రాష్ట్ర సగటు కంటే 11 శాతం తక్కువ. మీ సీనియర్ల కంటే మీరు బాగా చదివి మెరుగైన ఫలితాలు సాధించాలి. పదో తరగతి, ఇంటర్మీడియట్ అనేవి విద్యార్థి జీవితంలో అత్యంత కీలకమైన దశలు. నా జీవితంలో కూడా ఆ సమయంలోనే మార్పు వచ్చింది. ఇప్పుడు కష్టపడి మంచి మార్కులు తెచ్చుకుంటేనే మీ భవిష్యత్తు బంగారుమయమవుతుంది" అని విద్యార్థుల్లో స్ఫూర్తి నింపారు. అనంతరం పాఠశాలలో అమలవుతున్న 'సర్వేపల్లి రాధాకృష్ణ విద్యార్థి మిత్ర కిట్' అందజేత, మధ్యాహ్న భోజనం నాణ్యత గురించి విద్యార్థు లను అడిగి తెలుసుకున్నారు. భోజనం బాగుందని విద్యా ర్థులు బదులిచ్చారు. ప్రజాప్రభుత్వంలో మధ్యాహ్న భోజనానికి నాణ్యమైన బియ్యం (ఫైన్ రైస్) అందిస్తున్నామని తెలిపారు. "మీలో రాగిజావ ఎంతమందికి ఇష్టం, చిక్కీ ఎంతమందికి ఇష్టం" అని మంత్రి సరదాగా ప్రశ్నించగా, ఎక్కువ మంది చిక్కీకే ఓటేశారు. పాఠశాలలో మౌలిక సదుపా యాలకు 2.76 రేటింగ్ ఉన్నప్పటికీ, విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలు కేవలం 0.9 శాతం రేటింగ్‌తో చాలా తక్కువగా ఉండటంపై మంత్రి తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. "అద్భుతమైన వసతులు, మంచి ఉపాధ్యాయులు ఉన్నా ఫలితాలు ఎందుకు రావడం లేదు పట్టణానికి దగ్గరగా ఉన్న పాఠశాలలో ఈ పరిస్థితి ఆమోదయోగ్యం కాదు" అని అధికారులపై అసహనం వ్యక్తం చేశారు. వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని, అనుమతి లేకుండా ఉపాధ్యా యులు గైర్హాజరు కావడాన్ని సహించేది లేదని హెచ్చరించారు. విద్యావ్యవస్థ విజయవంతం కావాలంటే సాఫ్ట్‌వేర్ (బోధన), హార్డ్‌వేర్ రెండూ ముఖ్యమేనని మంత్రి అభిప్రాయపడ్డారు. ఇంటర్మీడియట్‌లో ఉపాధి అవకాశాలు కల్పించే వొకేషనల్ కోర్సుల ల్యాబ్‌లపై దృష్టి సారించాలని సూచించారు. పాఠశాలలో ఉన్న ప్రత్యేక అవసరాలు గల విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని, పాఠశాల అభివృద్ధిలో పూర్వ విద్యార్థులను కూడా భాగస్వాములను చేయాలని కోరారు. 340 మంది విద్యార్థులున్న ఈ పాఠశాలలో ఫలితాల్లో గణనీయమైన మార్పు కనిపించాలని ఆదేశించారు. అనంతరం 9వ తరగతి విద్యార్థులతో మాట్లాడి, వారికి ఆటోగ్రాఫ్‌లు ఇచ్చి ఉత్సాహపరిచారు.

## వ్యవసాయ రంగంపై ఎల్‌నినో ప్రభావం

**మొదటిపేజీ తరువాయి -** రాష్ట్రంలోని మారుమూల ప్రాంతాల్లో ప్రభుత్వ సేవల విషయంలో కొంత గ్యాప్ ఉందని సీఎం చంద్రబాబు అన్నారు. ఆలూరు నియోజకవర్గ పర్యటనలో ఉద్యోగుల పనితీరు క్షేత్రస్థాయిలో ప్రజల నుంచి వచ్చిన ప్రతిస్పందనను అధికారుల వద్ద సీఎం చంద్రబాబు ప్రస్తావించారు.చదువులో టాపర్ అయిన రంపచోడవరం విద్యార్థి శివాని చనిపోవడం చాలా ఆవేదన కలిగించిందన్నారు. విద్యార్థుల మానసిక ఆరోగ్యాన్ని పరిశీలించేందుకు సైకో మెట్రిక్ టెస్టులను చేయించాలని విద్యా శాఖ ఆదేశించిందని, ఆ దిశగా చర్యలు తీసుకుంటున్నామని అధికారులు సీఎంకు వివరించారు. మానసిక పరిస్థితిని అంచనా వేసేందుకు నిపుణుల సేవలు తీసుకోవడంతోపాటు టీచర్లకు కూడా అవసరమైన మేరకు శిక్షణ ఇవ్వాలని ముఖ్యమంత్రి ఆదేశించారు.మరోవైపు భోగాపురం ఎయిర్‌పోర్టు ప్రారంభోత్సవ ఏర్పాట్లపై సీఎం చంద్రబాబు సమీక్ష నిర్వహించారు. సచివాలయంలో అధికారులతో ఉన్నతస్థాయి సమావేశం నిర్వహించారు. ఆగస్టు 1న ప్రధాని నరేంద్ర మోదీ చేతుల మీదుగా భోగాపురం ఎయిర్‌పోర్టు ప్రారంభం కానుంది. ప్రారంభోత్సవాన్ని విజయవంతంగా నిర్వహించేందుకు అధికారులకు సీఎం కీలక ఆదేశాలు జారీ చేశారు.భద్రత, ట్రాఫిక్, అతిథుల స్వాగత ఏర్పాట్లపై అధికారులతో సమీక్ష చేసారు. ప్రతి శాఖ సమన్వయంతో కార్యక్రమం నిర్వహించాలని సూచించారు. ప్రధాని పర్యటనకు సంబంధించిన అన్ని ఏర్పాట్లు నిర్దిష్ట గడువులో పూర్తి చేయాలని ఆదేశించారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జి. సాయి ప్రసాద్‌తో పాటు పలువురు ఐఏఎస్, ఐపీఎస్ అధికారులు సమావేశానికి హాజరయ్యారు. ఈ సమావేశంలో మంత్రి కొలుసు పార్థసారధి, డీజీపీ హరీష్ కుమార్ గుప్తా సహా వివిధ శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## మతం మారితే 'ఎస్సీ' హోదా కోల్పోయినట్లే



**మొదటిపేజీ తరువాయి -** ఆంధ్రప్రదేశ్ హైకోర్టు ఇచ్చిన తీర్పును సవాలు చేస్తూ దాఖలైన రివ్యూ పిటిషన్‌ను సుప్రీంకోర్టు కొట్టివేసింది. జస్టిస్ ప్రశాంత్ కుమార్ మిశ్రా, జస్టిస్ మన్మోహన్‌లతో కూడిన ధర్మాసనం ఈ పిటిషన్‌ను విచారిం చింది. 1950 నాటి రాజ్యాంగ ఉత్తర్వుల ప్రకారం... హిందూ, సిక్కు, బౌద్ధ మతస్థులు మాత్రమే ఎస్సీ హోదాకు అర్హులని, మతం మారిన మరుక్షణమే ఎస్సీ హోదా, దాని ఆధారిత ప్రయోజనాలు ముగుస్తాయని స్పష్టం చేసింది. హైకోర్టు ఇచ్చిన ఉత్తర్వుల్లో ఎలాంటి పొరపాటు లేదని వ్యాఖ్యానించిన ధర్మాసనం.. పునఃపరిశీలన పిటిషన్‌ను తోసిపుచ్చింది.ఒకవేళ ఎవరైనా తిరిగి ఎస్సీ హోదాను పొందాలంటే... రాజ్యాంగం నిర్దేశించిన మూడు ప్రధాన నిబంధనలకు (పుట్టుకతో ఎస్సీ అయి ఉండటం, స్వచ్ఛందంగా తిరిగి సొంత మతంలోకి రావడం, మూల కుల సమాజం వారిని ఆమోదించడం) కట్టుబడి ఉండాలని ధర్మాసనం పేర్కొంది. సుప్రీంకోర్టు వెలువరించిన ఈ కీలక తీర్పు దేశవ్యాప్తంగా ఉన్న రిజర్వేషన్ విధానాలు, మత మార్పిడి వ్యవహారాలపై తీవ్ర ప్రభావం చూపనుంది.

## ఆ ప్రభుత్వ ఉద్యోగాలు చెల్లవు

**మొదటిపేజీ తరువాయి -** జారీ చేసిన ఉత్తర్వులను మద్రాస్ హైకోర్టు కొట్టివేసింది. ఈ నియామకాలు రాజ్యాంగంలోని 14, 16 అధికరణాలకు (సమానత్వపు హక్కు, ప్రభుత్వ ఉద్యోగాల్లో సమాన అవకాశాలు) విరుద్ధమని పేర్కొంటూ సోమవారం కీలక తీర్పు వెలువరించింది.జస్టిస్ సీవీ కార్తికేయన్, జస్టిస్ ఆర్. శక్తివేల్‌లతో కూడిన ధర్మాసనం ఈ మేరకు ప్రభుత్వ ఉత్తర్వులను రద్దు చేసింది. "విషాదకర ఘటనలు సంభవించినప్పుడు పరిహారంగా ప్రభుత్వ ఉద్యోగాలను పంపిణీ చేయలేరు. ఇది ఇప్పటికే కారుణ్య నియామకాల కోసం ఎదురుచూస్తున్న వారికి, విధి నిర్వహణలో ఉండి మరణించిన ఉద్యోగుల కుటుంబాలకు అన్యాయం చేయడమే అవుతుంది" అని కోర్టు అభిప్రాయపడింది. ఇటువంటి నియామకాలను అనుమతిస్తే భవిష్యత్తులో అగ్నిప్రమాదాలు, రోడ్డు ప్రమాదాల వంటి ఇతర ఘటనలు జరిగినప్పుడు కూడా బాధితులు ఇదే తరహా డిమాండ్లు చేసే ప్రమాదం ఉందని ధర్మాసనం హెచ్చరించింది.గత ఏడాది సెప్టెంబర్ 27న కరూర్‌లో ప్రస్తుత ముఖ్యమంత్రి విజయ్ నిర్వహించిన తమిళగ వెట్రి కళగం (టీవీకే) ర్యాలీలో జరిగిన తొక్కిసలాటలో 41 మంది మరణించిన విషయం తెలిసిందే. ఇటీవలే ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన విజయ్, తన కరూర్ పర్యటనలో బాధితుల కుటుంబాలకు చెందిన 31 మందికి వివిధ ప్రభుత్వ శాఖల్లో జూనియర్ అసిస్టెంట్, ఆఫీస్ అసిస్టెంట్ వంటి ఉద్యోగాలకు సంబంధించిన నియామక పత్రాలను అందజేశారు. వారిలో ఇప్పటికే 29 మంది విధుల్లో చేరారు.ఈ నియామకాలను సవాలు చేస్తూ దాఖలైన పిటిషన్లపై విచారణ జరిపిన హైకోర్టు, ప్రభుత్వ నిర్ణయం చట్టవిరుద్ధమని తేల్చింది. నేరుగా ఉద్యోగాలు కల్పించడానికి బదులుగా బాధితుల కుటుంబ సభ్యులకు నైపుణ్యాభివృద్ధి, వ్యవస్థాపక శిక్షణ వంటివి అందించి, వారు స్వశక్తితో ఆర్థికంగా ఎదిగేలా ప్రోత్సహించాలని ప్రభుత్వానికి సూచించింది.

## ప్రభుత్వ వైఫల్యాల నుంచి దృష్టి మరల్చేందుకే ఈ ఎత్తుగడ

**మొదటిపేజీ తరువాయి -** చట్టసభలకు పోటీ చేసే కనీస వయసును 25 నుంచి 21 ఏళ్లకు తగ్గించాలన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రతిపాదనను తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు ఎన్. రాంచందర్ రావు కొట్టిపారేశారు. కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాల నుంచి ప్రజల దృష్టిని మళ్లించేందుకే సీఎం ఈ కొత్త అంశాన్ని తెరపైకి తెచ్చారని ఆయన ఆరోపించారు.ఆయన మీడియా సమావేశంలో మాట్లాడుతూ, ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో విఫలమైన ప్రభుత్వాన్ని జెన్-జీ యువత ప్రశ్నిస్తారనే భయంతోనే రేవంత్ రెడ్డి ఈ ప్రతిపాదనను ముందుకు తీసుకువచ్చారని అన్నారు. చట్టసభల సభ్యులకు తగిన అనుభవం అవసరమని భావించే డాక్టర్ బీఆర్ అంబేద్కర్ వంటి రాజ్యాంగ నిర్మాతలు ఈ వయసును 25 ఏళ్లుగా నిర్ధారించారని ఆయన గుర్తుచేశారు.కాంగ్రెస్ పార్టీకి నిజంగా యువతపై చిత్తశుద్ధి ఉంటే, పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేను తొలగించి ఒక యువ నేతకు బాధ్యతలు అప్పగించాలని రాంచందర్ రావు సవాల్ విసిరారు. తమ పార్టీ మాత్రం నితిన్ నబీన్‌ను జాతీయ అధ్యక్షుడిగా నియమించి యువతకు నిజమైన ప్రాధాన్యత ఇచ్చిందని ఆయన పోల్చి చెప్పారు. దేశంలోని యువత బీజేపీపైనే విశ్వాసం ఉంచిందని, అందుకే తమ పార్టీ అతిపెద్ద రాజకీయ శక్తిగా కొనసాగుతోందని పేర్కొన్నారు.ఆదివారం హైదరాబాద్‌లో జరిగిన జెన్-జీ ర్యాలీలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ, 21 ఏళ్లకే ఐఏఎస్, ఐపీఎస్ అధికారులుగా, స్థానిక సంస్థల ప్రతినిధులుగా పోటీ చేయగలిగినప్పుడు, ఎమ్మెల్యే, ఎంపీలుగా ఎందుకు పోటీ చేయకూడదని ప్రశ్నించారు. ఈ అంశంపై ఆగస్టు మొదటి వారంలో శాసనసభ, మండలి ప్రత్యేక సమావేశాలు నిర్వహించి తీర్మానం చేస్తామని, దాన్ని ప్రధాని నరేంద్ర మోదీకి పంపుతామని ప్రకటించారు.

# హైడ్రా కమిషనర్ రంగనాథ్ తొలగింపునకు ఆదేశాలు

**మొదటిపేజీ తరువాయి -** పలు కీలక వ్యాఖ్యలు చేసింది.ఈ నెల 20వ తేదీన శాంతా శ్రీరామ్ కన్‌స్ట్రక్షన్స్ కంపెనీ ఎండీ నరసయ్య కోర్టు ధిక్కరణ పిటిషన్ దాఖలు చేశారు. 40 ఎకరాల భూమి శాంతా శ్రీరామ్ కన్‌స్ట్రక్షన్స్ కంపెనీకే చెందుతుందని కోర్టు ఉత్తర్వులున్నప్పటికీ హైడ్రా అధికారులు ఫెన్సింగ్ వేశారని కోర్టుకు తెలిపింది. 20వ తేదీ జరిగిన విచారణ సందర్భంగా హైడ్రాపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. కోర్టు ధిక్కరణకు పాల్పడినందుకు రంగనాథ్‌ను అరెస్ట్ చేసి కోర్టుకు తీసుకురావాల్సిందిగా డీజీపీని ఆదేశిస్తామని పేర్కొంది. సాయంత్రంలోపు రంగనాథ్ విచారణకు హాజరవుతారని హైడ్రా తరపు న్యాయవాది కోర్టును కోరడంతో అంగీకరించింది. ఆ మేరకు రంగనాథ్ హాజరయ్యారు.హైడ్రా తరపున అడ్వకేట్ జనరల్ సుదర్శన్ రెడ్డి వాదనలు వినిపించారు. సర్వే నెంబర్ 1,2 లలో ఉన్న 40 ఎకరాల భూమిలో జోక్యం హైడ్రా జోక్యం చేసుకోదని ఏజీ కోర్టుకు హామీ ఇచ్చారు. అఫిడవిట్ దాఖలు చేయాలంటూ హైకోర్టు విచారణను 23వ తేదీకి వాయిదా వేసింది. ఏజీ హామీ ఇచ్చినా హైడ్రా అధికారులు యంత్రాలతో మరోసారి తమ స్థలంలోకి వచ్చారని శాంతాశ్రీరామ్ కంపెనీ మధ్యంతర పిటిషన్ దాఖలు చేసింది. ఈ పిటిషన్‌పై విచారణ సందర్భంగా హైకోర్టు హైడ్రాపై మరోసారి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. ప్రైవేట్ స్థలానికి బ్రిగేడియర్ స్థాయి అధికారి పర్యవేక్షణలో 10 మంది ఆర్మీ జవాన్లతో రక్షణ కల్పించాలని ఆదేశించింది. ఈ మేరకు చర్యలు తీసుకోవాలని రిజిస్ట్రార్ జనరల్‌ను ఆదేశించింది. అఫిడవిట్ దాఖలు చేస్తామని ఉత్తర్వులను వాయిదా వేయాలని ఏజీ కోరగా ఆ మేరకు కోర్టు ఒకరోజు గడువు ఇచ్చింది. 24వ తేదీ ఏజీ ప్రాథమిక అఫిడవిట్ దాఖలు చేశారు.ప్రైవేట్ భూమిలో జోక్యం చేసుకోలేదని, పూర్తి స్థాయి అఫిడవిట్ దాఖలు చేయడానికి సమయం కోరడంతో అంగీకరించిన హైకోర్టు హైడ్రా కమిషనర్ క్షమాపణలతో అఫిడవిట్ దాఖలు చేయాలని ఆదేశించింది. ఈ రోజు రంగనాథ్ అఫిడవిట్ దాఖలు చేశారు. హైకోర్టుకు క్షమాపణలు చెప్పిన రంగనాథ్ కోర్టులు, న్యాయవ్యవస్థపై తనకు ఎంతో గౌరవం ఉందని అఫిడవిట్‌లో పేర్కొంది. లోతుకుంటలోని సర్వే నెం 1,2 లలో ఉన్న 40 ఎకరాల భూమిలోకి హైడ్రా వెళ్లలేదని, పిటిషనర్ అవాస్తవాలు పేర్కొన్నరన్నారు. కోర్టు ధిక్కరణ పిటిషన్‌పై ఉత్తర్వులు వెలువరించిన హైకోర్టు కమిషనర్ రంగనాథ్‌ను ఆ పదవి నుంచి తొలగించాలని ఆదేశించింది.9 తలలున్న విష సర్పంలా కమిషనర్ వ్యవహరిస్తున్నారని, బలగం, యంత్రాలతో భయాందోళనలు సృష్టిస్తున్నారన్నారు. కానీ సామాన్యులు న్యాయం కోసం కోర్టులను ఆశ్రయించే హక్కు ఉందన్నారు. కోర్టు ఉత్తర్వులను అమలుపరిచే



బాధ్యత ప్రభుత్వం, అధికారులపైన ఉందన్నారు. హైడ్రాపైన 63 కోర్టు ధిక్కరణ పిటిషన్లు దాఖలు కావడం దేనికి సంకేతమన్నారు. కోర్టు ఉత్తర్వులను ఉల్లంఘించడం మంచి పరిణామం కాదన్నారు. హైడ్రా కేవలం ప్రభుత్వం ఆస్తుల రక్షణకే ఉందని, ప్రైవేట్ భూముల్లో జోక్యం చేసుకోవడానికి కాదని హైకోర్టు పేర్కొంది. రంగనాథ్‌ను హైడ్రా కమిషనర్ స్థానం నుంచి తప్పించి సెక్రటరీ స్థాయి అధికారిని వెంటనే నియమించాలనీ సీఎస్‌ను ఆదేశించారు. దీనికి సంబంధించిన ఉత్తర్వులు 2 రోజుల్లోపు వెలువడే అవకాశం ఉంది.

## తక్కువ ధరకే నాణ్యమైన బియ్యం

**మొదటిపేజీ తరువాయి -** ధరల నుంచి సామాన్యులను కాపాడేందుకు, ఏపీ ప్రజలకు అండగా నిలిచేందుకే కూటమి ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుందని ఆయన తెలిపారు. ఈ నిర్ణయం అమలు కోసం పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ ప్రత్యేక చొరవ తీసుకున్నారంటూ పవన్ కల్యాణ్ కొనియాడారు. పౌర సరఫరాల శాఖ ఆధ్వర్యంలో రాష్ట్రంలోని 130 రైతుబజార్లు, 500 రైస్ మిల్లర్ల ప్రత్యేక కౌంటర్ల ద్వారా ఈ బియ్యాన్ని అందుబాటులో ఉంచనున్నారు.

**ధరల వివరాలు:**

బీపీటీ సూపర్ ఫైన్ బియ్యం: కేజీ రూ. 52
గ్రేడ్-1 పచ్చి బియ్యం (రా రైస్): కేజీ రూ. 50

బహిరంగ మార్కెట్ ధరలపై అత్యవసరంగా సమీక్షించి, రైస్ మిల్లర్లతో మాట్లాడి ప్రజలకు అందుబాటు ఉండేలా ఈ నిర్ణయం తీసుకున్నట్లు డిప్యూటీ సీఎం ఆఫీస్ ఎక్స్ వేదికగా స్పష్టం చేసింది. ప్రభుత్వ తీరు సామాన్యుల ఆర్థిక భారాన్ని గణనీయంగా తగ్గిస్తుందని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు.

## ప్లాస్టిక్ కరెన్సీ నోట్ల ట్రయల్స్‌కు కేంద్రం గ్రీన్ సిగ్నల్

**మొదటిపేజీ తరువాయి -** తీసుకురావడంపై తుది నిర్ణయం తీసుకుంటారు.అయితే, ప్లాస్టిక్ పాలిమర్ నోట్లను ప్రవేశపెడుతున్నంత మాత్రాన ప్రస్తుతం చలామణిలో ఉన్న కాగితపు నోట్లను రద్దు చేసే ప్రతిపాదన ఏదీ లేదని ప్రభుత్వం స్పష్టం చేసింది. కాగితపు నోట్లతో పాటే పాలిమర్ నోట్లు కూడా సమాంతరంగా చెలామణిలో ఉంటాయని మంత్రి వివరించారు.సాధారణ కాగితపు నోట్లతో పోలిస్తే పాలిమర్ నోట్లు ఎక్కువ కాలం మన్నిక కలిగి ఉంటాయని, ఇవి సులభంగా పాడవవని ఆర్బీఐ పేర్కొంది. ముఖ్యంగా తక్కువ విలువ కలిగిన నోట్లు త్వరగా చిరిగిపోతుండటంతో, వాటిని తరచూ మార్చాల్సి వస్తోంది. పాలిమర్ నోట్ల వినియోగం వల్ల ముద్రణ మరియు నిర్వహణ ఖర్చులు గణనీయంగా తగ్గుతాయని ప్రభుత్వం భావిస్తోంది.

## తెలంగాణ జాగృతికి కొత్త సారథి

**మొదటిపేజీ తరువాయి -** ఇకపై ఫౌండర్ ఛైర్‌పర్సన్‌గా కొనసాగనున్నారు. రాష్ట్ర అధ్యక్షురాలి బాధ్యతలను మారిపల్లి మాధవికి అప్పగించారు. సంస్థ ప్రయాణంలో ఇది కొత్త అధ్యాయమని చెబుతున్న నాయకత్వం, తెలంగాణ ఆత్మగౌరవం, సాంస్కృతిక పరిరక్షణ లక్ష్యాలతో ముందుకు సాగుతామనే నమ్మకాన్ని వ్యక్తం చేశారు.మారిపల్లి మాధవిని నియమిస్తూ కవిత సోమవారం అధికారిక ఉత్తర్వులు జారీ చేశారు. ఈ నియామకం వెంటనే అమల్లోకి వస్తుందని స్పష్టం చేశారు. సంస్థ కార్యకలాపాలను మరింత విస్తరించే లక్ష్యంతోనే ఈ నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించారు. కొత్త నాయకత్వంలో జాగృతి మరింత బలోపేతం అవుతుందనే ఆశాభావం వ్యక్తం చేశారు.తెలంగాణ సాంస్కృతిక పునరుజ్జీవం, ఆత్మగౌరవ పరిరక్షణే జాగృతి ప్రధాన లక్ష్యమని కవిత పేర్కొన్నారు. ప్రత్యేక రాష్ట్ర ఉద్యమం ఉధృతంగా సాగుతున్న సమయంలో తెలంగాణ చరిత్ర, సంస్కృతిని ప్రపంచానికి పరిచయం చేయాలనే ఉద్దేశంతో 2006లో ఈ సంస్థను స్థాపించినట్లు గుర్తు చేశారు. ఉద్యమానికి సాంస్కృతిక బలం చేకూర్చడంలో జాగృతి కీలక పాత్ర పోషించిందన్నారు. తెలంగాణ ప్రత్యేకతను దేశవ్యాప్తంగా చాటిచెప్పేందుకు సంస్థ నిరంతరం కృషి చేసిందని చెప్పారు. అదే స్ఫూర్తితో ముందుకూ ప్రయాణం కొనసాగుతుందని వెల్లడించారు.తెలంగాణ పల్లెలకే పరిమితమైన బతుకమ్మ పండుగను ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందేలా చేయడంలో జాగృతి విశేష కృషి చేసిందని కవిత పేర్కొన్నారు. బతుకమ్మ ఉత్సవాల ద్వారా మహిళలను పెద్ద ఎత్తున తెలంగాణ ఉద్యమంలో భాగస్వాములను చేసిన ఘనత ఈ సంస్థకే దక్కుతుందన్నారు. సామాజిక, సాంస్కృతిక కార్యక్రమాలతో ప్రజల్లో చైతన్యం పెంచేందుకు నిరంతరం పనిచేసిందని వివరించారు.

## సింగరేణిని కేసీఆర్ దారుణంగా మోసం చేశారు



**మొదటిపేజీ తరువాయి -** మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ... సింగరేణి దక్షిణాదిలోనే అతిపెద్ద బొగ్గు ఉత్పత్తి సంస్థ అని, తెలంగాణతో పాటు కర్ణాటక, ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్రలతో పాటు ఎన్టీపీసీకి ఇది బొగ్గును సరఫరా చేస్తోందని గుర్తుచేశారు.గత బీఆర్ఎస్ ప్రభుత్వం తన స్వార్థ రాజకీయాల కోసం సింగరేణిని వాడుకుని, దానికి తీవ్ర ఆర్థిక నష్టాన్ని చేకూర్చిందని కిషన్ రెడ్డి ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వానికి ఈ సంస్థలో 49 శాతం వాటా, తెలంగాణ ప్రభుత్వానికి 51 శాతం వాటా ఉందన్న ఆయన... కేసీఆర్ పాలనలో సింగరేణిని ఒక రాజకీయ వేదికగా మార్చేసి, దాని ఆదాయానికి కోలుకోలేని గండి కొట్టారని విమర్శించారు. కార్మికుల సంక్షేమం, సంస్థ అభివృద్ధిని పక్కనబెట్టి రాజకీయ ప్రయోజనాలకే ప్రాధాన్యమిచ్చారని మండిపడ్డారు.రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటికీ సింగరేణి పరిస్థితిలో పెద్దగా మార్పు ఏమీ రాలేదని ఆయన వ్యాఖ్యానించారు. ఇప్పటికైనా ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం స్పందించి, సింగరేణి పునరుద్ధరణకు, కార్మికుల సంక్షేమానికి తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. కిషన్ రెడ్డి చేసిన ఈ వ్యాఖ్యలు ప్రస్తుతం తెలంగాణ రాజకీయాల్లో తీవ్ర చర్చనీయాంశంగా మారాయి.

# భారత వైమానిక స్థావరాలకు దగ్గర్లో చైనా అత్యాధునిక ఫైటర్ జెట్లు

**భారత సరిహద్దు సమీపంలో చైనా 11 జే-20 స్టెల్త్ జెట్లను మోహరింపు**

**లడఖ్ సమీపంలోని హోటన్ ఎయిర్‌బేస్‌లో ఏడు, అరుణాచల్ వద్ద మరో నాలుగు జెట్లు**

**శాటిలైట్ చిత్రాల ద్వారా వెలుగులోకి వచ్చిన చైనా సైనిక సన్నాహాలు**



**మొదటిపేజీ తరువాయి -** భారత సరిహద్దుకు సమీపంలో చైనా తన సైనిక కదలికలను మరోసారి ముమ్మరం చేసింది. తన అత్యాధునిక 'జే-20' 'మైటీ డ్రాగన్' స్టెల్త్ ఫైటర్ జెట్లలో కనీసం 11 విమానాలను భారత్‌కు సమీపంలోని రెండు కీలక వైమానిక స్థావరాల్లో మోహరించినట్లు తాజాగా వెల్లడైంది. జూన్ చివరి వారం, జూలై ప్రారంభంలో చేపట్టిన ఈ మోహరింపులకు సంబంధించిన వివరాలు వాణిజ్య ఉపగ్రహ చిత్రాల (కమర్షియల్ శాటిలైట్ చిత్రాలు) ద్వారా వెలుగులోకి వచ్చాయి.జూలై 9వ తేదీ నాటి ఉపగ్రహ చిత్రాల ప్రకారం, జిన్‌జియాంగ్‌లోని హోటన్ ఎయిర్‌బేస్‌లో ఏడు జే-20 జెట్లు ఒకేచోట మోహరించి ఉన్నాయి. ఈ వైమానిక స్థావరం లడఖ్‌లోని లేహ్‌కు 389 కిలోమీటర్ల దూరంలో ఉండగా, భారత వాయుసేనకు వ్యూహాత్మకంగా కీలకమైన దౌలత్ బేగ్ ఓల్డీ ఎయిర్‌ఫీల్డ్‌కు కేవలం 245 కిలోమీటర్ల దూరంలోనే ఉంది. ఒకే స్థావరంలో ఇన్ని జే-20 జెట్లు కనిపించడం ఇదే తొలిసారి కావడం గమనార్హం. మరోవైపు, టిబెట్‌లోని డామ్క్సంగ్ ఎయిర్‌బేస్‌లో మరో నాలుగు జే-20 జెట్లను గుర్తించారు. ఈ స్థావరం అరుణాచల్ ప్రదేశ్‌లోని తవాంగ్‌కు సుమారు 344 కిలోమీటర్ల దూరంలో ఉంది.ఈ పరిణామాలపై మాజీ ఫైటర్ పైలట్ సమీర్ జోషి విశ్లేషిస్తూ, "ఎత్తైన పీఠభూమి ప్రాంతాల్లో ఐదో తరం ఫైటర్ జెట్లను నడపడం చైనా వాయుసేనకు ఇప్పుడు ఒక సాధారణ ప్రక్రియగా మారింది. ఇది కేవలం హెచ్చరిక మాత్రమే కాదు. భారత వాయుసేన ఇకపై ఉత్తర సరిహద్దులో స్టెల్త్ విమానాల ముప్పును ఒక ప్రామాణిక సవాలుగా పరిగణించాల్సి ఉంటుంది. ఈ నేపథ్యంలో కౌంటర్-స్టెల్త్ సెన్సార్లు, సమీకృత వాయు రక్షణ వ్యవస్థల అవసరం ఎంతైనా ఉంది" అని పేర్కొన్నారు.జే-20 లోని అత్యాధునిక స్టెల్త్ పరిజ్ఞానం కారణంగా, భారత వాయుసేనలోని రఫేల్ వంటి విమానాల కంటే దీని రాడార్ సిగ్నేచర్ చాలా తక్కువగా ఉంటుంది. ప్రస్తుతం భారత్ వద్ద పూర్తిస్థాయి స్టెల్త్ ఫైటర్ జెట్‌లు అందుబాటులో లేవు. దేశీయంగా అభివృద్ధి చేస్తున్న అడ్వాన్స్‌డ్ మీడియం కంబాట్ ఎయిర్‌క్రాఫ్ట్ క్రియాశీలక వినియోగంలోకి రావడానికి కనీసం మరో దశాబ్ద కాలం పట్టే అవకాశం ఉంది. కాగా, చైనా తన జే-20 విమానాల ఉత్పత్తిని వేగవంతం చేస్తోంది. 2026 నాటికి వీటి సంఖ్య 500కు చేరుకోవచ్చని రక్షణ రంగ నిపుణులు అంచనా వేస్తున్నారు.

www.akshratimes.com
తెలుగు దినపత్రిక
అక్షర టైమ్స్
మా అక్షరం ప్రజల పక్షం
గ్రేటర్ హైదరాబాద్, ఈస్ట్ గోదావరి, కాకినాడ జిల్లా, వెస్ట్ గోదావరి, ఏలూరు జిల్లా

# శ్రీ నిలయ అపార్ట్‌మెంట్‌లో 'సురక్ష యాప్'పై విస్తృత అవగాహన కార్యక్రమం



**కాప్రా,జులై 27 .అక్షర టైమ్స్ :(ప్రతినిధి గోపగాని పాండు)** పట్టణ ప్రాంతాల్లో పెరుగుతున్న నేరాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండటంతో పాటు సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకుని తమ భద్రతను మరింత బలోపేతం చేసుకోవాలని కుషాయిగూడ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ఎల్. భాస్కర్ రెడ్డి సూచించారు. కాప్రా సర్కిల్ పరిధిలోని కమలానగర్‌లో ఉన్న శ్రీ నిలయ అపార్ట్‌మెంట్‌లో నివాసితులకు "సురక్ష యాప్" వినియోగంపై ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సీఐ భాస్కర్ రెడ్డి, మహిళలు, వృద్ధులు, ఒంటరిగా నివసించే వారు అత్యవసర పరిస్థితుల్లో ఎలా స్పందించాలి, పోలీసుల సహాయాన్ని ఎంత త్వరగా పొందాలి అనే అంశాలను వివరించారు. ప్రస్తుతం నగరంలో జరుగుతున్న చోరీలు, దోపిడీలు, మోసాలు వంటి ఘటనలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ముఖ్యంగా ఇతర రాష్ట్రాలు, దేశాల నుంచి ఉపాధి పేరుతో నగరానికి వచ్చి పని ముసుగులో నేరాలకు పాల్పడుతున్న కొందరి కారణంగా ఇంటి పనివారు, కూలీలు, సెక్యూరిటీ సిబ్బంది లేదా ఇతర ఉద్యోగులను నియమించుకునే ముందు వారి పూర్తి వివరాలు, గుర్తింపు పత్రాలు, చిరునామా, పోలీసు వెరిఫికేషన్ వంటి అంశాలను తప్పనిసరిగా పరిశీలించాలని తెలిపారు. పూర్తి సమాచారం తెలుసుకున్న తర్వాతే పనిలోకి తీసుకోవాలని అపార్ట్‌మెంట్ వాసులకు సూచించారు. ఈ సందర్భంగా "సురక్ష యాప్"లో అందుబాటులో ఉన్న ఎమర్జెన్సీ ఎస్ ఓ ఎస్ ఎస్ బటన్, లైవ్ లొకేషన్ షేరింగ్, అత్యవసర పోలీసు సేవలు, తక్షణ సహాయ అభ్యర్థన వంటి ఫీచర్లను సీఐ వివరంగా వివరించారు. ప్రమాద సమయంలో యాప్‌లోని ఎస్ ఓ ఎస్ ఎస్ బటన్‌ను నొక్కితే సంబంధిత పోలీసు అధికారులకు వెంటనే సమాచారం చేరుతుందని, దీంతో తక్షణ సహాయం అందించే అవకాశం ఉంటుందని తెలిపారు. ప్రతి కుటుంబ సభ్యుడు తమ మొబైల్ ఫోన్‌లో సురక్ష యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకుని వినియోగించాలని సూచించారు. ప్రజల సహకారం ఉంటేనే నేరాలను అరికట్టడం మరింత సులభమవుతుందని పేర్కొన్న ఆయన, అనుమానాస్పద వ్యక్తులు కనిపించినా, అనుమానాస్పద కార్యకలాపాలు గమనించినా వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. పోలీసు శాఖ ప్రజల భద్రత కోసం ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ వెంకన్న, శ్రీ నిలయ అపార్ట్‌మెంట్ నివాసితులు తుమ్మల హేమలత, తుమ్మల నాగేంద్ర ప్రసాద్, మదన్, భక్త సింగ్, కమలానగర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు బూడిద జనార్ధన్ గౌడ్, కమిటీ సభ్యులు వరకాల పెంటయ్య గౌడ్, చిన్న యాదవ్, ఎం.ఎన్. చారి, బాలరాజు, సి.ఎన్. రావు, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# కుషాయిగూడలో చలాన్ల కలకలం ప్రజలను వేధిస్తున్నారంటూ ఆగ్రహం



**కుషాయిగూడ,జులై 27 .అక్షర టైమ్స్ :(జిల్లా ప్రతినిధి గోపగాని పాండు)** మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కుషాయిగూడ బస్‌స్టాప్ పరిసర ప్రాంతాల్లో వాహనాల నిలుపుదల పేరుతో ట్రాఫిక్ పోలీసులు విధిస్తున్న జరిమానాలపై స్థానికులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. నో పార్కింగ్ పేరుతో అకస్మాత్తుగా బోర్డులు ఏర్పాటు చేసి, ప్రజలకు సరైన అవగాహన కల్పించకుండా ప్రతిరోజూ పెద్దఎత్తున జరిమానాలు విధిస్తున్నారని ఆరోపిస్తున్నారు. ఈ వ్యవహారం కారణంగా వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. స్థానికుల కథనం ప్రకారం, గతంలో వాహనాలు నిలిపే ప్రాంతాల్లో ఇటీవల "వాహనాలు నిలపరాదు" అనే బోర్డులు ఏర్పాటు చేసి, అక్కడ వాహనాలు నిలిపిన వారిపై వరుసగా జరిమానాలు విధిస్తున్నారని తెలిపారు. అంతేకాకుండా, కొన్ని దుకాణాల షెడ్ల కింద నిలిపిన ద్విచక్ర వాహనాలను సైతం రోడ్డుపైకి తీసుకువచ్చి ఫొటోలు తీసి జరిమానాలు విధిస్తున్నారని ఆరోపించారు. దీంతో వాహనదారులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారని పేర్కొన్నారు. ఈ అంశంపై ప్రశ్నించిన స్థానికులు, సంక్షేమ సంఘాల ప్రతినిధులకు కొందరు సిబ్బంది నుంచి అనుచితంగా స్పందించారనే ఆరోపణలు కూడా వినిపిస్తున్నాయి. ప్రజలతో మర్యాదపూర్వకంగా వ్యవహరించాల్సిన బాధ్యత ఉన్న అధికారులు నిర్లక్ష్యంగా స్పందించడం బాధాకరమని స్థానికులు అభిప్రాయపడుతున్నారు. ప్రజల భద్రత, ట్రాఫిక్ నియంత్రణ కోసం నిబంధనలు అమలు చేయడం అవసరమేనని, అయితే వాటి అమలులో పారదర్శకత, న్యాయం, ప్రజలకు ముందస్తు అవగాహన ఉండాలని స్థానికులు కోరుతున్నారు. జరిమానాల పేరుతో సామాన్య ప్రజలను ఇబ్బందులకు గురిచేయడం తగదని వారు పేర్కొన్నారు. ఈ వ్యవహారంపై పోలీసు ఉన్నతాధికారులు వెంటనే సమగ్ర విచారణ జరిపించి, వాస్తవ పరిస్థితులను పరిశీలించాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. ఒకవేళ ఆరోపణల్లో నిజానిజాలు తేలితే బాధ్యులపై తగిన చర్యలు తీసుకుని ప్రజలకు న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా కుషాయిగూడ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి, సామాజిక కార్యకర్త, తెలంగాణ రాజ్యాధికార పార్టీ మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు పనగట్ల చక్రపాణి గౌడ్ మాట్లాడుతూ, పోలీసులు ప్రజలకు సేవ చేసే దృక్పథంతో పనిచేయాలని, ప్రజలను ఇబ్బందులకు గురిచేసే విధానాలకు స్వస్తి పలకాలని కోరారు. ట్రాఫిక్ నిబంధనలు కచ్చితంగా అమలు చేయాల్సిందే కానీ, అవి ప్రజలకు అన్యాయం జరిగేలా ఉండకూడదని ఆయన అభిప్రాయపడ్డారు. ప్రజల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని పార్కింగ్ వ్యవస్థను శాస్త్రీయంగా రూపొందించి, స్పష్టమైన సూచిక బోర్డులు ఏర్పాటు చేసి, నిబంధనలను సమానంగా అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

# రేషన్ కార్డుపై కొత్త నిబంధన.. అందరికీ ఈ కేవైసీ తప్పనిసరి

**లబ్ధిదారులకు చివరి అవకాశం..**

**జులై 31లోపు ఈ--కేవైసీ**

**మేడ్చల్ మల్కాజ్గిరి,జులై 27 .అక్షర టైమ్స్ :జిల్లా ప్రతినిధి గోపగాని పాండు)** రేషన్ కార్డుదారులు తప్పనిసరిగా జూలై 31వ తేదీలోపు ఈ--కేవైసీ (వ-ఖ్జ) పూర్తి చేసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వం మరోసారి విజ్ఞప్తి చేసింది. గడువులోగా ఈ--కేవైసీ చేయించుకోని లబ్ధిదారులు భవిష్యత్తులో రేషన్ బియ్యం, ఇతర ప్రజా పంపిణీ వ్యవస్థ (పీడీఎస్) ద్వారా అందే ప్రభుత్వ సంక్షేమ ప్రయోజనాలను పొందడంలో ఇబ్బందులు ఎదుర్కొనే అవకాశం ఉందని అధికారులు స్పష్టం చేస్తున్నారు. ప్రభుత్వం విడుదల చేసిన అవగాహన పోస్టర్‌లో కూడా రేషన్ కార్డులో పేరున్న ప్రతి సభ్యుడు బయోమెట్రిక్ ఆధారంగా ఈ--కేవైసీ చేయించుకోవాలని సూచించింది. ఈ ప్రక్రియ పూర్తిగా ఉచితమని, సమీపంలోని రేషన్ దుకాణాన్ని సందర్శించి వేలిముద్రల ద్వారా కొద్ది నిమిషాల్లోనే పూర్తి చేసుకోవచ్చని అధికారులు తెలిపారు.

**ఈ--కేవైసీ ఎందుకు అవసరం**

ప్రజా పంపిణీ వ్యవస్థలో పారదర్శకత పెంచడం, నకిలీ లేదా డూప్లికేట్ రేషన్ కార్డులను గుర్తించడం, అర్హులైన కుటుంబాలకు మాత్రమే ప్రభుత్వ సబ్సిడీ అందేలా చేయడం, లబ్ధిదారుల వివరాలను నవీకరించడం కోసం ఈ--కేవైసీ ప్రక్రియను ప్రభుత్వం చేపట్టింది.




**ఈ--కేవైసీ చేయించుకోవడం వల్ల ప్రయోజనాలు**

నిజమైన లబ్ధిదారులకు మాత్రమే రేషన్ అందుతుంది. రేషన్ పంపిణీలో అవకతవకలు తగ్గుతాయి. ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు మరింత పారదర్శకంగా ఉంటుంది. భవిష్యత్తులో రేషన్ బియ్యం పొందడంలో ఎలాంటి అంతరాయం ఉండదు.

**ఎక్కడ చేయించుకోవాలి?**

లబ్ధిదారులు తమకు కేటాయించిన ఫెయిర్ ప్రైస్ షాప్ (రేషన్ దుకాణం) వద్దకు వెళ్లి బయోమెట్రిక్ ధృవీకరణ ద్వారా ఈ--కేవైసీ పూర్తి చేసుకోవచ్చు. రేషన్ కార్డులో పేరున్న ప్రతి సభ్యుడు వ్యక్తిగతంగా హాజరై వేలిముద్ర నమోదు చేయించాల్సి ఉంటుంది.

**అధికారుల సూచన**

గడువు చివరి రోజుల్లో రద్దీ ఎక్కువగా ఉండే అవకాశం ఉన్నందున చివరి నిమిషం వరకు వేచి ఉండకుండా వెంటనే ఈ--కేవైసీ పూర్తి చేసుకోవాలని అధికారులు సూచిస్తున్నారు. గ్రామాలు, పట్టణాల్లోని రేషన్ దుకాణాల వద్ద అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రజలను ఈ ప్రక్రియలో భాగస్వామ్యం చేస్తున్నారు. జూలై 31 వరకు తప్పనిసరిగా ఈ--కేవైసీ చేయించుకోండి... మీ కుటుంబానికి రేషన్ బియ్యం నిరంతరంగా అందేలా చూసుకోండి" అంటూ ప్రభుత్వం ప్రజలకు పిలుపునిచ్చింది.

# ఓటరు నమోదు, మార్పులు, చేర్పులపై చిన్నచర్లపల్లిలో అవగాహన

**మాజీ కార్పొరేటర్ బొంతు శ్రీదేవి ఆధ్వర్యంలో**

**ఎస్ఐఆర్ ప్రక్రియపై విస్తృత అవగాహన పర్యటన**





**కాప్రా,జులై 27 .అక్షర టైమ్స్ :(జిల్లా ప్రతినిధి గోపగాని పాండు)** మేడ్చల్--మల్కాజ్గిరి జిల్లా చర్లపల్లి డివిజన్‌లో ప్రత్యేక ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో భాగంగా మాజీ కార్పొరేటర్ బొంతు శ్రీదేవి ఆధ్వర్యంలో డివిజన్ నాయకులు సోమవారం విస్తృతంగా పర్యటించారు. డివిజన్ పరిధిలోని పలు కాలనీలు, బస్తీలలో ఇంటింటికీ వెళ్లి ఓటరు జాబితా సవరణ ప్రక్రియపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా నాయకులు ప్రజలను కలిసి ఓటరు జాబితాలో తమ పేర్లు సక్రమంగా ఉన్నాయా లేదా అనే విషయాన్ని పరిశీలించుకోవాలని సూచించారు. కొత్తగా 18 సంవత్సరాలు పూర్తి చేసుకున్న యువత వెంటనే ఓటరుగా నమోదు చేసుకోవాలని, అలాగే చిరునామా మార్పు, పేరు సవరణ, కుటుంబ సభ్యుల పేర్ల చేర్పు లేదా తొలగింపు వంటి అంశాలను నిర్ణీత గడువులోగా పూర్తి చేసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా ఉప్పల్ నియోజకవర్గ ఎస్ఐఆర్ కోఆర్డినేటర్ వరలక్ష్మి మాట్లాడుతూ, ప్రత్యేక ఓటరు జాబితా సవరణ కార్యక్రమాన్ని ప్రతి అర్హుడూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఓటరు జాబితాలో పేర్లు, వివరాలు సరిచూసుకుని అవసరమైన మార్పులు, చేర్పులు, తొలగింపులు నిర్ణీత గడువులోగా పూర్తి చేసుకోవాలని సూచించారు. యువత అధిక సంఖ్యలో ఓటరుగా నమోదు కావడం ద్వారా ప్రజాస్వామ్య వ్యవస్థ మరింత బలోపేతం అవుతుందని ఆమె పేర్కొన్నారు. ఓటు హక్కు ప్రతి పౌరుడి రాజ్యాంగబద్ధమైన హక్కు మాత్రమే కాకుండా ప్రజాస్వామ్య వ్యవస్థను బలోపేతం చేసే అత్యంత విలువైన బాధ్యత అని నాయకులు పేర్కొన్నారు. ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును వినియోగించుకోవాలంటే ముందుగా ఓటరు జాబితాలో పేరు నమోదు కావడం తప్పనిసరి అని వివరించారు. ఎవరూ ఈ అవకాశాన్ని నిర్లక్ష్యం చేయకుండా అవసరమైన పత్రాలతో సంబంధిత అధికారులను సంప్రదించి సవరణలు చేసుకోవాలని సూచించారు. ప్రత్యేక ఓటరు జాబితా సవరణ కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని, అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు కావడం ద్వారా ప్రజాస్వామ్యాన్ని మరింత బలోపేతం చేయాలని మాజీ కార్పొరేటర్ బొంతు శ్రీదేవి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఉప్పల్ నియోజకవర్గ ఎస్ఐఆర్ కోఆర్డినేటర్ వరలక్ష్మి, డివిజన్ అధ్యక్షులు ప్రభువు గౌడ్, రాజు గౌడ్, పాండు ముదిరాజ్, సదానంద్, పెద్దపల్లి శ్రీనివాస్, నందు గౌడ్, మల్లేష్, బాబు ముదిరాజ్, లక్ష్మయ్య, శ్యామ్, విజయ ముదిరాజ్, శివ, ముత్యాలు, వెంకన్న తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# బీరప్ప గడ్డ డివిజన్‌లో ప్రత్యేక ఓటరు జాబితా (సర్ ) కార్యక్రమాన్ని పరిశీలించిన

**ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్**

**మందుముల పరమేశ్వర్ రెడ్డి**

**ఉప్పల్,జులై 27 .అక్షర టైమ్స్ : (ప్రతినిధి హరి మోహన్ రెడ్డి)** బీరప్ప గడ్డ డివిజన్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఇందిరా నగర్ లోని సమీపంలో నిర్వహించిన ప్రత్యేక ఓటరు జాబితా సవరణ (స్పెషల్ ఇంటెన్సివ్ రెవిషన్ -- సర్ ) కార్యక్రమాన్ని ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా స్థానిక బీఎల్ఓలతో కలిసి ఓటరు





నమోదు, సవరణలు, చిరునామా మార్పులు, కొత్త ఓటర్ల నమోదు ప్రక్రియను సమీక్షించారు. అనంతరం బీరప్ప గడ్డ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆకిటి ఆగం రెడ్డి ఆధ్వర్యంలో ఓటర్లకు అవగాహన కల్పిస్తూ, ఓటు హక్కు ప్రాముఖ్యతను వివరించారు. అర్హులైన ప్రతి పౌరుడు తప్పనిసరిగా ఓటరుగా నమోదు చేసుకోవాలని, ఓటరు వివరాల్లో మార్పులు లేదా సవరణలు అవసరమైతే సంబంధిత దరఖాస్తులను సమర్పించాలని సూచించారు. అలాగే ఓటర్లకు అవసరమైన దరఖాస్తు ఫారాలను పంపిణీ చేశారు. ప్రజాస్వామ్య పరిరక్షణలో ప్రతి ఓటు ఎంతో విలువైనదని, ప్రతి అర్హ పౌరుడు తన ఓటు హక్కును వినియోగించుకునేలా ముందుకు రావాలని మందుముల పరమేశ్వర్ రెడ్డి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీరప్ప గడ్డ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆకిటి ఆగం రెడ్డి, డీసీసీ వైస్ ప్రెసిడెంట్ బొట్టు రాజేష్, సీనియర్ కాంగ్రెస్ నాయకులూ బజార్ జగన్నాథ్ గౌడ్, సందీప్ భూషణ్, జగదీష్ , మధుసూదన్, సుశీల, గీత, ప్రేమలత, ఈశ్వరి, ఫహీమ్, రాము గౌడ్, తూర్పాటి జంగయ్య, శ్రవణ్, సుబ్బారావు, రమేష్ గౌడ్, సోను గౌడ్, శ్రవంతి, శ్రీలత, టైలర్ సీను, టైలర్ బాలు, సాయిలు, గవ్వల సంతోష్, రాములు గౌడ్, దుర్గా, ఎడ్ల అంజయ్య, శరత్, శంకర్, నరేష్, శ్రీకాంత్ రెడ్డి, కాశీ, వంశీ, బబ్లూ, బన్నీ తదితరులు పాల్గొన్నారు. అలాగే బేడా బుడగ జంగాల బస్తి ప్రజలు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు మరియు స్థానిక నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

### పటాన్చెరు నియోజకవర్గంలో ఎస్ఐఆర్ ప్రక్రియపై

# ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి సమీక్ష





**పటాన్చెరు,జులై 27 .అక్షర టైమ్స్ :(ప్రతినిధు ఎం.వీరేష్)** ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత కీలకమని, పటాన్చెరు నియోజకవర్గం అన్ని రంగాల్లో సమగ్ర అభివృద్ధి చెందాలంటే అర్హత కలిగిన ప్రతి ఓటరు ఎస్ఐఆర్ ప్రక్రియలో పాల్గొని తమ వివరాలు సమర్పించాలని పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి ప్రజలకు పిలుపునిచ్చారు. సోమవారం ముత్తంగి డివిజన్ పరిధిలోని పిఎస్ఆర్ గార్డెన్స్ లో ఎస్ఐఆర్ అంశం పైన ముత్తంగి డివిజన్, ఇస్నాపూర్ మున్సిపాలిటీల బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకుల సమావేశానికి ఎమ్మెల్యే జిఎంఆర్ ముఖ్యఅతిథిగా హాజరై దిశా నిర్దేశం చేశారు. మినీ ఇండియా గా పేరుందిన పటాన్చెరు నియోజకవర్గంలో ఎస్ఐఆర్ ప్రక్రియ ఆశించిన మేరకు జరగడంలేదని పేర్కొన్నారు. ఆదివారం సాయంత్రం వరకు 61.21 శాతం మాత్రమే నమోదు కావడం జరిగిందని తెలిపారు. బిఆర్ఎస్ పార్టీకి చెందిన బూత్ లెవెల్ ఏజెంట్లు, ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు, సీనియర్ నాయకులు ప్రతి రోజు కాలనీలలో తిరుగుతూ ఎస్ఐఆర్ ప్రక్రియలో పాల్గొనని ఓటర్లను వ్యక్తిగతంగా కలిసి, తమ వివరాలు నమోదు చేయించుకునేలా అవగాహన కల్పించాలని సూచించారు. కేంద్రంలోని బిజెపి, రాష్ట్రంలోని అధికార కాంగ్రెస్ పార్టీలు బిఆర్ఎస్ పార్టీ సానుభూతిపరులు, కార్యకర్తల ఓట్లను తొలగించే అవకాశం ఉందని, ప్రక్రిట పూర్తయ్య వరకు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఇస్నాపూర్ మున్సిపల్ పరిధిలో ఎస్ఐఆర్ ప్రక్రియ నెమ్మదిగా కొనసాగుతుందని, రాబోయే వారం రోజులపాటు స్పెషల్ డ్రైవ్ ఏర్పాటు చేసుకొని ముందుకు కొనసాగాలని సూచించారు. సమిష్టి కృషితో ఎస్ఐఆర్ అంశంలో రాష్ట్రంలోనే నంబర్ వన్ గా పటాన్చెరు నియోజకవర్గాన్ని నిలపాలని అభిలాషించారు.

# ఘనంగా మియాపూర్ మాజీ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ జన్మదిన వేడుకలు

**పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు డి.ఎస్.ఆర్.కె. ప్రసాద్**





**మియాపూర్,జులై 27 .అక్షర టైమ్స్ :(ప్రతినిధి ఎం.ఈరన్న)** మియాపూర్ తాజా మాజీ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ జన్మదిన వేడుకలు సోమవారం నాడు నివాసంలో అత్యంత వైభవంగా జరిగాయి. ఈ సందర్భంగా శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, ప్రసాద్స్ ఫౌండేషన్ చైర్మన్ డి.ఎస్.ఆర్.కె. ప్రసాద్, వారి సతీమణి మియాపూర్ కాంగ్రెస్ సీనియర్ నాయకురాలు, ప్రసాద్స్ ఫౌండేషన్ డైరెక్టర్ దోనేపూడి రమాదేవి శ్రీకాంత్ నివాసానికి వెళ్ళి ఆయనకు హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం, ఉప్పలపాటి శ్రీకాంత్,భార్య సుమ దంపతులను డి.ఎస్.ఆర్.కె. ప్రసాద్ జంటతో పాటు ఇతర నాయకులు దుశ్శాలువాలతో ఘనంగా సత్కరించారు. డి.ఎస్.ఆర్.కె. ప్రసాద్ ఈ కార్యక్రమంలో డి.ఎస్.ఆర్.కె. ప్రసాద్ మాట్లాడుతూ తన సోదర సమానుడైన శ్రీకాంత్ ఇలాంటి జన్మదిన వేడుకలను మరెన్నో వైభవంగా జరుపుకోవాలని, నిండు నూరేళ్ళు ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు.

**పాల్గొన్న ముఖ్య నాయకులు:**

ఈ కార్యక్రమంలో మియాపూర్ డివిజన్ నాయకులు, ప్రసాద్ టీమ్ సభ్యులు భాషా, వినోద్ చౌదరి, ఎమ్.ఆర్.కె. చౌదరి, వెంకట్రావు, రావిళ్ల శ్రీను, సింహ, మురళి కృష్ణ, నాని, కమలాకర్ రెడ్డి, రాము, హనుమంతు, మహేష్, కిలారి ప్రసాద్, ఉమాదేవి, బాబూరావు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు.

# పర్వతాపురంలోని శబరి గార్డెన్ వద్ద సర్ కార్యక్రమాన్ని నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు





**మేడిపల్లి,జులై 27 .అక్షర టైమ్స్ :(ప్రతినిధి హరి మోహన్ రెడ్డి)** మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ బోడుప్పల్ సర్కిల్ మేడిపల్లి 9వ డివిజన్ పర్వతాపురంలో శబరి గార్డెన్ వద్ద కాంగ్రెస్ పార్టీ నాయకులు బొడిగే కృష్ణ గౌడ్ , బైటింటి ఈశ్వర్ రెడ్డి , యాసారం మహేష్ , బొడిగే రాందాస్ గౌడ్ , చిలుముల జగదీశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రత్యేక ఓటరు జాబితా సర్వే (స్పెషల్ ఇంటెన్సివ్ రెవిషన్ ) కార్యక్రమంలో మాజీ మేయర్ అమర్ సింగ్, మాజీ డిప్యూటీ మేయర్ కుర్ర శివకుమార్ గౌడ్ కాంగ్రెస్ జిల్లా సర్ పరిశిలకు శ్రీ సత్యం బాల్ రెడ్డి పీర్జాదిగూడ మాజీ కార్పొరేటర్లు కోఆప్షన్ సభ్యులు యువజన కాంగ్రెస్ నాయకులు మహిళా కాంగ్రెస్ నాయకులు సీనియర్ నాయకులు,బిఎల్ఏ లు,బిఎల్ఓ లు, పార్టీ కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని అత్యంత ఘన విజయవంతం చేశారు ఈ సందర్భంగా ఓటర్లను కలుసుకుంటూ ప్రజలతో మమేకమై సర్ కార్యక్రమం యొక్క ప్రాముఖ్యతను వివరించారు, ప్రజాస్వామ్య పరిరక్షణ ప్రతి అర్హులైన ఓటర్కి న్యాయం చేకూరేలా కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉందని పార్టీ నాయకులు తెలిపారు ప్రజల విశ్వాసమే కాంగ్రెస్ బలం, సర్ క కార్యక్రమమే విజయానికి నాంది ఇంటింటికి కాంగ్రెస్.... ప్రతి ఓటరీ కి భరోసఈ సందర్భంగా నాయకుడు బొడిగే కృష్ణ గౌడ్ మాట్లాడుతూ ప్రజాస్వామ్య పరిరక్షణలో ప్రతి ఓటు ఎంతో విలువైనదని, ప్రతి పౌరుడు తన ఓటు హక్కును వినియోగించుకునేలా ముందుకు రావాలని పిలుపునిచ్చారు.

## శేరిలింగంపల్లిలో 'న్యూ బ్రీజా'
# కారును ఆవిష్కరించిన రఘునాథ్ యాదవ్




**శేరిలింగంపల్లి,జులై 27 .అక్షర టైమ్స్ :(ప్రతినిధి ఎం.ఈరన్న)** శేరిలింగంపల్లి నియోజకవర్గ పరిధిలోని గుల్మోహర్ పార్క్ వద్దగల వరుణ్ మోటార్స్ యాజమాన్యం ఆహ్వానం మేరకు తెలంగాణ యాదవ కురుమ కార్పొరేషన్ చైర్మన్ రఘునాథ్ యాదవ్ ముఖ్యఅతిథిగా హాజరై మారుతి సుజుకి 'న్యూ బ్రీజా' కారును ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రఘునాథ్ యాదవ్ మాట్లాడుతూ.. వరుణ్ మోటార్స్ వైస్ ప్రెసిడెంట్ రవీందర్, ఏజీఎం ఋషికేష్ మరియు మోటార్స్ యాజమాన్యానికి ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేశారు. రాబోయే రోజుల్లో వరుణ్ మోటార్స్ సంస్థ మరింత అభివృద్ధి చెంది, మంచి లాభాలు గడించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మోటార్ వెహికల్ ఇన్ స్పెక్టర్ శీతల్ చౌహాన్, బాలకృష్ణ యాదవ్, వరుణ్ మోటార్స్ ప్రతినిధులు మరియు ఇతర మిత్రులు పాల్గొన్నారు.

## కలాం బాటలో నడుద్దాం...
# నవభారత నిర్మాణంలో భాగస్వాములవుదాం

**మిస్సైల్ మ్యాన్ డా"ఏ.పి.జె. అబ్దుల్ కలాం వర్ధంతి సందర్భంగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పల్లపు సురేందర్ ఘన నివాళులు**




**శేర్లింగంపల్లి,జులై 27 .అక్షర టైమ్స్ :(ప్రతినిధి ఎం.ఈరన్న)** భారతదేశాన్ని అగ్రరాజ్యాల సరసన నిలిపిన శాస్త్రవేత్త, మాజీ రాష్ట్రపతి, "భారతరత్న" డాక్టర్ ఏ.పి.జె. అబ్దుల్ కలాం వర్ధంతి సందర్భంగా శేర్లింగంపల్లి నియోజకవర్గం, నల్లగండ్ల డివిజన్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పల్లపు సురేందర్ ఆయనకు హృదయపూర్వక నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పల్లపు సురేందర్ మాట్లాడుతూ... కలాం గారు కేవలం శాస్త్రవేత్త మాత్రమే కాదని, కోట్ల మంది భారత యువత గుండెల్లో ఆశల దీపాలు వెలిగించిన మహనీయుడని కొనియాడారు. "కలలు కనండి... వాటిని సాకారం చేసుకునే వరకు విశ్రమించకండి" అని ఆయన ఇచ్చిన పిలుపు దేశ యువతకు ఎప్పటికీ ఆదర్శమని పేర్కొన్నారు. మాన్య కుటుంబంలో జన్మించి, అసామాన్య ప్రతిభతో దేశ అత్యున్నత పౌర పురస్కారమైన 'భారతరత్న'ను పొంది, రాష్ట్రపతిగా దేశానికి సేవ చేసిన ఆయన జీవితం ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకమని అన్నారు. కలాం గారు ఆశించినట్లుగా సాంకేతికత, విజ్ఞానం ద్వారా దేశాన్ని సమగ్ర అభివృద్ధి పథంలో నడిపించడమే మనం ఆయనకు ఇచ్చే నిజమైన నివాళి అని పల్లపు సురేందర్ పిలుపునిచ్చారు. కలాం గారి ఆశయాలు, విలువలు మనందరికీ ఎల్లప్పుడూ మార్గదర్శకమని, ఆయన చూపిన బాటలో నడుస్తూ దేశాభివృద్ధికి, సమాజ శ్రేయస్సుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు.

## ప్రజావాణికి విశేష స్పందన
# సమస్యలను తక్షణమే పరిష్కరించాలి

**శేరిలింగంపల్లి జోనల్ కమిషనర్ నారాయణ్ అమిత్ ఐఏఎస్**




**శేరిలింగంపల్లి,జులై 27 .అక్షర టైమ్స్ :పతినిధి ఎం.ఈరన్న)** శేరిలింగంపల్లి జోనల్ కార్యాలయంలో సోమవారం ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల నుండి అధికారులతో కలిసి జోనల్ కమిషనర్ నారాయణ్ అమిత్ ఫిర్యాదులు, వినతులను స్వీకరించారు. పురపాలక, నగర అభివృద్ధి, మౌలిక వసతుల సేవల కింద వచ్చిన పలు వినతులను కమిషనర్ క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... పౌరుల సమస్యలను నేరుగా తెలుసుకొని, వాటిని వేగంగా, సమర్థవంతంగా పరిష్కరించడానికే ప్రజావాణి వేదికగా నిలుస్తుందన్నారు. ప్రజల నుండి వచ్చిన ప్రతి అర్జీని సంబంధిత విభాగాల అధికారులు తక్షణమే పరిశీలించి పరిష్కార చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ప్రజాభిముఖ, పారదర్శక పాలన అందించడమే తమ ముఖ్య లక్ష్యమని, పౌర సేవల నాణ్యతలో ఎలాంటి అలసత్వం వహించినా సహించేది లేదని ఈ సందర్భంగా జోనల్ కమిషనర్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో వివిధ విభాగాల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## గోకవరంలో ఘనంగా బీజేపీ బీఎన్ఏ-2ల సంస్థాగత సమావేశం




**గోకవరం,జులై 27 .అక్షర టైమ్స్ :** భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పీవీఎన్ మాధవ్, కాకినాడ జిల్లా అధ్యక్షులు బిక్కిన విశ్వేశ్వరరావుల ఆదేశాల మేరకు గోకవరం గ్రామంలోని విజయ గార్డెన్ ఫంక్షన్ హాల్లో జగ్గంపేట నియోజకవర్గం బీఎల్ఏ-2ల సంస్థాగత సమావేశం ఘనంగా జరిగింది. విశ్వహిందూ ధర్మ పరిరక్షణ రామసేన అధ్యక్షులు, బీజేపీ జగ్గంపేట నియోజకవర్గం బీఎస్ఏ-1 కంబాల శ్రీనివాసరావు అధ్యక్షతన ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి పెద్దిరెడ్డి రవి కిరణ్, కాకినాడ జిల్లా ఇన్చార్జ్ ఆకుల శ్రీధర్ హాజరయ్యారు. సభాధ్యక్షులు కంబాల శ్రీనివాసరావు ముఖ్య అతిథులకు పూలగుచ్చాలు అందించి, దుశ్శాలువాలతో ఘనంగా సత్కరించారు. అనంతరం నాయకులందరూ కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి సమావేశాన్ని అధికారికంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (సర్ ) ప్రక్రియ ప్రాధాన్యతను వివరించారు. ప్రతి పోలింగ్ స్టేషన్ పరిధిలో బీఎల్ఏ-2లు అత్యంత అప్రమత్తంగా వ్యవహరించాలని పిలుపునిచ్చారు. ఓటర్ల నమోదు అర్హులైన ప్రతి ఒక్కరినీ ఓటర్లుగా నమోదు చేయించాలని, తొలగింపులు, సవరణలు జాబితాలోని తప్పులను సరిచేయడం మరియు మరణించిన లేదా శాశ్వతంగా వలస వెళ్లిన వారి పేర్లను తొలగించడంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ప్రజాస్వామ్యంలో ఓటరు జాబితా పారదర్శకత చాలా కీలకమని, పార్టీని క్షేత్రస్థాయిలో బలోపేతం చేయడంలో బీఎల్ఏ-2ల పాత్ర కీలకమైనదని నాయకులు స్పష్టం చేశారు. బూత్ స్థాయి నుంచి పార్టీని అభివృద్ధి చేయడానికి ప్రతి ఒక్కరూ సమీష్టంగా కృషి చేయాలని పిలుపునిచ్చారు.



ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా ప్రధాన కార్యదర్శి కొక్కిల గంగరాజు, వివిధ మండలాల ఇన్చార్జులు రాంబాల వెంకటేశ్వరరావు (గోకవరం), పెండెం బాబ్జి (జగ్గంపేట), కవి కొండల భాను శంకర్ (కిర్లంపూడి) అలాగే జగ్గంపేట, కిర్లంపూడి, గండేపల్లి మండల అధ్యక్షులు పల్లా రాము, శరకణం రాజబాబు, తోరటి వెంకన్నలతో పాటు నియోజకవర్గానికి చెందిన బీఎల్ఏ-2లు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# భారతరత్న డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాంకు ఘన నివాళి

**కలాం ఆశయాలే యువతకు స్ఫూర్తి**

**ఈసీ నగర్‌లో ఘనంగా సంస్మరణ సభ**





**చర్లపల్లి,జులై 27 .అక్షర టైమ్స్ :(ప్రతినిధి గోపగాని పాండు)** భారత మాజీ రాష్ట్రపతి, భారతరత్న, ప్రముఖ శాస్త్రవేత్త డాక్టర్ ఏ.పి.జే. అబ్దుల్ కలాం 11వ వర్ధంతి సందర్భంగా చర్లపల్లి డివిజన్ పరిధిలోని ఈసీ నగర్‌లో సోమవారం భావోద్వేగభరిత వాతావరణంలో ఘనంగా సంస్మరణ సభ నిర్వహించారు. ఈసీ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సీనియర్ సిటిజన్ అసోసియేషన్ హాలులో జరిగిన ఈ కార్యక్రమంలో కాలనీవాసులు, సీనియర్ సిటిజన్లు, సామాజిక కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని డాక్టర్ కలాం చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమానికి ఈసీ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ జాయింట్ సెక్రటరీ జి. హరిప్రసాద్ అధ్యక్షత వహించారు. ప్రారంభంలో డాక్టర్ కలాం చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి రెండు నిమిషాల మౌనం పాటించి ఆయన దేశానికి చేసిన సేవలను స్మరించుకున్నారు. అనంతరం పలువురు ప్రముఖులు కలాం వ్యక్తిత్వం, ఆయన దేశాభివృద్ధికి అందించిన విశిష్ట సేవలు, యువతకు అందించిన సందేశాలపై విశ్లేషణాత్మకంగా ప్రసంగించారు. ఈ సందర్భంగా జి. హరిప్రసాద్ మాట్లాడుతూ, డాక్టర్ అబ్దుల్ కలాం కేవలం శాస్త్రవేత్త మాత్రమే కాదని, భారతదేశ భవిష్యత్తును శాస్త్ర సాంకేతిక రంగంలో ముందుకు నడిపించిన దూరదృష్టి కలిగిన మహనీయుడని అన్నారు. రాష్ట్రపతిగా అత్యున్నత పదవిలో ఉన్నప్పటికీ నిరాడంబర జీవనశైలిని అవలంబించి ప్రజల మనసుల్లో చిరస్థాయిగా నిలిచారని పేర్కొన్నారు. విద్యార్థులను, యువతను ఎల్లప్పుడూ కలలు కనాలని, ఆ కలలను లక్ష్యాలుగా మార్చుకుని కృషి చేయాలని ఆయన ఇచ్చిన సందేశం నేటికీ ప్రతి ఒక్కరికి మార్గదర్శకమని అన్నారు. ఈసీ నగర్ హౌసింగ్ సొసైటీ అధ్యక్షులు బి. శ్రావణ్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ, అత్యంత సాధారణ కుటుంబంలో జన్మించిన కలాం తన కృషి, పట్టుదల, అంకితభావంతో భారతదేశ అత్యున్నత రాజ్యాంగ పదవిని అధిరోహించడం ప్రతి భారతీయ యువకుడికి స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. విజయానికి జన్మస్థలం, ఆర్థిక పరిస్థితులు అడ్డంకులు కావని, కష్టపడి పనిచేసే వారికి ప్రపంచం అవకాశాలు కల్పిస్తుందనే విషయాన్ని కలాం జీవితం నిరూపించిందన్నారు. హౌసింగ్ సొసైటీ కార్యదర్శి ఎం. జగ్గరాజు మాట్లాడుతూ, దేశ రక్షణ రంగంలో క్షిపణి సాంకేతికత అభివృద్ధికి కలాం చేసిన కృషి భారతదేశాన్ని ప్రపంచ దేశాల ముందు గర్వంగా నిలిపిందన్నారు. అగ్ని, పృథ్వి వంటి క్షిపణి కార్యక్రమాల విజయవంతమైన అభివృద్ధిలో ఆయన కీలకపాత్ర పోషించారని గుర్తు చేశారు. ఈసీ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు కృష్ణారెడ్డి మాట్లాడుతూ, డాక్టర్ కలాం విజ్ఞానాన్ని ప్రజల అభివృద్ధికి ఉపయోగించాలనే తపనతో జీవితాంతం శ్రమించారని చెప్పారు. యువతలో దేశభక్తి, క్రమశిక్షణ, సేవాభావం పెంపొందించేందుకు ఆయన చేసిన కృషి చిరస్మరణీయమని అన్నారు. వెల్ఫేర్ అసోసియేషన్ కార్యదర్శి ఎం. మల్లేష్ మాట్లాడుతూ, కలాం కలలుగన్న అభివృద్ధి చెందిన భారతదేశ నిర్మాణంలో ప్రతి పౌరుడి భాగస్వామ్యం అవసరమని చెప్పారు. ప్రతి విద్యార్థి విజ్ఞానాన్ని పెంపొందించుకుని సమాజానికి ఉపయోగపడే దిశగా ముందుకు సాగాలని సూచించారు. ఎస్. శరత్ మాట్లాడుతూ, డాక్టర్ కలాం జీవితాన్ని పరిశీలిస్తే వినయం, నిజాయితీ, క్రమశిక్షణ, దేశభక్తి వంటి విలువలు స్పష్టంగా కనిపిస్తాయని అన్నారు. ఉన్నత పదవిలో ఉన్నప్పటికీ సాధారణ ప్రజలతో మమేకమై జీవించిన గొప్ప వ్యక్తిత్వం ఆయనదని కొనియాడారు. సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ అధ్యక్షులు గోవర్ధన్ మాట్లాడుతూ, భారత క్షిపణి కార్యక్రమానికి చేసిన అసాధారణ సేవల కారణంగానే దేశం ఆయనను "మిస్సైల్ మ్యాన్ ఆఫ్ ఇండియా"గా గౌరవించిందన్నారు. శాస్త్రవేత్తగా, రాష్ట్రపతిగా, ఉపాధ్యాయుడిగా ఆయన అందించిన సేవలు తరతరాలకు ఆదర్శంగా నిలుస్తాయని చెప్పారు. వక్తలందరూ ఒకే స్వరంతో మాట్లాడుతూ, డాక్టర్ అబ్దుల్ కలాం జీవితం ప్రతి భారతీయుడికి స్ఫూర్తిదాయకమని, ఆయన చూపిన మార్గంలో నడుస్తూ విజ్ఞాన సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి చేయాలని పిలుపునిచ్చారు. యువత పెద్ద లక్ష్యాలు నిర్దేశించుకుని వాటి సాధన కోసం నిరంతరం శ్రమిస్తేనే దేశం అభివృద్ధి పథంలో మరింత ముందుకు సాగుతుందని అభిప్రాయపడ్డారు. కార్యక్రమంలో డైరెక్టర్ బిక్షపతి, వాచస్పతి, ఆర్. విష్ణు, నవనీత, నాగరత్నం, కాలనీవాసులు, సీనియర్ సిటిజన్లు, మహిళలు, యువకులు పాల్గొని డాక్టర్ కలాం సేవలను స్మరించుకున్నారు. కార్యక్రమం చివర్లో ఎస్. యాదయ్య వందన సమర్పణ చేయగా, డాక్టర్ కలాం ఆశయాలను జీవితంలో ఆచరిస్తామని పాల్గొన్న వారందరూ ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమం దేశభక్తి భావాలను చాటుతూ, యువతలో స్ఫూర్తిని నింపేలా ఘనంగా ముగిసింది.

# జమ్మిగడ్డ ఆరోగ్య కేంద్రం దుస్థితి.. మరుగుదొడ్లలో దయనీయ పరిస్థితులు

**శిథిలమైన ఆరోగ్య కేంద్రం.. రోగుల అవస్థలకు అంతేనా?**




**కాప్రా,జులై 27 .అక్షర టైమ్స్ :(ప్రతినిధి గోపగాని పాండు)** ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించాల్సిన జమ్మిగడ్డ ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ప్రస్తుతం శిథిలావస్థకు చేరి రోగులకు తీవ్ర ఇబ్బందులను కలిగిస్తోంది. భవనం పలు చోట్ల దెబ్బతినడం, పారిశుద్ధ్య నిర్వహణ పూర్తిగా నిర్లక్ష్యానికి గురికావడం, ముఖ్యంగా మరుగుదొడ్లు అత్యంత దయనీయ స్థితిలో ఉండటంతో చికిత్స కోసం వచ్చే రోగులు, వారి వెంట వచ్చే కుటుంబ సభ్యులు తీవ్ర అసౌకర్యాన్ని ఎదుర్కొంటున్నారని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఆరోగ్య కేంద్రంలో పరిశుభ్రత లోపించడం వల్ల రోగులకు ఇబ్బందులు తలెత్తుతున్నాయని, మరుగుదొడ్లలో పరిశుభ్రత లేకపోవడంతో వాటిని వినియోగించడానికి కూడా ప్రజలు వెనుకాడుతున్నారని తెలిపారు. ఆరోగ్యాన్ని కాపాడాల్సిన ప్రభుత్వ వైద్యశాలే అపరిశుభ్ర వాతావరణంలో ఉండడం ఆందోళనకరమని పేర్కొన్నారు. భవనంలోని గోడలు, పైకప్పు పలు చోట్ల దెబ్బతిన్నట్లు కనిపిస్తున్నాయని, తక్షణ మరమ్మతులు చేపట్టకపోతే భవిష్యత్తులో మరింత ప్రమాదకర పరిస్థితులు ఏర్పడే అవకాశం ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. తాగునీటి సౌకర్యం, పరిశుభ్రమైన మరుగుదొడ్లు, సరైన పారిశుద్ధ్య నిర్వహణ వంటి కనీస మౌలిక వసతులు కూడా పూర్తిస్థాయిలో అందుబాటులో లేకపోవడం ప్రజలను తీవ్రంగా కలవరపెడుతోందన్నారు. "ప్రజల ఆరోగ్యాన్ని కాపాడాల్సిన ప్రభుత్వ ఆరోగ్య కేంద్రం ఇలాంటి శిథిలావస్థలో ఉంటే పేద ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు ఎలా అందుతాయి?" అని స్థానికులు ప్రశ్నిస్తున్నారు.సంబంధిత ఆరోగ్య శాఖ అధికారులు వెంటనే స్పందించి ఆరోగ్య కేంద్ర భవనానికి అవసరమైన మరమ్మతులు చేపట్టాలని, మరుగుదొడ్లను పూర్తిగా శుభ్రపరచి పరిశుభ్రమైన వాతావరణాన్ని కల్పించాలని, తాగునీరు, పారిశుద్ధ్యం, ఇతర మౌలిక సదుపాయాలను మెరుగుపరచాలని వారు డిమాండ్ చేస్తున్నారు. ప్రభుత్వ ఆరోగ్య కేంద్రానికి వచ్చే ప్రతి రోగి ఎలాంటి ఇబ్బందులు లేకుండా వైద్య సేవలు పొందే విధంగా తక్షణ చర్యలు తీసుకోవాలని స్థానికులు విజ్ఞప్తి చేశారు.

# విద్యుత్ వైర్లు, ట్రాన్స్‌ఫార్మర్ల రాగి తీగల దొంగల ముఠాలు అరెస్ట్

**రూ.8.27 లక్షల విలువైన అల్యూమినియం, రాగి సామగ్రి స్వాధీనం**

**రాజానగరం పోలీసుల దర్యాప్తుతో ఇద్దరు ముఠాల గుట్టురట్టు**



**రాజానగరం,,జులై 27 .అక్షర టైమ్స్ :** రైతుల పొలాలు, లేఅవుట్లలోని విద్యుత్ లైన్లు, ట్రాన్స్‌ఫార్మర్ల నుంచి అల్యూమినియం వైర్లు, రాగి తీగలు దొంగిలిస్తున్న రెండు ముఠాలను రాజానగరం పోలీసులు సోమవారం అరెస్టు చేశారు. వారి నుంచి మొత్తం రూ.8,27,500 విలువైన అల్యూమినియం, రాగి సామగ్రిని స్వాధీనం చేసుకున్నట్లు సీఐ కె. ప్రసన్న వీరయ్య గౌడ్ విలేకరుల సమావేశంలో తెలిపారు. గత ఏడాది జులై 31న రాజానగరం సమీపంలోని శ్రీనివాస లేఅవుట్‌లో 25 విద్యుత్ స్తంభాల అల్యూమినియం వైర్లు దొంగిలించగా, ఈ నెల 19న నందరాడ రెవెన్యూ పరిధిలోని ఓ మామిడి తోట షెడ్ వద్ద తొమ్మిది విద్యుత్ స్తంభాల వైర్లు అపహరించిన ఘటనలపై కేసులు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు తెలిపారు. ఈ కేసులో విజయనగరం జిల్లా కొత్తవలసకు చెందిన మంగి సుధాకర్, అల్లూరి సీతారామరాజు జిల్లా అరకు మండలం రంగినిగూడకు చెందిన కిల్లో రాజు, పొంగి విజయ్, కొల్లా ప్రహ్లాద్‌లను అరెస్టు చేసి, వారి నుంచి రూ.3,57,500 విలువైన 1,430 కిలోల అల్యూమినియం వైర్లు, కరిగించిన దిమ్మలను స్వాధీనం చేసుకున్నారు. మరో కేసులో గండేపల్లికి చెందిన శివగంగ బాబురావు, నేమవరపు మురళీకృష్ణ, మేడిశెట్టి మణికంఠ, బసమని వీరబాబు, శివగంగ రాజులను అరెస్టు చేశారు. వారి నుంచి రూ.4.70 లక్షల విలువైన 361 కిలోల అల్యూమినియం వైర్లు, దిమ్మలు, ట్రాన్స్‌ఫార్మర్ల నుంచి దొంగిలించిన 23 కిలోల రాగి దిమ్మలను స్వాధీనం చేసుకున్నారు. నిందితులపై కోరుకొండ, కొవ్వూరు, రాజానగరం, సీతానగరం పోలీస్ స్టేషన్ల పరిధిలో పలు దొంగతనాల కేసులు ఉన్నట్లు పోలీసులు తెలిపారు. కేసులను ఛేదించి నిందితులను అరెస్టు చేసిన ఎస్ఐలు డి.వి.వి. సత్యనారాయణ, ఎస్. ప్రియకుమార్, వై. మురళీకృష్ణతో పాటు పోలీసు సిబ్బందిని జిల్లా ఎస్పీ డి. నరసింహ కిషోర్, డీఎస్పీ సీహెచ్ జీవన్, సీఐ కె. ప్రసన్న వీరయ్య గౌడ్ అభినందించారు.

## కామరాజు పేటలో 1900మంది
# మహిళలకు పట్టుచీరలు పంపిణీ చేసిన కంబాల




**గోకవరం,జులై 27 .అక్షర టైమ్స్ :**గోకవరం మండలం కామరాజు పేట గ్రామంలో ఆదివారం రాత్రి నిర్వహించిన కంబాల కానుక వనితల వేడుక పట్టుచీరలు పంపిణీ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి విశ్వహిందూ ధర్మ పరిరక్షణ రామసేన అధ్యక్షులు, బీజేపీ జగ్గంపేట నియోజకవర్గం బీఎల్ఏ-1 కంబాల శ్రీనివాసరావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. తొలిత ఆయనకు గ్రామ మహిళలు హారతులతో స్వాగతం పలికారు. గ్రామస్తులు, ఆలయ కమిటీ సభ్యులు, నాయకులు, కార్యకర్తలు, యువత అభిమానులు ఘన స్వాగతం పలికి, పూలమాలలతో సత్కరించారు. గ్రామాలలోని ఆలయాలను దర్శించుకుని, పూజలు నిర్వహించి, గ్రామ దేవతలకు తొలి చీరలను సమర్పించారు. ఈ కార్యక్రమానికి గ్రామంలో మహిళల నుంచి విశేషా స్పందన లభించింది. మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ సందర్భంగా కంబాల శ్రీనివాసరావు మాట్లాడుతూ గ్రామాలలో అందరూ కలిసి కట్టుగా జీవిస్తూ, మన ధర్మాన్ని పరిరక్షించుకోవాలని కోరారు. అనంతరం 1,900 మంది మహిళలకు ఉచితంగా పట్టుచీరలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రామసేన సభ్యులు, బీజేపీ నాయకులు కార్యకర్తలు, గ్రామస్తులు, అభిమానులు, యువత, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## గోకవరం సీహెచ్‌సీలో పోస్ట్‌మార్టం సేవల ప్రారంభం




**గోకవరం,జులై 27 .అక్షర టైమ్స్ :** గోకవరం కమ్యూనిటీ హెల్త్ సెంటర్ (సి ఎచ్ సి )లో ఈ రోజు నుండి పోస్ట్‌మార్టం సేవలు అధికారికంగా ప్రారంభమయ్యాయి. నిన్న కామరాజుపేట గ్రామ పరిధిలో జరిగిన రోడ్డు ప్రమాదంలో వై . కుమారి (41 సంవత్సరాలు) అనే మహిళ స్విఫ్ట్ డిజైర్ కారు బలంగా ఢీకొనడంతో సంఘటనా స్థలంలోనే మృతి చెందారు. ఘటనపై గోకవరం ఎస్ఐ కేసు నమోదు చేసి, మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గోకవరం సీహెచ్‌సీకి తరలించారు. ఈ రోజు డాక్టర్ రామలక్ష్మి, ఫోరెన్సిక్ డీఆర్పీ డాక్టర్ చైతన్య, ఆసుపత్రి సిబ్బంది సమక్షంలో చట్టపరమైన నిబంధనల మేరకు పోస్టుమార్టం నిర్వహించారు. అనంతరం మృతదేహాన్ని బంధువులకు అప్పగించారు. ఈ కార్యక్రమంలో గోకవరం ఎస్ఐతో పాటు పోలీసు సిబ్బంది మరియు ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు. గోకవరం సీహెచ్‌సీలో పోస్ట్‌మార్టం సేవలు ప్రారంభం కావడంతో స్థానిక ప్రజలకు, పరిసర ప్రాంతాల వారికి ఈ సేవలు మరింత సులభంగా అందుబాటులోకి రానున్నాయి.

## నరాలకు సంబంధించిన వ్యాధితో
# బాధపడుతున్న మహిళకు పీఎంపీలు ఆర్థిక సహకారం



**కోరుకొండ,జులై 27 .అక్షర టైమ్స్ :** మధురపూడికి చెందిన సత్యవోలు శ్రీవల్లి అనే మహిళ కొంతకాలంగా నరాలకు సంబంధించిన ఐజీఏ న్యూరోపతి అనే వ్యాధి తో ఇబ్బంది పడుతూ కోరుకొండ మండల పీఎంపీలను సహాయం కోరగా మండలంలోని కమ్యూనిటీ పారామెడిక్స్ ౘ ప్రైమరీహెల్త్ కేర్ ప్రొవైడర్స్ ఆధ్వర్యంలో కోశాధికారి బీహెచ్ శివకుమార్ తెలిపిన సమాచారం మేరకు మండల అధ్యక్షుడు కుంచె వినోద్ తోటి సభ్యులు వారి బంధు,మిత్రుల సహకారంతో సోమవారం 20,000రూ/-(ఇరవై వేల రూపాయలు) ఆర్థిక సహకారం అందజేశారు.ఈ సందర్భంగా కుంచే వినోద్ మాట్లాడుతూ గత నాలుగు నెలలుగా బాధపడుతున్న ఆమెను చూసి ఆమెకు ఎంతోకొంత సహకారాన్ని అందించాలని సభ్యులను కోరగా వెంటనే స్పందించి సహకరించిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలిపారు

# సీతారాం రెడ్డి జన్మదిన వేడుకలు ఘనం

**విఎస్ఆర్ యువసేన ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు**

**150 మంది విద్యార్థులకు విద్యా సామాగ్రి పంపిణీ**

**చదువుతోనే ఉన్నత గుర్తింపు: పీఏసీఎస్ చైర్మన్ వెన్న సీతారాం రెడ్డి**




**పెన్ పహాడ్,జులై 27 .అక్షర టైమ్స్ :**మండల పరిధిలోని చీదెళ్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పీఏసీఎస్ చైర్మన్ వెన్న సీతారం రెడ్డి జన్మదిన వేడుకలను శనివారం రోజున వి ఎస్ ఆర్ యువసేన సభ్యుల ఆధ్వర్యంలో అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలలో చదువుతున్న దాదాపు 150 మంది విద్యార్థులకు ఉచితంగా విద్యా సామాగ్రిని పంపిణీ చేశారు.ఈ కార్యక్రమానికి పీఏసీఎస్ చైర్మన్ వెన్న సీతారం రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులకు పెన్నులు, పాఠ్య పుస్తకాలు, మరియు రైటింగ్ ప్యాడ్లను అందజేశారు. అనంతరం ఆయన విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ.. విద్యార్థులంతా క్రమశిక్షణతో చదువుకుని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని, తల్లిదండ్రులకు, పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ప్రతి ఒక్కరూ చదువుపైనే శ్రద్ధ పెట్టాలని, సమాజంలో గొప్ప పౌరులుగా ఎదగాలని పిలుపునిచ్చారు. వి ఎస్ ఆర్ యువసేన సభ్యులు తన జన్మదినాన్ని పురస్కరించుకుని విద్యార్థుల చదువుకు ఉపయోగపడేలా ఈ సేవా కార్యక్రమాన్ని నిర్వహించడం తనకు ఎంతో తృప్తిని ఇచ్చిందని ఆయన సంతోషం వ్యక్తం చేశారు. తమకు అవసరమైన విద్యా సామాగ్రిని అందించినందుకు పాఠశాల ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు చైర్మన్‌కు, వి ఎస్ ఆర్ యువసేన సభ్యులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ విద్యా సామాగ్రి పంపిణీ సేవా కార్యక్రమంలో వి ఎస్ ఆర్ యువసేన సభ్యులు, స్థానిక ప్రముఖులు వెంకన్న, కాకునూరి నాగరాజుగౌడ్, మురళి, బాల జగన్, ములుగులేటి వెంకటేష్, యశ్వంత్, జానీ తదితర నాయకులు, ముఖ్య కార్యకర్తలు పాల్గొన్నారు. వీరంతా చైర్మన్ సీతారం రెడ్డికి శాలువాలు కప్పి, పూలమాలలతో ఘనంగా సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

# కార్డెన్ సెర్చ్‌తో నేరాల నియంత్రణ సాధ్యం..

ఎంఆర్ఓ కాలనీలో పోలీసుల విస్తృత తనిఖీలు..

30 వాహనాలకు పత్రాలు లేవని గుర్తింపు..

అసాంఘిక కార్యకలాపాలకు దూరంగా ఉండాలని సూచన..





**పొదలకూరు,జులై 27 .అక్షర టైమ్స్ :-(రిపోర్టర్ ఆనంద్)** నేరాల నియంత్రణ, శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా కార్డెన్ సెర్చ్‌లు కీలక పాత్ర పోషిస్తాయని పొదలకూరు సీఐ వెంకట్రావు, ఎస్ఐ శివ రాకేష్ తెలిపారు.సోమవారం సాయంత్రం స్థానిక ఎంఆర్ఓ కాలనీలో పోలీసు సిబ్బందితో కలిసి విస్తృత స్థాయిలో కార్డెన్ సెర్చ్ నిర్వహించారు.ఈ సందర్భంగా కాలనీలోని ప్రతి ఇంటిని సందర్శించిన పోలీసులు అక్కడ నివసిస్తున్న వారి వివరాలతో పాటు స్కూటర్లు, మోటార్ సైకిళ్లు, ఆటోలు, కార్లకు సంబంధించిన వివరాలను సేకరించారు. వాహనాలకు సంబంధించిన రిజిస్ట్రేషన్, బీమా, డ్రైవింగ్ లైసెన్స్ తదితర పత్రాలను పరిశీలించారు. అలాగే ఈ-చలానా ద్వారా గతంలో విధించిన జరిమానాలు ఏవైనా పెండింగ్‌లో ఉన్నాయా అనే విషయాన్ని కూడా ఆరా తీశారు.ఎంఆర్ఓ కాలనీ పరిసర ప్రాంతాల్లో కొన్ని అసాంఘిక కార్యకలాపాలు జరుగుతున్నాయనే సమాచారం పోలీసులకు అందడంతో ముందస్తు జాగ్రత్త చర్యల్లో భాగంగా ఈ కార్డెన్ సెర్చ్ నిర్వహించినట్లు అధికారులు తెలిపారు. ఈ తనిఖీల్లో సుమారు 30 వాహనాలకు అవసరమైన చట్టబద్ధమైన పత్రాలు లేవని గుర్తించినట్లు వెల్లడించారు.ఈ సందర్భంగా సీఐ వెంకట్రావు, ఎస్ఐ శివ రాకేష్ లు మాట్లాడుతూ, ప్రతి వాహనదారుడు తన వాహనానికి సంబంధించిన అన్ని పత్రాలను తప్పనిసరిగా కలిగి ఉండాలని సూచించారు. ట్రాఫిక్ నిబంధనలను పాటించడం ద్వారా చట్టపరమైన ఇబ్బందులను నివారించవచ్చన్నారు. అలాగే యువత అసాంఘిక కార్యకలాపాలకు దూరంగా ఉండి ప్రశాంతమైన, బాధ్యతాయుతమైన జీవనం గడపాలని పిలుపునిచ్చారు.ప్రజల సహకారంతోనే నేరాలను సమర్థవంతంగా అరికట్టడం సాధ్యమవుతుందని, అనుమానాస్పద వ్యక్తులు లేదా సంఘటనలు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు.ఈ కార్డెన్ సెర్చ్ కార్యక్రమంలో పొదలకూరు పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

## అమరావతి స్కూల్లో డాక్టర్

# ఏ.పి.జె. అబ్దుల్ కలాం వర్ధంతి వేడుకలు





**పొదలకూరు,జులై 27 .అక్షర టైమ్స్ :(రిపోర్టర్ ఆనంద్)** భారత మాజీ రాష్ట్రపతి, భారతరత్న డాక్టర్ ఏ.పి.జె. అబ్దుల్ కలాం వర్ధంతి వేడుకలను అమరావతి స్కూల్లో సోమవారం ఘనంగా నిర్వహించారు. ముందుగా ఆయన చిత్రపటానికి విద్యార్థులు, ఉపాధ్యాయులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.అనంతరం అమరావతి స్కూల్ కరస్పాండెంట్ కె. సురేష్ మాట్లాడుతూ, డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం భారతదేశానికి శాస్త్ర, సాంకేతిక రంగాల్లో చేసిన సేవలు చిరస్మరణీయమని అన్నారు. దేశాభివృద్ధికి ఆయన చేసిన కృషి, యువతలో నింపిన స్ఫూర్తి భావం ఎప్పటికీ మరువలేనివని పేర్కొన్నారు ఆయన క్రమశిక్షణ, దేశభక్తి, కష్టపడి సాధించిన విజయాలు ప్రతి విద్యార్థికి ఆదర్శంగా నిలుస్తాయని, గొప్ప లక్ష్యాలను నిర్దేశించుకుని వాటిని సాధించే దిశగా నిరంతరం శ్రమించాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# పొదలకూరు లో ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమానికి శ్రీకారం..





**పొదలకూరు,జులై 27 .అక్షర టైమ్స్ :(రిపోర్టర్ ఆనంద్)** రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించే లక్ష్యంతో తెలుగుదేశం పార్టీ చేపట్టిన 'ఇంటింటికి తెలుగుదేశం' కార్యక్రమాన్ని పొదలకూరు మండలంలోని అన్ని గ్రామాల్లో సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా క్లస్టర్ ఇన్‌చార్జులు, యూనిట్ ఇన్‌చార్జులు, బూత్ ఇన్‌చార్జులు, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు ఇంటింటికి వెళ్లి ప్రజలను కలిసి కూటమి ప్రభుత్వం రెండేళ్లలో చేపట్టిన అభివృద్ధి పనులు, అమలు చేస్తున్న సంక్షేమ పథకాలపై రూపొందించిన కరపత్రాలను పంపిణీ చేశారు. ఇళ్ల వద్దకు వెళ్లిన నాయకులు ప్రజలతో ప్రత్యక్షంగా మాట్లాడి ప్రభుత్వ కార్యక్రమాలను వివరించారు. గ్రామాల అభివృద్ధికి చేపట్టిన మౌలిక వసతుల పనులు, సంక్షేమ పథకాల అమలు, ప్రజలకు అందుతున్న సేవలపై అవగాహన కల్పిస్తూ కూటమి ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాల గురించి వివరించారు. ప్రజల నుంచి వచ్చిన సమస్యలు, సూచనలను కూడా తెలుసుకుని సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ సందర్భంగా మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు తలచీరు మస్తాన్ బాబు మాట్లాడుతూ రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమం నిరంతరాయంగా కొనసాగాలంటే ప్రజలంతా కూటమి ప్రభుత్వానికి అండగా నిలవాలని కోరారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రాష్ట్రం అభివృద్ధి దిశగా ముందుకు సాగుతోందని, ప్రజలకు ఇచ్చిన హామీల అమలులో ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని అన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో గ్రామ స్థాయి నుంచి అన్ని స్థానాల్లో తెలుగుదేశం పార్టీ అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించి కూటమి ప్రభుత్వానికి తమ మద్దతును మరోసారి చాటాలని ప్రజలకు పిలుపునిచ్చారు. మండలంలోని ప్రతి గ్రామంలో ఈ కార్యక్రమాన్ని విస్తృతంగా నిర్వహిస్తూ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రతి కుటుంబానికి చేరవేస్తామని ఈ సందర్భంగా తెలిపారు.

# గిద్దలూరులో బిసి బాలుర గురుకుల పాఠశాల ప్రారంభం

రిబ్బన్ కట్ చేసి ప్రారంభించిన బిసి సంక్షేమ శాఖ మంత్రి ఎస్.సవిత,ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి



**గిద్దలూరు,జులై 27 .అక్షర టైమ్స్ :(రిపోర్టర్ మల్లాపురం సాగర్)** గిద్దలూరు పట్టణంలోని చాణిక్య పాఠశాల ఆవరణలో నూతనంగా ఏర్పాటు చేసిన మహాత్మా జ్యోతిబా పూలే ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వెనుకబడిన తరగతుల సంక్షేమ బి.సి. బాలుర గురుకుల పాఠశాలను బి.సి. సంక్షేమ, ఆర్థికంగా వెనుకబడిన వర్గాల సంక్షేమ, జౌళి వస్త్ర పరిశ్రమల శాఖ మంత్రి ఎస్. సవిత మరియు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి రిబ్బన్ కట్ చేసి , ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి సవిత మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం వెనుకబడిన వర్గాల విద్యాభివృద్ధికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, బి.సి. విద్యార్థులకు నాణ్యమైన విద్య, వసతి, ఆధునిక సౌకర్యాలు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి మాట్లాడుతూ, గిద్దలూరు నియోజకవర్గానికి బి.సి. బాలుర గురుకుల పాఠశాల మంజూరు కావడం చారిత్రాత్మక ఘట్టమని పేర్కొన్నారు. ఈ పాఠశాల ద్వారా గ్రామీణ ప్రాంతాలకు చెందిన బి.సి. విద్యార్థులు ఉన్నత విద్యను అభ్యసించి భవిష్యత్తులో ఉన్నత స్థాయికి ఎదగడానికి అవకాశం కలుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ప్రజాప్రతినిధులు, అధికారులు, పార్టీ నాయకులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు మరియు నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. మా వెనుకబడిన ప్రాంతాన్ని గుర్తించి బీసీ బాలుర గురుకుల పాఠశాల.మంజూరు చేసినందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కి విద్యా శాఖ మంత్రి నారా లోకేశ్ కి కృతజ్ఞతలు తెలిపారు.

# పేద ప్రజలకు సమస్య లేకుండా టిడిపి కార్యకర్తలు నడుం బిగించారు

సమస్యను తెలియజేసి లబ్ధి పొందండి

ఫించన్ రానివారికి న్యాయం చేస్తారు

కార్యకర్తలకు తెలియజేసి సాయం పొందండి

ఇంటింటి ప్రచారం లో ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి





**కావలి,జులై 27 .అక్షర టైమ్స్ :** నియోజకవర్గంలోని ఏ ఒక్క పేదరికంలో ఉన్న కుటుంబం కూడ ప్రభుత్వ పథకాలకు నోచుకోకుండా ఉండరాదని తమ టిడిపి కార్యకర్తలు నడుం బిగించి ఉన్నారని, మీకు ఏ సమస్య ఉన్నా వారికి తెలియజేసి లబ్ధి పొందాలని కావలి నియోజకవర్గం శాసన సభ్యులు కావ్య కృష్ణారెడ్డి పేర్కొన్నారు. సోమవారం కావలి పట్టణం 20వ వార్డులో ఇంటింటి ప్రచార కార్యక్రమాన్ని ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి లాంఛనంగా ప్రారంభించారు. ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి, నియోజకవర్గ పరిశీలకులు మండవ జయంతి బాబు, అధికారులు, టీడీపీ నాయకులు,కార్యకర్తలు, క్లస్టర్,యూనిట్ ఇన్‌చార్జిలతో కలిసి ఇంటింటికీ వెళ్లి కరపత్రాలు పంపిణీ చేసి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. గడిచిన రెండు సంవత్సరాల కాలంలో కూటమి ప్రభుత్వం సుపరిపాలన అందించి, ప్రజలు పొందుతున్న లబ్ధిని గుర్తు చేస్తూ, ఇంకా ఎవరైతే లబ్ధి పొందలేక వెనుకబడ్డారో వారిని గుర్తించి సహాయం చేయడం జరుగుతుందన్నారు.అందుకు గాను తమ టిడిపి కార్యకర్తలు నడుం బిగించి మీ ఇంటికి వస్తున్నారని తెలియజేశారు. కూటమి ప్రభుత్వం రెండేళ్ల పాలన పూర్తి చేసుకున్న సందర్భంగా చేపట్టిన ఇంటింటి ప్రచార కార్యక్రమం ప్రజలకు చేరువయ్యే గొప్ప అవకాశం అని ఎమ్మెల్యే పేర్కొన్నారు. నేటి నుంచి 40 రోజుల పాటు ప్రతి ఇంటికి వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలపై ప్రజలకు అవగాహన కల్పించనున్నట్లు తెలిపారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ రాష్ట్ర అభివృద్ధికి కృషి చేస్తున్నారని ఎమ్మెల్యే అన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇంటి స్థలాలు, కాలనీలు, పెన్షన్లు రానివారికి అందించే దిశగా రాష్ట్ర ప్రభుత్వం త్వరలో శుభవార్త ప్రకటించనున్నట్లు తెలిపారు.ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆశీస్సులతో కావలి ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తామని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. కూటమి నాయకులు ప్రజలకు సేవ చేయడంలో ఎప్పుడూ ముందుంటారని, వారి సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. ప్రతి పేద కుటుంబానికి తెలుగుదేశం పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ప్రతి ఒక్కరు అభివృద్ధి చెందాలన్నదే ముఖ్యమంత్రి ఉద్దేశం అని అందుకు తమ కార్యకర్తలు మీకు సహకరిస్తారని అన్నారు.కావలి ప్రశాంతతకు మారుపేరని,అందరూ కలిసికట్టుగా పనిచేసి పట్టణ అభివృద్ధికి సహకరించాలని ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి పిలుపునిచ్చారు. ఇంటింటికి ప్రభుత్వ పథకాలు అందుతున్నాయా లేదా అనే కార్యక్రమంలో టిడిపి, కూటమి నేతలు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు గుత్తికొండ కిషోర్, ప్రధాన కార్యదర్శి జ్యోతి బాబురావు,మూడో క్లస్టర్ కన్వీనర్ గుంటుపల్లి రాజకుమార్ చౌదరి,పట్టణ మహిళా అధ్యక్షురాలు హర్షియా బేగం, నెల్లూరు పార్లమెంట్ మహిళా అధికార ప్రతినిధి సింగంశెట్టి పద్మావతి శ్రీదేవి, టిడిపి సీనియర్ నాయకులు,పాలడుగు మురళి,రెండో క్లస్టర్ ఇంచార్జ్ తిరువీధి ప్రసాద్, యూనిట్ కో కన్వీనర్ రాయపాటి దిలీప్ కుమార్, పట్టణ యువత అధ్యక్షుడు కావేటి శివ,24వ వార్డు అధ్యక్షులు కావేటి చినకోటయ్య,యూనిట్ కన్వీనర్ ఉప్పుటూరి బాల గురుస్వామి, కావలి నియోజకవర్గం ఎస్సీ సెల్ అధ్యక్షులు దావులూరి దేవకుమార్, జిల్లా ఆర్గనైజింగ్ సెక్రెటరీ ఏగూరి చంద్రశేఖర్, 26వ వార్డు గంగినేని వెంకటేశ్వర్లు,టిడిపి నాయకులు అమరా యాదగిరి గుప్త, నియోజకవర్గ ఐ టి డి పి అధ్యక్షుడు కళ్యాణ్ చక్రవర్తి,వల్లేరి కిరణ్,20వ వార్డు ఉపాధ్యక్షుడు బాషా,89వ బూత్ కో-కన్వీనర్ ఆవులమంద శ్రీనివాసులు,90వ బూత్ కన్వీనర్ ప్రభు చరణ్,టీడీపీ నాయకులు,కార్యకర్తలు, క్లస్టర్,యూనిట్ ఇన్‌చార్జిలు తదితరులు పాల్గొన్నారు.

# గిద్దలూరుకు విద్యుత్ డివిజనల్ కార్యాలయం మంజూరు



**గిద్దలూరుజులై 27 .అక్షర టైమ్స్ :-(రిపోర్టర్ మల్లాపురం సాగర్)** గిద్దలూరులో నూతన విద్యుత్ ఆపరేషన్ డివిజనల్ కార్యాలయం ఏర్పాటు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయడం పట్ల గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కి విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ ఎమ్మెల్యే హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. గిద్దలూరుకు ప్రత్యేక డివిజనల్ కార్యాలయం ఏర్పాటుతో రైతులు, విద్యుత్ వినియోగదారులకు మరింత వేగంగా, మెరుగైన సేవలు అందుతాయని ఎమ్మెల్యే తెలిపారు. అలాగే విద్యుత్ సమస్యల పరిష్కారం త్వరితగతిన జరిగి, ప్రజలకు మెరుగైన పరిపాలన అందుబాటులోకి వస్తుందని పేర్కొన్నారు. గిద్దలూరు నియోజకవర్గ అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ చూపుతూ ప్రజలకు ఉపయోగపడే నిర్ణయాలు తీసుకుంటోందని, ప్రజల ఆకాంక్షలను నెరవేర్చేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు.

# అంబేద్కర్ భవనం ఆర్ అండ్ బి ఖాళీ స్థలంలో ఏర్పాటు చేయాలి

అధికారులకు వినతి పత్రం అందజేసిన జెబిపి

డా. మైనంపాటి యేసురత్నం







**నెల్లూరు,జులై 27 .అక్షర టైమ్స్ :** నెల్లూరు జిల్లా కావలిలో డా"బి. ఆర్ అంబేద్కర్ భవనం ను ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ ప్రాంగణంలో ఖాళీగా ఉన్న స్థలంలో ఏర్పాటు చేయాలని జై భీమ్ రావ్ భారత్ పార్టీ జిల్లా అధ్యక్షుడు డా. మైనంపాటి యేసురత్నం జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల, కావలి ఆర్డీవో ఎలీషా లకు వినతిపత్రం అందజేసి కోరారు. సోమవారం గ్రీవెన్స్ డే సందర్భంగా బడుగు, బలహీన వర్గాల ప్రజల అవసరత కోసం ఉన్నతాధికారుల సముఖమునకు తీసుకుని వెళ్లారు. జై భీమ్ రావ్ భారత్ పార్టీ నెల్లూరు జిల్లా అధ్యక్షులు డా. మైనంపాటి యేసురత్నం తెలియజేయచేశారు. ముందుగా కావలి పట్టణంలో బాబా సాహెబ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భవన నిర్మాణం కొరకు ట్రంక్ రోడ్డు నందు ఆర్ అండ్ బి బంగ్లా ఉత్తరం రోడ్డు వైపు స్థలము కేటాయింపు చేయాలని ప్రజల తరుపున జెబిపి పార్టీ ద్వారా కోరారు. జై భీమ్ రావ్ భారత్ పార్టీ శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా అధ్యక్షులు డా. మైనంపాటి యేసురత్నం ఆధ్వర్యంలో కావలి పట్టణము నందు గత కొన్ని సంవత్సరాలు నుండి పాలకులు అధికారులు అంబేద్కర్ భవన నిర్మాణం కొరకు స్థలము కేటాయింపులను భవన నిర్మాణం ఏర్పాటు విషయమై ఆలస్యం జరుగుతుంది అన్నారు. ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకున్న దాఖలాలు లేవు అని, అయితే రాజ్యాంగ నిర్మాత బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి ప్రపంచ మేధావి భారతీయులందరూ అంబేద్కర్ మావాడు అని చెప్పుకునే ఏకైక నాయకుడు 140 కోట్ల దేశాప్రజలకు విధివిధానాలను ఎంతో అద్భుతంగా చట్టాలను రూపొందించిన మన దేశానికే మొదటి న్యాయశాఖ మంత్రివర్యులు బాబా సాహెబ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భవన నిర్మాణం కొరకు ఇటీవల మురికి కాలువల ప్రక్కన వరవకాలములు అంచున చూస్తున్నారని తెలుసుకున్నానని, చాలా దురదృష్టకరం అన్నారు. స్వతంత్రం వచ్చిన 76 సంవత్సరాలు గడిచిందని, ఇప్పటికీ అంబేద్కర్ ని మాలా మాదిగలు కి పరిమితం చేయాలనికోవడం దురదృష్టకరం అన్నారు. దయవుంచి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అందరివాడుగా కావలి ట్రంకు రోడ్డు వైపు ఆర్ అండ్ బి బంగ్లా ఉత్తరం వైపు నిరుపయోగంగా ఉన్నటువంటి స్థలమును కేటాయించి తక్షణమే భవన నిర్మాణానికి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని అధికారులకు తెలిపారు. డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ గౌరవానికి తగినట్టుగా అందరికీ ఆమోదయోగ్యమైన స్థలమును కేటాయించి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ని అభిమానించే అభిమానులందరికీ వ్యవస్థ మీద నమ్మకాన్ని కలిగించాలని ఆయన కోరారు. న్యాయంగా నిష్పక్షపాతంగా కావలి ట్రంక్ రోడ్ నందు మీ అధికారాంలో ఉన్న స్థలమును కేటాయించి, విశాలమైన భవన నిర్మాణమునకు ఆ మహనీయుని జ్ఞాపకాలను కావలి డివిజన్ ప్రజలకు గుర్తుండిపోయేలా తమరు దయవుంచి మీ సహాయ సహకారంలను అందించవలసినదిగా కలెక్టర్ ను కోరామన్నారు. ఈ కార్యక్రమంలో సుధాకర్, ఉయ్యాల నరేంద్ర, వట్టికల ఫణీంద్ర, మైనంపాటి జగదీష్, ఆమారు మాల్యాద్రి, తదితర జై భీమ్రావు భారత్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఇంటింటికీ కూటమి సంక్షేమ ప్రచారం



**గిద్దలూరు,జులై 27 .అక్షర టైమ్స్ : (రిపోర్టర్ మల్లాపురం సాగర్)** గిద్దలూరు పట్టణంలోని రెండవ వ వార్డులో సంక్షేమ, ఆర్థికంగా వెనుకబడిన వర్గాల సంక్షేమ, జౌళి ఎ వస్త్ర పరిశ్రమల శాఖ మంత్రి ఎస్. సవిత మరియు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి కలిసి "కూటమి ప్రభుత్వం సంక్షేమ విజయాలు" కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి కి స్థానిక మహిళలు సాగర స్వాగతం పలుకుతూ హారతి ఇచ్చి శాలువా , పూల మాలతో ఘనంగా సన్మానించారు మంత్రి ఎస్ సవిత మరియు ఎమ్మెల్యే ఇంటింటికీ వెళ్లి ప్రజలకు కరపత్రాలను అందజేస్తూ కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. ప్రభుత్వం అందిస్తున్న ప్రజా సంక్షేమ ఫలాలు ప్రతి కుటుంబానికీ చేరేలా అవగాహన కల్పిస్తూ, ప్రజలతో ఆత్మీయంగా మమేకమయ్యారు. గత ప్రభుత్వంలో పేద, బడుగు బలహీన వర్గాల ప్రజలు ఎంత ఇబ్బంది పడ్డారో తెలుపుతూ మరోసారి అలాటి మాయ మాటలకు లోబడకుండా ప్రతి ఒక్కరూ తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పరిపాలనలో సుభిక్షంగా ఉండాలని అందుకు మీరు అందరూ సమిష్టిగా కృషి చేసి ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి ఆధ్వర్యంలో నియోజకవర్గం అభివృద్ధి లో ముందుకు సాగాలని తెలిపారు. అలాగే ప్రజలందరూ కూటమి ప్రభుత్వానికి మద్దతుగా నిలిచి, తెలుగుదేశం పార్టీని మరింత బలోపేతం చేయడానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు మరియు పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

Printed Published and owned by Polagoni Rajesh, Printed at Smilys Online, Ranga Reddy (Dist), Telangana 501510. at H.No 4-136/12, Journalist colony, Turkayamjal, Ranga Reddy District, Telangana-501510. Editor: Polagoni Rajesh, epaper. www.prabhatha suryaa.com. Email. Prabhatasurya838 @gmail.com. PRGI REG NO.TGTEL/25/A0784.9100900931

# రోజూ రాత్రి పూట నిద్రకు ముందు గ్లాస్ పసుపు పాలను తాగండి.. చెప్పలేనన్ని లాభాలు కలుగుతాయి..!



పసుపును మనం నిత్యం వంటల్లో వేస్తూనే ఉంటాం. దీన్ని ఎంతో కాలంగా మనం వంటి ఇంటి పదార్థంగానే కాక ఔషధంగా కూడా ఉపయోగిస్తున్నాం. గాయాలు అయినప్పుడు ఎక్కువగా పసుపు రాస్తుంటారు. పసుపును మనం నిత్యం వంటల్లో వేస్తూనే ఉంటాం. దీన్ని ఎంతో కాలంగా మనం వంటి ఇంటి పదార్థంగానే కాక ఔషధంగా కూడా ఉపయోగిస్తున్నాం. గాయాలు అయినప్పుడు ఎక్కువగా పసుపు రాస్తుంటారు. దీంతో యాంటీ సెప్టిక్‌లా పనిచేస్తుంది. గాయం త్వరగా మానడమే కాకుండా, ఇన్‌ఫెక్షన్ అవకుండా అడ్డుకుంటుంది. ఇదే కాకుండా పసుపుతో ఇంకా ఎన్నో లాభాలు కలుగుతాయి. అలాగే పాలను కూడా చాలా మంది రోజూ తాగుతూనే ఉంటారు. అయితే రాత్రి పూట పాలలో పసుపును కలిపి తాగితే ఎన్నో లాభాలను పొందవచ్చని ఆయుర్వేద వైద్యులు చెబుతున్నారు. పసుపు కలిపిన పాలనే గోల్డెన్ మిల్క్ అని కూడా పిలుస్తారు. ఈ మిశ్రమం పలు వ్యాధులనుతగ్గించడంలో అద్భుతంగా పనిచేస్తుంది. రాత్రి పూట ఈ పాలను తాగడం వల్ల అనేక వ్యాధులనునయం చేసుకోవడంతోపాటుపలుఆరోగ్య ప్రయోజనాలు కూడా కలుగుతాయి.

**వాపులు, నొప్పులు..**

పసుపు పాలలో శక్తివంతమైన యాంటీ ఇన్‌ఫ్లామేటరీ గుణాలు ఉంటాయి. అందువల్ల ఈ పాలను సేవిస్తే కణజాల స్థాయిలో వాపులు తగ్గిపోతాయి. ముఖ్యంగా ఆర్థరైటిస్ ఉన్నవారికి ఎంతగానో మేలు జరుగుతుంది. నొప్పులు, వాపుల నుంచి ఉపశమనం లభిస్తుంది. పసుపు పాలను తాగడం వల్ల శరీరంలో అంతర్గతంగా ఏర్పడే వాపులు సైతం తగ్గిపోతాయి. దీంతో గుండె పోటు, క్యాన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధులు రాకుండా సురక్షితంగా ఉండవచ్చు. పసుపులో అనేక యాంటీ ఆక్సిడెంట్లు ఉంటాయి. ఇవి ఆక్సీకరణ ఒత్తిడిని తగ్గిస్తాయి. ఫ్రీ ర్యాడికల్స్‌ను నిర్మూలిస్తాయి. దీంతో కణాలకు జరిగే నష్టం నివారించబడతుంది. చర్మ కణాలు ఆరోగ్యంగా ఉంటాయి. వృద్ధాప్య ఛాయలు తగ్గుతాయి. చర్మం కాంతివంతంగా మారి మృదువుగా ఉంటుంది. యవ్వనంగా కనిపిస్తారు. ముఖంపై ఉండే మొటిమలు, మచ్చలు తొలగిపోతాయి. చర్మం ఆరోగ్యంగా ఉంటుంది.

**రోగ నిరోధక శక్తికి..**

పసుపు కలిపిన పాలలో యాంటీ ఇన్‌ఫ్లామేటరీ, యాంటీ మైక్రోబియల్ గుణాలు ఉంటాయి. ఇవి రోగ నిరోధక శక్తిని పెంచుతాయి. దీని వల్ల సీజనల్ వ్యాధులకు చెక్ పెట్టవచ్చు. ముఖ్యంగా దగ్గు, జలుబు వంటి వ్యాధులు తగ్గుతాయి. ఇన్‌ఫెక్షన్ల నుంచి ఉపశమనం లభిస్తుంది. వైరస్‌లు, బ్యాక్టీరియాలపై శరీరం పోరాటం చేస్తుంది. గొంతు నొప్పి, ఇతర శ్వాసకోశ సమస్యలను తగ్గించుకోవచ్చు. పసుపు కలిపిన పాలను తాగితే జీర్ణ వ్యవస్థ ఆరోగ్యంగా ఉంటుంది. పైత్య రసాలు సరిగ్గా ఉత్పత్తి అవుతాయి. మనం తిన్న ఆహారంలో ఉండే కొవ్వులను శరీరం సులభంగా జీర్ణం చేస్తుంది. అజీర్తి, తగ్గుతాయి. పసుపు కలిపిన పాలను తాగుతుంటే ఒత్తిడి, ఆందోళన తగ్గుతాయి. మైండ్ రిలాక్స్ అయి మానసిక ప్రశాంతత లభిస్తుంది. నిద్ర చక్కగా పడుతుంది. పడుకున్న వెంటనే గాఢ నిద్రలోకి జారుకుంటారు. నిద్రలేమి నుంచి బయట పడవచ్చు.

**మెదడు పనితీరుకు..**

పసుపులో ఉండే కర్‌క్యుమిన్ మెదడు పనితీరును మెరుగు పరుస్తుంది. నాడీ మండల గా ఏర్పడేలా చేస్తుంది. దీంతో మెదడు యాక్టివ్‌గా పనిచేస్తుంది. ఉత్తేజంగా ఉంటారు. ఏకాగ్రత, జ్ఞాపకశక్తి పెరుగుతాయి. మతిమరుపు తగ్గుతుంది. కర్‌క్యుమిన్ యాంటీ డిప్రెసెంట్‌గా కూడా పనిచేస్తుంది. అందువల్ల పసుపు పాలను తాగితే మూడ్ మారుతుంది. డిప్రెషన్ నుంచి బయట పడవచ్చు. ఇలా పసుపు పాలు మనకు అనేక విధాలుగా మేలు చేస్తాయి. కనుక ఈ పాలను రోజూ తాగుతుంటే ఎంతగానో ఫలితం ఉంటుంది

# నిమ్మ ఆకులను ఇలా వాడితే ఎన్నో ప్రయోజనాలు.. ఏయే వ్యాధులకు పనిచేస్తాయంటే..?

నిమ్మకాయలనువాడడం వల్ల ఎన్ని ఉపయోగాలు కలుగుతాయో అందరికీ తెలిసిందే. నిమ్మరసం అనేక ప్రయోజనాలను అందిస్తుంది. దీన్ని మనం తరచూ వంటల్లో ఉపయోగిస్తూనే ఉంటాం. నిమ్మరసాన్ని కొందరు నేరుగా తాగుతారు. నిమ్మకాయలను వాడడం వల్ల ఎన్ని ఉపయోగాలు కలుగుతాయో అందరికీ తెలిసిందే. నిమ్మరసం అనేక ప్రయోజనాలను అందిస్తుంది. దీన్ని మనం తరచూ వంటల్లో ఉపయోగిస్తూనే ఉంటాం. నిమ్మరసాన్ని కొందరు నేరుగా తాగుతారు. కొందరు గోరు వెచ్చని నీటిలో కలిపి సేవిస్తుంటారు. ఆయుర్వేద ప్రకారం నిమ్మరసం మనకు అనేక లాభాలను అందిస్తుంది. ఎంతో పురాతన కాలం నుంచే నిమ్మకాయలను ఆహారంగా, ఔషధంగా ఉపయోగిస్తున్నారు. అనేక సంప్రదాయ వైద్య విధానాల్లోనూ నిమ్మకాయలను వాడుతారు. అయితే కేవలం నిమ్మకాయలు మాత్రమే కాదు, నిమ్మ ఆకులు కూడా మనకు ఎంతగానో మేలు చేస్తాయి. ఈ ఆకుల్లో అనేక ఔషధ గుణాలు ఉంటాయి. ఇవి వ్యాధులను తగ్గిస్తాయి. మనల్ని ఆరోగ్యంగా ఉంచుతాయి. నిమ్మ ఆకులతో అనేక ఆరోగ్య ప్రయోజనాలు ఉంటాయని ఆయుర్వేద వైద్యులు చెబుతున్నారు.నిమ్మ ఆకులను నీటిలో వేసి మరిగించి ఆ నీళ్లను వడకట్టి అందులో కొద్దిగా తేనె కలిపి తాగవచ్చు. ఈ మిశ్రమం అద్భుతమైన ఔషధంగా పనిచేస్తుంది. దీన్ని ఒక కప్పు మోతాదులో రోజుకు 2 సార్లు తాగవచ్చు. మీరు రోజూ తాగే టీ, కాఫీలకు బదులుగా ఈ నిమ్మ ఆకుల టీని సేవిస్తుంటే ఎంతగానో ఉపయోగం ఉంటుంది. నిమ్మ ఆకుల టీలో అల్లం రసం కలిపి కూడా తాగవచ్చు. దీంతో ఇంకా ఎక్కువ లాభాలు కలుగుతాయి. నిమ్మ ఆకుల టీని సేవిస్తుంటే ఒత్తిడి, ఆందోళన తగ్గుతాయి. మైండ్ రిలాక్స్ అవుతుంది. మెదడు ప్రశాంతంగా మారుతుంది. మానసిక ఆరోగ్యం మెరుగు పడుతుంది. రాత్రి పూట చక్కగా నిద్ర పడుతుంది. పడుకున్న వెంటనే గాఢ నిద్రలోకి జారుకుంటారు. నిద్రలేమి నుంచి బయట పడవచ్చు. ఈ ఆకుల టీని సేవిస్తుంటే నాడీ మండల వ్యవస్థ ప్రశాంతంగా మారుతుంది. టెన్షన్ మొత్తం తగ్గిపోయి ప్రశాంతంగా మారుతారు. అలసట, నీరసం తగ్గిపోతాయి.నిమ్మ ఆకుల టీని సేవిస్తుంటే జీర్ణక్రియ మెరుగు పడుతుంది. తిన్న ఆహారం సులభంగా జీర్ణం అవుతుంది. గ్యాస్, అసిడిటీ, కడుపు ఉబ్బరం నుంచి ఉపశమనం లభిస్తుంది. ఆకలి పెరుగుతుంది. నిమ్మ ఆకుల్లో అనేక యాంటీ ఆక్సిడెంట్లు ఉంటాయి. ఇవి ఫ్రీ ర్యాడికల్స్ బారి నుంచి శరీరానికి జరిగే నష్టాన్ని నివారిస్తాయి. కణాలు ఆరోగ్యంగా ఉంటాయి. దీంతో గుండె పోటు, క్యాన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధులు రాకుండా సురక్షితంగా ఉండవచ్చు. ఈ ఆకులతో తయారు చేసిన టీని రోజుకు 2 సార్లు తాగుతుంటే సీజనల్ వ్యాధులకు చెక్ పెట్టవచ్చు. ఆ ఆకుల్లో ఉండే విటమిన్ సి రోగ నిరోధక శక్తిని పెంచుతుంది. దీంతో దగ్గు, జలుబు



తగ్గిపోతాయి. జ్వరం నుంచి త్వరగా కోలుకుంటారు.నిమ్మ ఆకులు ఆరోగ్యానికి మేలు చేసేవే అయినప్పటికీ వీటిని చెట్టు నుంచి తెంపిన తరువాత శుభ్రంగా కడగాలి. లేదంటే ఆకులపై ఉండే కృత్రిమ ఎరువులు, క్రిమి సంహారక మందుల తాలూకు అవశేషాలు మన శరీరంలోకి వెళ్లే ప్రమాదం ఉంది. వీలైనంత వరకు సేంద్రీయ పద్ధతిలో పె సేకరించిన ఆకులను వాడితే మంచిది. కొందరికి సిట్రస్ అలర్జీ ఉంటుంది. అలాంటి వారు నిమ్మ ఆకులను ఉపయోగించకూడదు. గర్భిణీలు, వాడే ముందు డాక్టర్ సలహా తీసుకోవడం మంచిది. నిమ్మ ఆకులతో తయారు చేసిన నీళ్లను స్నానం చేసే నీటిలో పోసి ఆ నీటితో స్నానం చేస్తే శరీరం తాజాగా మారుతుంది. చెమట వాసన రాకుండా ఉంటుంది. నిమ్మ ఆకులను పేస్ట్‌లా చేసి అందులో కొద్దిగా తేనె కలిపి ఆ మిశ్రమాన్ని ముఖానికి రాసికాసేపు అయ్యాకకడిగేయాలి. ఇలాచేస్తుంటే ముఖంని గారి ఒపునుసంతరించుకు ఉటు ంది. నిమ్మ ఆకుల పేస్ట్‌లో పెరుగు కలిపి జుట్టుకు రాస్తుంటే జుట్టు రాలడం తగ్గిపోతుంది. శిరోజాలు ఒత్తుగా పెరిగి దృఢంగా మారుతాయి. కాంతివంతంగా కనిపిస్తాయి. ఇలా నిమ్మ ఆకులతో అనేక ప్రయోజనాలను పొందవచ్చు

# నాలుక పగలకుండా ఉండాలంటే పైనాపిల్ పండ్లను అసలు ఎలా తినాలి..?



వీటితో కలిగే లాభాలు ఏమిటి..? పైనాపిల్ పండ్లు మనకు దాదాపుగా ఏడాది పొడవునా అన్ని సీజన్లలోనూ అందుబాటులో ఉంటాయి. ఈ పండ్లను నేరుగా తినలేరు. కానీ జ్యూస్ చేసుకుని మాత్రం తాగుతారు. అయితే పైనాపిల్ పండ్లను నేరుగా తింటే నాలుక పగిలినట్లు అవుతుంది. పైనాపిల్ పండ్లు మనకు దాదాపుగా ఏడాది పొడవునా అన్ని సీజన్లలోనూ అందుబాటులో ఉంటాయి. ఈ పండ్లను నేరుగా తినలేరు. కానీ జ్యూస్ చేసుకుని మాత్రం తాగుతారు. అయితే పైనాపిల్ పండ్లను నేరుగా తింటే నాలుక పగిలినట్లు అవుతుంది. అందుకనే ఈ పండ్లను నేరుగా తినేందుకు ఇష్టపడరు. పైనాపిల్ పండ్లలో బ్రొమెలెయిన్ అనే ఎంజైమ్ ఉంటుంది. ఇది ప్రోటీన్లను జీర్ణం చేస్తుంది. అందుకనే ఈ పండ్లను తింటే నాలుక పగిలినట్లు అవుతుంది. అయితే ఇలా జరగకుండా ఉండాలంటే ఈ పండ్ల ముక్కలపై కాస్త ఉప్పు చల్లి తినాలి. లేదా పైనాపిల్ ముక్కలను పెనంపై కాస్త వేయించి రోస్ట్‌లా చేసి తినాలి. దీంతో బ్రొమెలెయిన్ ప్రభావం తగ్గుతుంది. నాలుక పగలదు. ఇక పైనాపిల్ పండ్లను రోజూ ఒక కప్పు మోతాదులో తినాలని పోషకాహార నిపుణులు సూచిస్తున్నారు. దీంతో అనేక లాభాలు కలుగుతాయని అంటున్నారు.

**నాన్ వెజ్ సులభంగా జీర్ణం..**

పైనాపిల్ పండ్లలో ఉండే బ్రొమెలెయిన్ అనే ఎంజైమ్ మనం తిన్న ఆహారాన్ని జీర్ణం చేసేందుకు సహాయం చేస్తుంది. ముఖ్యంగా ప్రోటీన్లను త్వరగా జీర్ణం అయ్యేలా చేస్తుంది. అందువల్ల నాన్ వెజ్ వంటి ఆహారాలను తింటే సులభంగా జీర్ణం అయ్యేందుకు గాను పైనాపిల్ ముక్కలను తినాలి. ఈ పండ్లను తింటే అజీర్తి తగ్గుతుంది. ఆహారం సులభంగా జీర్ణం అవుతుంది. అలాగే గ్యాస్, కడుపు ఉబ్బరం, అసిడిటీ వంటి సమస్యలు ఏర్పడకుండా ఉంటాయి. పైనాపిల్ పండ్లను రోజుకు ఒక కప్పు మోతాదులో తింటే మనకు రోజుకు కావల్సిన విటమిన్ సిలో 100 శాతం లభిస్తుంది. ఇది యాంటీ ఆక్సిడెంట్‌గా పనిచేస్తుంది. రోగ నిరోధక వ్యవస్థను పటిష్టంగా మారుస్తుంది. ఇన్‌ఫెక్షన్లు, వ్యాధుల నుంచి శరీరాన్ని రక్షిస్తుంది.

**ఎముకల దృఢత్వానికి..**

పైనాపిల్ పండ్లలో ఉండే బ్రొమెలెయిన్ అనే ఎంజైమ్ యాంటీ ఇన్‌ఫ్లామేటరీ గుణాలను సైతం కలిగి ఉంటుంది. అందువల్ల ఈ పండ్లను తింటే శరీరంలో ఉండే వాపులు, నొప్పులు తగ్గిపోతాయి. ముఖ్యంగా ఆర్థరైటిస్ ఉన్నవారికి మేలు జరుగుతుంది. విరిగిన ఎముకలు త్వరగా అతుక్కోవాలంటే పైనాపిల్ పండ్లను రోజూ తింటుండాలి. దీంతో ఎంతో మేలు జరుగుతుంది. పైనాపిల్ పండ్లలో మాంగనీస్ అధికంగా ఉంటుంది. ఇది ఎముకల నిర్మాణానికి దోహదం చేస్తుంది. ఎముకలు దృఢంగా మారేలా చూస్తుంది. పైనాపిల్ పండ్లను రోజూ ఒక కప్పు మోతాదులో తింటే చాలు మనకు రోజుకు కావల్సిన మాంగనీస్ లభిస్తుంది. ఇది ఎముకలను ఆరోగ్యంగా ఉంచుతుంది. ఈ పండ్లలో విటమిన్ సితోపాటు ఫ్లేవనాయిడ్స్, ఫినోలిక్ యాసిడ్స్ అనబడే యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి. ఇవి ఫ్రీ ర్యాడికల్స్ బారి నుంచి కణాలను రక్షిస్తాయి. దీంతో ఆక్సీకరణ ఒత్తిడి, శరీరంలో అంతర్గతంగా ఉండే వాపులు తగ్గుతాయి. దీని వల్ల గుండె పోటు, క్యాన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధులు రాకుండా సురక్షితంగా ఉండవచ్చు.

**శ్వాసకోశ సమస్యలకు..**

పైనాపిల్ పండ్లలో ఉండే యాంటీ ఇన్‌ఫ్లామేటరీ గుణాలు శ్వాసకోశ సమస్యలను తగ్గిస్తాయి. ముఖ్యంగా సీజనల్ గా వచ్చే దగ్గు, జలుబు, ముక్కు దిబ్బడ వంటి సమస్యల నుంచి ఉపశమనాన్ని అందిస్తాయి. గొంతు, ఊపిరితిత్తుల్లో ఉండే కఫం కరిగిపోతుంది. శ్వాస నాళాల్లో ఉండే అడ్డంకులు తొలగిపోయి గాలి సరిగ్గా లభిస్తుంది. అయితే పైనాపిల్ పండ్లు ఆరోగ్యకరమే అయినప్పటికీ రోజుకు ఒక కప్పుకు మించి తినరాదు. తింటే సైడ్ ఎఫెక్ట్స్ వచ్చే అవకాశాలు ఉంటాయి. పొట్టలో అసౌకర్యం ఏర్పడుతుంది. కొందరికి పైనాపిల్ పండ్లలో ఉండే బ్రొమెలెయిన్ పడదు. వికారం, వాంతులను కలగజేసే అవకాశాలు ఉంటాయి. అలాంటి వారు కూడా ఈ పండ్లను తినకూడదు

# ఈ సీజన్‌లో అల్లం టీని రోజూ 2 సార్లు తాగాలి.. ఎందుకంటే..?

వర్షాకాలం కారణంగా చాలా మంది శ్వాసకోశ సమస్యలతో ఇబ్బందులు పడుతున్నారు. దగ్గు, జలుబు, ముక్కు దిబ్బడ, గొంతు నొప్పి వంటి సమస్యలు చాలా మందికి వస్తున్నాయి. వర్షాకాలం కారణంగా చాలా మంది శ్వాసకోశ సమస్యలతో ఇబ్బందులు పడుతున్నారు. దగ్గు, జలుబు, ముక్కు దిబ్బడ, గొంతు నొప్పి వంటి సమస్యలు చాలా మందికి వస్తున్నాయి. అయితే ఈ సమస్యలకు ఇంగ్లిష్ మెడిసిన్లను వాడాల్సిన పనిలేదు. మన ఇంట్లో ఒక పదార్థంతోనే వీటికి చెక్ పెట్టవచ్చు. అదే.. అల్లం. దీన్ని మనం రోజూ వంటల్లో వేస్తుంటాం. దీంతో వంటలకు చక్కని రుచి, వాసన వస్తాయి. ఆయుర్వేద ప్రకారం అల్లం ఎన్నో ఔషధ గుణాలను కలిగి ఉంటుంది. పలు ఔషధాల తయారీలోనూ దీన్ని ఉపయోగిస్తారు. అల్లంతో టీ తయారు చేసుకుని తాగితే ఈ సీజన్‌లో ఎన్నో లాభాలు కలుగుతాయి. ఒక పాత్రలో తగినంత నీళ్లను తీసుకుని అందులో కొద్దిగా తురిమిన అల్లాన్ని వేసి 10 నిమిషాల పాటు మరిగించాలి. తరువాత వడకట్టి గోరు వెచ్చగా ఉన్నప్పుడు అందులో కాస్త తేనె, నిమ్మరసం కలిపి తాగేయాలి. ఇలా అల్లం టీని రోజుకు 2 సార్లు ఉదయం. సాయంత్రం తాగితే అనేక ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చు.వికారం, జీర్ణ సమస్యలకు..అల్లం టీని తాగడం వల్ల వికారం, వాంతికి వచ్చినట్లు ఉండడం వంటి సమస్యలు తగ్గిపోతాయి. ప్రయాణంలో వాంతులు కాకుండా ఉండాలన్నా లేదా గర్భిణీలు వాంతులను ఆపాలన్నా అల్లం టీని తాగితే ఉపశమనం లభిస్తుంది. క్యాన్సర్ కోసం కీమో థెరపీ చేయించుకునేవారికి తరచూ



సులభంగా కదులుతుంది. దీని వల్ల అజీర్తి ఉండదు. కడుపు ఉబ్బరం, గ్యాస్ తగ్గుతాయి. అల్లం టీని తాగితే జీర్ణాశయ ఎంజైమ్‌లు ఉత్పత్తి అవుతాయి. ఇవి మనం తిన్న ఆహారం సులభంగా జీర్ణం అయ్యేలా చేస్తాయి.

# మతిమరుపు సమస్య ఇబ్బందులకు గురి చేస్తుందా..? అయితే ఈ ఆహారాలను రోజూ తినండి..!



వయస్సు మీద పడుతున్న కొద్దీ సహజంగానే ఎవరికైనా సరే మెదడు పనితీరు మందగిస్తుంది. దీంతో జ్ఞాపకశక్తి, ఏకాగ్రత తగ్గిపోతాయి. ఏ విషయంపై కూడా దృష్టి సారించలేకపోతుంటారు. ముఖ్యంగా మతిమరుపు సమస్య వస్తుంది. వయస్సు మీద పడుతున్న కొద్దీ సహజంగానే ఎవరికైనా సరే మెదడు పనితీరు మందగిస్తుంది. దీంతో జ్ఞాపకశక్తి, ఏకాగ్రత తగ్గిపోతాయి. ఏ విషయంపై కూడా దృష్టి సారించలేకపోతుంటారు. ముఖ్యంగా మతిమరుపు సమస్య వస్తుంది. ఇది తీవ్రతరం అయితే అల్జీమర్స్‌కు దారి తీస్తుంది. అయితే కొందరు యుక్త వయస్సులో ఉన్నప్పటికీ మతిమరుపు సమస్యతో బాధపడుతుంటారు. మెదడు పనితీరు మందగించినట్లు అనిపిస్తుంది. దేనిపై కూడా ధ్యాస పెట్టలేకపోతుంటారు. ఏకాగ్రత లోపిస్తుంది. అలాంటి వారు కొన్ని రకాల ఆహారాలను తీసుకుంటే ఎంతగానో మేలు జరుగుతుంది. మతిమరుపు అనేది పలు రకాల కారణాల వల్ల వస్తుంది. విటమిన్లు, మినరల్స్, యాంటీ ఆక్సిడెంట్ల లోపం ఉంటే ఈ సమస్య ఎదురవుతుంది. అందుకు గాను కొన్ని ఆహారాలను తీసుకోవాల్సి ఉంటుంది. ఆ ఆహారాలు ఏమిటో ఇప్పుడు తెలుసుకుందా

**.చేపలు..**

చేపలు మన ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయి. వీటిల్లో ఒమెగా 3 ఫ్యాటీ యాసిడ్లు అధికంగా ఉంటాయి. అలాగే డోకోసాహెగ్జాఇనోయిక్ యాసిడ్ (డీహెచ్ఏ) కూడా ఉంటుంది. ఇవి మెదడు కణాలను నిర్మించేందుకు సహాయం చేస్తాయి. దీని వల్ల మెదడు, నాడీ మండల వ్యవస్థ కణాలు ఉత్తేజితం అవుతాయి. మెదడు పనితీరు మెరుగు పడుతుంది. జ్ఞాపకశక్తి, ఏకాగ్రత పెరుగుతాయి. మతిమరుపు తగ్గుతుంది. వారంలో కనీసం 2 సార్లు చేపలను తింటుంటే మతిమరుపు సమస్య నుంచి బయట పడవచ్చు. అలాగే మనకు అనేక రకాల బెర్రీ పండ్లు సైతం అందుబాటులో ఉన్నాయి. బ్లూబెర్రీలు, స్ట్రాబెర్రీలు, బ్లాక్ బెర్రీలు, రాస్ప్‌బెర్రీలను తరచూ ఆహారంలో భాగం చేసుకోవాలి. ఈ బెర్రీ పండ్లలో ఫ్లేవనాయిడ్స్, ఆంథో సయనిన్స్ అనబడే యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి. ఇవి యాంటీ ఇన్‌ఫ్లామేటరీ గుణాలను కూడా కలిగి ఉంటాయి. ఇవి మెదడుపై పడే ఆక్సీకరణ ఒత్తిడిని తగ్గిస్తాయి. దీంతో మెదడు కణాలు వాపులకు గురి కాకుండా ఉంటాయి. మెదడు కణాలు ఉత్తేజితం చెంది ఆరోగ్యంగా ఉంటాయి. దీని వల్ల మెదడు చురుగ్గా మారుతుంది. మతిమరుపు తగ్గుతుంది.

**ఆకుకూరలు..**

ఆకుపచ్చని కూరగాయలు, ఆకుకూరలను మెదడుకు అద్భుతమైన ఆహారంగా చెప్పవచ్చు. పాలకూర ఈ జాబితాలో ప్రథమ స్థానంలో నిలుస్తుంది. ఇందులో విటమిన్ కె, లుటీన్, ఫోలేట్, బీటా కెరోటిన్ అధికంగా ఉంటాయి. ఇవి మానసిక ఆరోగ్యాన్ని మెరుగు పరుస్తాయి. మెదడు యాక్టివ్‌గా పనిచేసేలా చేస్తాయి. మెదడు కణాలను నిర్మించేందుకు సహాయం చేస్తాయి. దీంతో జ్ఞాపకశక్తి పెరుగుతుంది. మతిమరుపు తగ్గిపోతుంది. అలాగే వాల్ నట్స్, బాదంపప్పు, గుమ్మడి విత్తనాలు, పొద్దు తిరుగుడు విత్తనాలను రోజూ తింటున్నా కూడా ఎంతో మేలు జరుగుతుంది. వీటిల్లో విటమిన్ ఇ అధికంగా ఉంటుంది. ఇది మెదడు కణాలకు జరిగే నష్టాన్ని నివారిస్తుంది. మెదడు కణాలను ఆరోగ్యంగా ఉంచుతుంది. వీటిల్లో ఉండే ఒమెగా 3 ఫ్యాటీ యాసిడ్లు, జింక్, మెగ్నిషియం, కాపర్, ఐరన్ వంటి పోషకాలు నాడీ మండల వ్యవస్థను ఆరోగ్యంగా ఉంచుతాయి. మతిమరుపు సమస్య తగ్గేలా చేస్తాయి.

**కోడిగుడ్డు..**

రోజూ ఒక కోడిగుడ్డును తింటే ఆరోగ్యంగా ఉండవచ్చని, ఎలాంటి రోగాలు రావని వైద్యులు చెబుతుంటారు. అయితే రోజుకు ఒక గుడ్డును తింటే మెదడు సైతం ఆరోగ్యంగా ఉంటుంది. యాక్టివ్‌గా పనిచేస్తుంది. కోడిగుడ్లలో కోలిన్ ఉంటుంది. ఇది అసిటైల్ కోలిన్ అనే న్యూరోట్రాన్స్‌మిటర్‌ను ఉత్పత్తి అయ్యేలా చేస్తుంది. దీని వల్ల జ్ఞాపకశక్తి పెరుగుతుంది. మానసిక ఆరోగ్యం మెరుగు పడుతుంది. గుడ్లలో ఉండే విటమిన్లు బి6, బి12, ఫోలేట్ వయస్సు మీద పడడం వల్ల మెదడు కణాలు క్షీణించే రేటును తగ్గిస్తాయి. దీంతో మెదడు ఎల్లప్పుడూ ఉత్తేజంగా ఉంటుంది. మతిమరుపు తగ్గిపోతుంది. అయితే కోడిగుడ్డులో ఉండే పచ్చని సొనను తింటేనే ఈ లాభాలు కలుగుతాయి. అలాగే పసుపు కూడా మెదడు ఆరోగ్యానికి మేలు చేస్తుంది. పసుపు కలిపిన పాలను తాగుతుంటే మెదడు ఆరోగ్యంగా ఉండడమే కాకుండా మెదడు కణాలు నిర్మాణమవుతాయి. దీంతో మతిమరుపు తగ్గుతుంది. జ్ఞాపకశక్తి, ఏకాగ్రత పెరుగుతాయి. ఇలా పలు ఆహారాలను తరచూ తీసుకుంటుంటే మతిమరుపు సమస్యను తగ్గించుకోవచ్చు

# అసలు మునగాకులను ఎలా తినాలి..? వీటిలో ఏమేం లాభాలు కలుగుతాయి..?



కూరగాయలు, ఆకుకూరలు అంటే మనకు మార్కెట్‌లో అందుబాటులో ఉన్నవే కనిపిస్తాయి. కానీ మన చుట్టూ పరిసరాల్లో ఉండే వాటి గురించి అంతగా ఆలోచించం. నిజానికి అలాంటి కూరగాయలు లేదా ఆకుకూరల్లోనే అనేక ఔషధ గుణాలు ఉంటాయి. కూరగాయలు, ఆకుకూరలు అంటే మనకు మార్కెట్‌లో అందుబాటులో ఉన్నవే కనిపిస్తాయి. కానీ మన చుట్టూ పరిసరాల్లో ఉండే వాటి గురించి అంతగా ఆలోచించం. నిజానికి అలాంటి కూరగాయలు లేదా ఆకుకూరల్లోనే అనేక ఔషధ గుణాలు ఉంటాయి. అలాంటి వాటిల్లో మునగాకులు కూడా ఒకటి అని చెప్పవచ్చు. వీటిని బయట మార్కెట్‌లో విక్రయించరు. అలా అని చెప్పి వీటిని తినకూడదు అని కాదు, తినవచ్చు, కానీ వాటిని తినాలని చెప్పి చాలా మందికి అవగాహన లేదు, ఆయుర్వేదం దీని గురించి చాలా స్పష్టంగా వివరించింది. మునగాకులు ఏకంగా 300కు పైగా రోగాలను నయం చేస్తాయని ఆయుర్వేద వైద్యులు చెబుతుంటారు. అయితే మునగాకులు ఆరోగ్యకరమైనవి అని తెలుసు కానీ వాటిని ఎలా తినాలి.. అని చాలా మంది సందేహిస్తుంటారు. ఇందుకు ఆయుర్వేద వైద్యులు ఏమని సమాధానాలు చెబుతున్నారో ఇప్పుడు తెలుసుకుందాం.

**మునగాకుల పొడి..**

మునగాకులను ఎండబెట్టి పొడి చేసి ఆ పొడిని ఉపయోగించవచ్చు. దీన్ని మీరు రోజూ తాగే జ్యూస్‌లలో, స్మూతీల వంటి వాటిలో కలిపి తీసుకోవచ్చు. రోజుకు 1 నుంచి 2 టీస్పూన్ల మునగాకు పొడిని వాడితే సరిపోతుంది. ఒక గ్లాస్ యాపిల్ లేదా నారింజ పండ్ల జ్యూస్‌లోనూ ఈ పొడిని కలిపి తీసుకోవచ్చు. సలాడ్స్, రోస్ట్ చేయబడిన కూరగాయలు, పాస్తా, కోడిగుడ్లపై ఈ పొడిని చల్లి తినవచ్చు. సూప్‌లు, చారు, రసం వంటి వాటిల్లోనూ కలిపి తీసుకోవచ్చు. మునగాకుల పొడితో టీ తయారు చేసి తాగవచ్చు. వేడి నీటిలో మునగాకుల పొడిని కలిపి 5 నిమిషాల పాటు అలాగే ఉంచాలి. తరువాత నీటిని వడకట్టి అందులో రుచికోసం తేనె, నిమ్మరసం కలిపి తాగవచ్చు. మీరు తినే గోధుమ బ్రెడ్ వంటి వాటిపై కూడా ఈ పొడిని చల్లి తినవచ్చు. పెరుగు, ఓట్‌మీల్, చియా విత్తనాలతోనూ కలిపి తినవచ్చు.

**మునగాకులు..**

మీరు తినే సలాడ్స్‌లో మునగాకులను నేరుగా కలిపి తినవచ్చు. రోజూ చేసుకునే కూరల్లోనూ మునగాకులను కొద్దిగా వేయవచ్చు. సూప్‌లలోనూ మునగాకులను వేసి తీసుకోవచ్చు. ఈ విధంగా మునగాకులను లేదా వాటి పొడిని తీసుకుంటే అనేక లాభాలు కలుగుతాయి. అయితే పొడి రూపంలో తీసుకుంటే 1 లేదా 2 టీస్పూన్లకు మించకూడదు. లేదంటే సైడ్ ఎఫెక్ట్స్ సంభవించే అవకాశాలు ఉంటాయి. ఇక మునగాకుల్లో అనేక పోషకాలు ఉంటాయి. ఇవి మనల్ని ఆరోగ్యంగా ఉంచుతాయి. రోగాలు రాకుండా చూస్తాయి. మునగాకుల్లో విటమిన్ సి అధికంగా ఉంటుంది. ఇది రోగ నిరోధక శక్తిని పెంచుతుంది. ఈ ఆకుల్లో ఉండే విటమిన్ ఎ కంటి చూపును పెంచడంతోపాటు రోగ నిరోధక వ్యవస్థ బలంగా మారేలా చేస్తుంది. పాలు, పాలకూర వంటి వాటి కన్నా మునగాకుల్లోనే కొన్ని వందల రెట్ల క్యాల్షియం ఎక్కువగా ఉంటుంది.

**లాభాలు..**

క్లోరోజెనిక్ యాసిడ్, బీటా కెరోటిన్ వంటి శక్తివంతమైన యాంటీ ఆక్సిడెంట్లు అధిక మొత్తంలో ఉంటాయి. ఇవి శరీరంలో అంతర్గతంగా వచ్చే వాపులను తగ్గిస్తాయి. దీంతో రక్త నాళాలు ఆరోగ్యంగా ఉంటాయి. గుండె పోటు రాకుండా నివారిస్తాయి. కొలెస్ట్రాల్ అధికంగా ఉన్నవారు రోజూ మునగాకులను తింటుంటే ఎంతగానో ఫలితం ఉంటుంది. ఈ ఆకులను తినడం వల్ల లేదా పొడిని వాడడం వల్ల షుగర్ లెవల్స్ సైతం తగ్గుతాయి. డయాబెటిస్ అదుపులో ఉంటుంది. ఇలా మునగాకులను తీసుకుంటే అనేక లాభాలను పొందవచ్చు

# బ్యాంకులు, ఇన్సూరెన్స్ కేవైసీ కష్టాలకు చెక్

**ఆగస్టు నుంచి సరికొత్త సీకేవైసీ 2.0!**

**ఆగస్టు నుంచి సెంట్రల్ కేవైసీ (సీకేవైసీ) 2.0 విధానం అమలు**

**తొలి దశలో బ్యాంకులు, బీమా సంస్థలకు వర్తింపు**

**ఖాతా తెరవాలంటే పదేపదే పత్రాలు సమర్పించాల్సిన పనిలేదు**

**ఓటీపీ సమ్మతితోనే సంస్థలు వివరాలు పొందేలా రూపకల్పన**

**ఆర్థిక మోసాలను తగ్గించి, సేవలను విస్తరించడమే ప్రధాన లక్ష్యం**




దేశంలో ఆర్థిక సేవలను మరింత సులభతరం చేసే దిశగా కేంద్ర ప్రభుత్వం ఒక కీలక ముందడుగు వేసింది. బ్యాంకులు, బీమా, మ్యూచువల్ ఫండ్స్ వంటి సేవలు పొందేందుకు వినియోగదారులు పదేపదే తమ గుర్తింపు పత్రాలు (కేవైసీ) సమర్పించాల్సిన అవసరం లేకుండా చేసే "సెంట్రల్ నో-యువర్-కస్టమర్ 2.0" (సీకేవైసీ 2.0) విధానాన్ని వచ్చే నెల, అనగా 2026 ఆగస్టు నుంచి అమల్లోకి తీసుకురానుంది. ఈ మేరకు రాయిటర్స్ ఒక కథనంలో వెల్లడించింది. తొలి దశలో బ్యాంకులు, బీమా కంపెనీలకు ఈ విధానం అందుబాటులోకి రానుండగా, ఈ ఏడాది చివరి నాటికి మ్యూచువల్ ఫండ్స్, బ్రోకరేజీ సంస్థలు కూడా ఇందులో చేరనున్నాయి. ఈ కొత్త విధానం ప్రకారం, వినియోగదారులు ఒకసారి తమ కేవైసీ వివరాలను సెంట్రల్ రిజిస్ట్రీలో నమోదు చేస్తే సరిపోతుంది. ఆ తర్వాత ఏదైనా కొత్త బ్యాంకు ఖాతా తెరవాలన్నా, బీమా పాలసీ తీసుకోవాలన్నా లేదా ఇతర ఆర్థిక సేవలు పొందాలన్నా మళ్లీ డాక్యుమెంట్లు ఇవ్వాల్సిన పనిలేదు. సంబంధిత ఆర్థిక సంస్థకు కేవలం ఓటీపీ (ఓటీపీ) ద్వారా సమ్మతి (జశీఅంవత్) తెలియజేస్తే చాలు. ఆ సంస్థ నేరుగా సెంట్రల్ రిజిస్ట్రీ నుంచి ధ్రువీకరించిన కస్టమర్ డేటాను పొందుతుంది. సింగపూర్, యూరప్‌లోని కొన్ని దేశాల్లో ఇప్పటికే ఇలాంటి వ్యవస్థలు విజయవంతంగా అమలవుతున్నాయి. ప్రస్తుతం ఉన్న సెంట్రల్ కేవైసీ రిజిస్ట్రీలో దాదాపు 120 కోట్ల రికార్డులు ఉన్నప్పటికీ, డేటా నాణ్యత సమస్యలు (ఒకే వ్యక్తి పేరు మీద పలు రికార్డులు, వివరాలు అసంపూర్ణంగా ఉండటం) కారణంగా దాని వినియోగం పరిమితంగానే ఉంది. ఈ సమస్యలను అధిగమించేందుకు సీకేవైసీ 2.0లో పలు మెరుగైన ఫీచర్లను చేర్చారు. ప్రతి రికార్డుకు ఒక 'కాన్ఫిడెన్స్/యాక్యురసీ స్కోర్' జతచేస్తారు. దీనివల్ల ఆ డేటా ఎంతవరకు నమ్మదగినదో సంస్థలు అంచనా వేయగలవని ఈ వ్యవస్థను నిర్మిస్తున్న ప్రొటీన్ ఈగవ్ టెక్నాలజీస్ తెలిపింది. దాదాపు 89 శాతం వయోజనులకు బ్యాంకు ఖాతాలు అందుబాటులోకి తెచ్చి ప్రాథమిక ఆర్థిక సేవల్లో విజయం సాధించిన భారత్, ఇప్పుడు తదుపరి దశపై దృష్టి సారించింది. ఈ కొత్త విధానం ద్వారా ఆర్థిక మోసాలను గణనీయంగా తగ్గించవచ్చని, అదే సమయంలో మ్యూచువల్ ఫండ్స్, బీమా, పెన్షన్ పథకాలలో ప్రజల భాగస్వామ్యాన్ని పెంచవచ్చని ప్రభుత్వం భావిస్తోంది. తమకున్న 50 కోట్ల మంది కస్టమర్ల బేస్‌తో పెట్టుబడిదారుల సంఖ్యను గణనీయంగా పెంచేందుకు ఈ విధానం దోహదపడుతుందని దేశంలోనే అతిపెద్ద అసెట్ మేనేజర్ అయిన ఎస్‌బీఐ ఫండ్స్ మేనేజ్‌మెంట్ ఆశాభావం వ్యక్తం చేసింది. జూలై చివరి నాటికి లేదా ఆగస్టు ఆరంభంలో బీమా రంగంలో ఇది అమల్లోకి వస్తుందని, దీని ద్వారా సమాచారం దాదాపు తక్షణమే అప్‌డేట్ అవుతుందని పాలసీబజార్ పేర్కొంది. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సెక్యూరిటీస్ అండ్ ఎక్స్ఛేంజ్ బోర్డ్ ఆఫ్ ఇండియా, ఇన్సూరెన్స్ రెగ్యులేటర్ సంయుక్తంగా ఈ ప్రతిష్టాత్మక ప్రాజెక్టును పర్యవేక్షిస్తున్నాయి. ఈ సంస్కరణ వినియోగదారులకు సౌలభ్యాన్ని పెంచడమే కాకుండా, దేశ ఆర్థిక వ్యవస్థను మరింత పారదర్శకంగా, పటిష్టంగా మార్చడంలో కీలక పాత్ర పోషించనుంది.

# సైబర్ మోసాల కారణంగా డబ్బులు కోల్పోయారా

**"మనీ రీస్టోరేషన్"తో 15 రోజుల్లో సొమ్ము వెనక్కి!**

**పోలీసు స్టేషన్లు, ఇటు బ్యాంకుల చుట్టూ తిరగాల్సిన పనిలేకుండా ఆన్‌లైన్‌లో రిఫండ్ పొందే అవకాశం**

**ఇలా అప్లై చేసుకుంటే సరి!**



టెక్నాలజీ ఎంత వేగంగా విస్తరిస్తోందో.. సైబర్ నేరాలు అదే స్థాయిలో పెరిగిపోతున్నాయి. రోజుకో కొత్తరకం మోసాలతో ప్రజల ఖాతాల్లో డబ్బులను ఇట్టే ఖాళీ చేస్తున్నారు. ఎన్ని జాగ్రత్తలు తీసుకున్నా మాటలతో సులువుగా మాయ చేసేస్తున్నారు. అయితే సైబర్ నేరాల బారినపడి పోగొట్టుకున్న సొమ్మును తిరిగి రాబట్టుకోవడం అంత సులభం కాదంటుంటారు. కానీ అది సాధ్యమే. న్యాయస్థానానికి వెళ్లకుండా ఆన్‌లైన్‌లోనే ప్రక్రియ పూర్తి చేసి పోగొట్టుకున్న సొమ్మును తిరిగి పొందొచ్చు. అది ఎలానో ఇప్పుడు చూద్దాం. సైబర్ నేరాల బాధితులకు ఊరట కలిగించేలా కేంద్ర ప్రభుత్వం ఎప్పటికప్పుడు కీలక నిర్ణయాలు తీసుకుంటూనే ఉంది. తాజాగా మరో బృహత్ ప్రణాళికను అమలుచేస్తోంది. సైబర్ నేరస్థుల చేతిలో మోసపోయిన బాధితులు అటు పోలీసు స్టేషన్లు, ఇటు బ్యాంకుల చుట్టూ తిరగాల్సిన అవసరం లేకుండా డబ్బును తిరిగి పొందే అవకాశాన్ని కేంద్ర హోంశాఖ అందుబాటులోకి తెచ్చింది. అదే "మనీ రీస్టోరేషన్ మాడ్యూల్(వీ=వీ)". ఈ ప్రక్రియ ద్వారా ఆన్‌లైన్‌లోనే డబ్బును తిరిగి పొందడం ఈజీ అవుతుంది. సైబర్ నేరాల బారిన పడిన బాధితులు వీలైనంత తొందరగా 1930 కు ఫిర్యాదు చేయగలిగితే, వెంటనే అప్రమత్తమవుతున్న బ్యాంకర్లు ఆ సొమ్మును సైబర్ నేరస్థులు విత్‌డ్రా చేసుకోకుండా ఆపేస్తున్న సంగతి తెలిసిందే. అలా ఆపిన సొమ్మును తిరిగి బాధితుడి ఖాతాకు బదిలీ చేసేందుకు తాజా ప్రక్రియ దోహదం చేయనుందని వివరిస్తున్నారు. డబ్బులు పోగొట్టుకున్న వెంటనే బాధితులు 1930కు ఫిర్యాదు చేస్తే, ఆ సమయంలో అక్‌నాలెడ్జ్‌మెంట్ నెంబర్ జనరేట్ అవుతుంది. ఫిర్యాదు అందిన వెంటనే బ్యాంకర్లు అలర్ట్ అయ్యి సైబర్ నేరగాళ్లు విత్‌డ్రా చేయకముందే ఆ సొమ్మును హోల్డ్‌లో పెడతారు. అలా ఆగిన సొమ్ముకు సంబంధించి బాధితులకు ఎంహెచ్‌ఏ నుంచి రిఫండ్ మొత్తం మంజూరు అయిందనే మెసేజ్ వస్తుంది. అప్పుడు రీఫండ్ కోసం అప్లై చేసుకోవాలి.

# "పాత పన్ను / కొత్త పన్ను విధానం"

**ఐటీఆర్ ఫైల్ చేసేందుకు ఏది మంచిది**

**జులై 31లోపు ముగియనున్న ఐటీఆర్ దాఖలు గడువు**

**రెండు పద్ధతుల మధ్య తేడాలు గమనించాలంటున్న నిపుణులు**




ఐటీఆర్ దాఖలు చేసేందుకు మరో వారం(జులై 31) రోజులు మాత్రమే అవకాశం ఉంది. దీంతో చాలా మంది ట్యాక్స్ పేయర్స్ ఆదాయపు పన్ను వివరాలు ఫైల్ చేసేందుకు ముందుకొస్తున్నారు. అయితే ఈ సమయంలో చాలామందికి వచ్చే సందేహం "ఏ పన్ను విధానాన్ని ఎంచుకోవాలి పాత విధానమా లేక కొత్త పన్ను పద్ధతా అని. అయితే, కేవలం పన్ను తగ్గించుకోవడమే కాకుండా, ఎలాంటి ఇబ్బందులూ లేకుండా ఐటీఆర్ ప్రక్రియను విజయవంతంగా పూర్తి చేయాలంటే పాత, కొత్త విధానాల మధ్య ఉన్న తేడాలను విశ్లేషించుకోవాలని నిపుణులు చెబుతున్నారు. మరి ఆ వివరాలు ఈ స్టోరీలో చూద్దాం. వివిధ రకాల ఆర్థిక పథకాల్లో పెట్టుబడులు పెట్టి, పన్ను మినహాయింపులు పొందాలనుకునే వారికి, పాత పన్ను విధానం ప్రయోజనకరంగా ఉంటుందని ఆర్థిక నిపుణులు చెబుతున్నారు. ఇందులో సెక్షన్ 80ఛ కింద పబ్లిక్ ప్రావిడెంట్ ఫండ్(ఫ్రాఫీ), లైఫ్ ఇన్సూరెన్స్ ప్రీమియం, ఈఎల్ఎస్ఎస్, సెక్షన్ 80ణ కింద హెల్త్ ఇన్సూరెన్స్ ప్రీమియం, గృహరుణానికి చెల్లించే వడ్డీపై మినహాయింపులను క్లెయిమ్ చేసుకోవచ్చని చెబుతున్నారు. క్రమశిక్షణతో పొదుపు చేసుకుంటూ, పన్ను భారాన్ని తగ్గించుకోవాలనుకునే వారికి ఈ విధానం ఒక చక్కని మార్గమని వివరిస్తున్నారు. ఇక్కడ ఎలాంటి మినహాయింపులతో సంబంధం ఉండదని, తక్కువ పన్ను రేట్లతో అత్యంత సులభంగా రిటర్నులు దాఖలు చేయాలనుకునే వారికి ఈ విధానం అనుకూలంగా ఉంటుందని చెబుతున్నారు. పెట్టుబడుల రశీదులను భద్రపర్చడం, వాటిని సమర్పించడం వంటి ఇబ్బందులు లేకుండా నేరుగా పన్ను లెక్కించుకోవడానికి ఇది వీలు కల్పిస్తుందని వివరిస్తున్నారు. ఐటీఆర్ ఫైల్ సమయంలో పన్ను చెల్లింపుదారులు చేసే చిన్న పొరపాట్లు పెద్ద సమస్యలకు దారి తీస్తాయని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఫారం-26ూూ, వార్షిక సమాచార నివేదిక (ఏఐఎస్)లలో నమోదైన వివరాలను, తమ ఆదాయ వివరాలతో పోల్చి చూసుకోకపోవడం పొరపాటు అని చెబుతున్నారు. ఇక వ్యాపారులు, పెట్టుబడులు పెట్టిన వారు తమ అన్ని ఆదాయ వనరులనూ వెల్లడించకపోవడం వల్ల.. ఆదాయపు పన్ను శాఖ నుంచి నోటీసులు వచ్చే ప్రమాదం ఉందంటున్నారు. తొలిసారి ఐటీఆర్ దాఖలు చేసేవారు, అవగాహన లేకుండా చేసే పొరపాట్ల వల్ల నోటీసులు అందుకునే ఆస్కారం ఉంది. కాబట్టి, అవసరాన్ని బట్టి, నిపుణుల సేవలను తీసుకోవడం మంచిదంటున్నారు. ముఖ్యంగా షేర్లలో స్వల్పకాలిక మూలధన లాభాలు ఉన్నవారు జాగ్రత్తగా ఉండాలని హెచ్చరిస్తున్నారు. రిఫండ్ కోసం ఐటీ రిటర్నులు ఫైల్ చేయడం తప్పనిసరి అని నిపుణులు చెబుతున్నారు. అలాగే ఫైన్ లేకుండా ఉండేందుకు గడువు లోపు ఐటీఆర్ సమర్పించాలని చెబుతున్నారు. చివరి నిమిషం వరకూ వేచి చూడకుండా, ముందే కావాల్సిన డాక్యుమెంట్లను రెడీగా ఉంచుకుని లాస్ట్ డేట్‌లోపు ఈ ప్రక్రియను పూర్తి చేయడం వల్ల ప్రశాంతంగా ఉండొచ్చని చెబుతున్నారు. ఉద్యోగులు, వ్యాపారులు, తొలిసారి పన్ను చెల్లించే వారు తమ ఆదాయ వనరులు, పొదుపు లక్ష్యాలను బట్టి, సరైన నిర్ణయం తీసుకోవాలంటున్నారు. నిలకడైన ఆదాయం ఉన్న ఉద్యోగులు, పొదుపు పథకాల్లో మదుపు చేసిన వారికి వివిధ మినహాయింపులు ఉన్న పాత విధానం మేలు చేయొచ్చని చెబుతున్నారు. రూ. 12,75,000 లోపు (ఆదాయం రూ. 12 లక్షలు, రూ. 75 వేలు ప్రామాణిక తగ్గింపుతో కలిపి) ఆదాయం ఉన్న వారు ఎటువంటి సందేహం లేకుండా కొత్త విధానాన్ని ఎంచుకోవాలని సూచిస్తున్నారు. వ్యాపారుల ఆదాయాలు, పెట్టుబడులు వైవిధ్యంగా ఉంటాయి. కాబట్టి, సులభంగా ఉండే, కొత్త పద్ధతిని పరిశీలించవచ్చని చెబుతున్నారు. అలాగే తొలిసారి పన్ను రిటర్నులు దాఖలు చేసేవారు, కొత్త విధానం ద్వారా ఈ ప్రక్రియను సులభంగా పూర్తి చేయవచ్చని వివరిస్తున్నారు.

# ఆర్థిక విషయాల్లో "ఏఐ" వాడుతున్నారా

**ఈ సమాచారం షేర్ చేస్తే కష్టమేనట!**

**రోజురోజుకూ పెరుగుతోన్న కృతిమ మేధ వాడకం**

**ఆర్థిక విషయాల్లో సలహాల కోసం వాడుతుంటే మాత్రం డేంజరే అంటున్న నిపునణులు!**




'ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్'.. దీని గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. ప్రస్తుత రోజుల్లో ప్రతి ఒక్కరి జీవితంలోనూ ఇది భాగమైంది. ఏ చిన్న విషయం గురించి తెలుసుకోవాలన్నా దీనిని ఉపయోగించి క్షణాల్లో తెలుసుకుంటున్నారు. అయితే చాలా మంది ఏఐని వాడి ఆర్థిక విషయాలు కూడా తెలుసుకుంటున్నారు. ముఖ్యంగా ఆర్థిక ప్రణాళికలు, పన్ను ఆదా మార్గాలు, బీమా పాలసీలు వంటి విషయాల గురించి కృత్రిమ మేధ టూల్స్‌ను అడిగేస్తున్నారు. ఈ క్రమంలో పలు విషయాలు కూడా షేర్ చేస్తున్నారు. అయితే ఈ ఏఐ బాట్లతో ఆర్థిక విషయాలు పంచుకునే క్రమంలో కొన్ని జాగ్రత్తలు తీసుకోవాలంటున్నారు సైబర్ నిపుణులు. ఆ వివరాలు ఈ స్టోరీలో చూద్దాం. గృహరుణం ఎంత తీసుకోవాలి సిప్ చేస్తే ఎంత లాభం వస్తుంది ఎక్కడ పెట్టుబడి పెట్టాలి ఇలాంటి ఆర్థిక అంశాలపై అవగాహన పెంచుకునేందుకు ఏఐ చాట్‌బాట్లు ఉపయోగకరంగానే ఉంటున్నాయని నిపుణులు చెబుతున్నారు. అయితే త్వరితగతిన సలహాలు పొందాలనే ఆలోచనలో కొంతమంది పంచుకోకూడని సమాచారాన్నీ ఏఐకి సమర్పిస్తున్నారని అంటున్నారు. ఒక్కసారి కంప్యూటర్ లేదా మొబైల్ నుంచి సమాచారం బయటకు వెళ్లి ఏఐ సర్వర్లలో చేరితే దానిపై మనకు ఎలాంటి నియంత్రణా ఉండదని సైబర్ సెక్యూరిటీ నిపుణులు స్పష్టం చేస్తున్నారు. ఈ క్రమంలోనే జాగ్రత్తగా ఉండాలని సూచిస్తున్నారు. సమాచారం అధికంగా ఇస్తే, ఏఐ మంచి సలహాలు ఇస్తుందని కొందరు భావిస్తారు. కానీ, ఇది పూర్తిగా నిజం కాదంటున్నారు నిపుణులు. ూఖా పెట్టుబడులను పెంచుకోవాలా లేదా అప్పులు తగ్గించుకోవాలా అనే వివరాల కోసం బ్యాంకు ఖాతా వివరాలు, డెబిట్ కార్డు సంఖ్య, యూపీఐ పిన్ లేదా నెట్ బ్యాంకింగ్ ఐడీలు ఏమాత్రమూ అవసరం లేదంటున్నారు. వీటిని ఏఐ చాట్‌బాట్లతో ఎప్పుడూ పంచుకోవద్దని సూచిస్తున్నారు. ఆదాయపు పన్ను ఫారాలు, పే స్లిప్స్ లేదా లోన్ డాక్యుమెంట్స్‌ను నేరుగా ఏఐ బాట్లలో అప్‌లోడ్ చేయడం పెద్ద ప్రమాదానికి దారితీయొచ్చని హెచ్చరిస్తున్నారు. ఎందుకంటే ఈ పత్రాలలో పాన్, ఆధార్ వంటి కీలక వ్యక్తిగత సమాచారం ఉంటుందని.. అది దుర్వినియోగం అయ్యే అవకాశం ఉంటుందని చెబుతున్నారు. ఒకవేళ డాక్యుమెంట్ల ద్వారా సలహా పొందాలనుకుంటే అందులో ఉండే వ్యక్తిగత వివరాలను పూర్తిగా తొలగించి, కేవలం సంబంధిత గణాంకాల వరకే పంచుకోవాలని స్పష్టం చేస్తున్నారు. ఆర్థిక వివరాల గురించి సలహాలు అడిగేటప్పుడు కార్డు సంఖ్య, సీవీవీ, ఓటీపీలాంటివి అవసరం లేదంటున్నారు. చాట్‌బాట్ లేదా వెబ్‌సైటులో ఇలాంటివి అడిగితే వెంటనే అప్రమత్తం కావాలని చెబుతున్నారు. ఆర్థిక విషయాలపై ప్రాథమిక అవగాహన పెంచుకోవడానికి ఏఐ సరిపోతుందని, కానీ అది మీ పూర్తి ఆర్థిక స్థితిని అర్థం చేసుకోలేదంటున్నారు. దీనికోసం వ్యక్తిగత ఆర్థిక నిపుణుల సలహాలు తీసుకోవడమే మంచిదంటున్నారు. ఏఐ సూచనలు, సలహాలతో ఎట్టి పరిస్థితుల్లోనూ పెట్టుబడి నిర్ణయాలు తీసుకోవద్దని హెచ్చరిస్తున్నారు. ప్రశ్నలు అడిగే తీరును బట్టి, ఏఐ జవాబులు ఆధారపడి ఉంటాయంటున్నారు నిపుణులు. కాబట్టి, ప్రశ్న ఏమిటి అనేది ముందుగానే అనుకోవాలని, అంతమేరకు మాత్రమే ఏఐని వాడాలంటున్నారు. అడిగిన వివరాలన్నీ ఇస్తూ ఉంటే, చేజేతులా ఆర్థిక మోసగాళ్ల బారిన పడినట్లే అనే విషయాన్ని గుర్తుంచుకోవాలని సూచిస్తున్నారు.




# భారత్ భవిష్యత్ గ్యాస్ అవసరాలు తీర్చేందుకు ఈ సంస్కరణలు మస్ట్!

**గల్ఫ్ సంక్షోభం కారణంగా దిగుమతులపై ఆధారపడటం ప్రమాదకరంగా మారినందున, మౌలిక సదుపాయాల విస్తరణతో పాటు దిగుమతుల వైవిధ్యం అవసరమని నివేదిక**



భారతదేశంలో సహజ వాయువు డిమాండ్‌ను పెంచడానికి ఎల్ఎన్‌జీ దిగుమతి సామర్థ్యంతో పాటు రవాణా, పంపిణీ మౌలిక వసతులు, ధరల నియంత్రణలో సంస్కరణలు కీలకమని ఇంటర్నేషనల్ గ్యాస్ యూనియన్ నివేదిక పేర్కొంది. గల్ఫ్ సంక్షోభం కారణంగా దిగుమతులపై ఆధారపడటం ప్రమాదకరంగా మారినందున, మౌలిక సదుపాయాల విస్తరణతో పాటు దిగుమతుల వైవిధ్యం అవసరమని నివేదిక సూచించింది. ఇటీవలి హోర్ముజ్ జలసంధి వివాదం వల్ల భారతదేశ గ్యాస్ సరఫరా వ్యవస్థలోని బలహీనతలు బయటపడ్డాయి. భారత్ తన ఎల్పీజీ, ఎల్ఎన్‌జీ అవసరాల కోసం గల్ఫ్ దేశాలపై, ముఖ్యంగా ఖతార్‌పై ఎక్కువగా ఆధారపడుతోంది. భౌగోళికంగా దగ్గరగా ఉన్న దేశాల నుంచి దిగుమతులు చేసుకోవడం సులభమే అయినప్పటికీ, అక్కడ యుద్ధాలు లేదా ఉద్రిక్తతలు జరిగినప్పుడు సరఫరా నిలిచిపోయే ప్రమాదం ఉందని ఈ సంక్షోభం నిరూపించింది. ఈ ధరల పెరుగుదల భారం భారతీయ విద్యుత్ ఉత్పాదక కంపెనీలు, పరిశ్రమలు, సామాన్య వినియోగదారులపై తీవ్ర ప్రభావం చూపుతుంది. భారతదేశం తన సహజ వాయువు, ఎల్పీజీ అవసరాలను తీర్చడానికి దిగుమతులపై అధికంగా ఆధారపడి ఉంది. దేశీయ గ్యాస్ ఉత్పత్తి దేశ డిమాండ్‌లో సుమారు 50- 52 శాతాన్ని తీరుస్తుంది. మిగిలినది ప్రధానంగా ఖతార్, ఆస్ట్రేలియా, అమెరికా, రష్యా నుంచి ద్రవీకృత సహజ వాయువు (ఎల్ఎన్‌జీ) దిగుమతుల ద్వారా తీర్చుతున్నారు. ముఖ్యంగా ద్రవీకృత పెట్రోలియం గ్యాస్ (ఎల్పీజీ) విషయంలో మరింత ఆధారపడటం స్పష్టంగా కనిపిస్తుంది. ప్రపంచంలోనే అతిపెద్ద ఎల్పీజీ దిగుమతిదారుల్లో ఒకటిగా ఉన్నప్పటికీ, భారతదేశం తన ఎల్పీజీ అవసరాల్లో సుమారు 60-65 శాతాన్ని దిగుమతి చేసుకుంటోంది. దీర్ఘకాలంలో గల్ఫ్ దేశాల్లో ఉద్రిక్తతలు తగ్గితే పరిస్థితులు మెరుగుపడవచ్చని నివేదిక తెలిపింది. ఈ దశాబ్దం ముగిసేలోపు ప్రపంచవ్యాప్తంగా కొత్త గ్యాస్ ప్రాజెక్టులు అందుబాటులోకి రానున్నాయని, దీనివల్ల మార్కెట్లో గ్యాస్ సరఫరా పెరిగి, ధరలు తగ్గుతాయని చెప్పింది. అంతర్జాతీయంగా ధరలు తగ్గినప్పుడు భారత్ త్వరగా స్పందించి, తక్కువ ధరకు గ్యాస్ కొనుగోలు చేసేలా నిబంధనలను సరళీకరించాలని సూచించింది. టెర్మినల్ బుకింగ్ ఫీజులు, ఎంట్రీ ఛార్జీలను తగ్గించడం ద్వారా టెర్మినల్స్ వినియోగాన్ని పెంచవచ్చని అభిప్రాయపడింది. దేశంలో బొగ్గుతో పోలిస్తే గ్యాస్ వాడకం పెరగాలంటే రవాణా వ్యవస్థ మెరుగుపడాలని నివేదిక పేర్కొంది. ప్రస్తుతం ఉత్తర, తూర్పు, మధ్య భారత దేశాల్లో గ్యాస్ పైప్‌లైన్ నెట్‌వర్క్ చాలా తక్కువగా ఉందని తెలిపింది. పైప్‌లైన్ సౌకర్యం సరిగ్గా లేకపోవడం వల్ల రవాణా ఖర్చులు పెరిగి, వినియోగదారులకు గ్యాస్ చాలా ఎక్కువ ధరకు లభిస్తోందని చెప్పింది. అందువల్ల తక్కువ రవాణా ఛార్జీలతో కొత్త పైప్‌లైన్లను నిర్మించాల్సి ఉంటుందని తెలిపింది. గ్యాస్ ధరల విషయంలో స్పష్టమైన సంస్కరణలు ఉంటేనే పెట్టుబడులు వస్తాయని చెప్పింది. గత పదేళ్లలో భారత్ తన ధరల విధానాన్ని పలుమార్లు మార్చిందని, 2015లో అంతర్జాతీయ మార్కెట్ ధరలతో, 2022లో క్రూడ్ ఆయిల్ ధరలతో దీనిని ముడిపెట్టిందని గుర్తు చేసింది. ప్రస్తుత విధానం వల్ల ధరలు కొంత అదుపులో ఉన్నప్పటికీ, పాత పద్ధతిని వాడి ఉంటే గ్యాస్ ఇంకా తక్కువ ధరకే లభించేదని అంచనా వేసింది. ప్రస్తుతం దేశీయ గ్యాస్ ధర 1 యూనిట్ కు 7 అమెరికన్ డాలర్ల కంటే ఎక్కువగా ఉంది. హర్మూజ్ జలసంధిలో నెలకొన్న రవాణా అంతరాయాలకు ఏదైనా పరిష్కారం లభిస్తే, అది గ్యాస్ ధరల్లో వేగవంతమైన సవరణకు దారితీస్తుందని కూడా అంచనా వేసింది. గల్ఫ్ సంక్షోభం వల్ల ముప్పు ఉన్నప్పటికీ, కేవలం ఒకే దేశంపై ఆధారపడకుండా వివిధ దేశాల నుంచి గ్యాస్ కొనుగోలు చేయడం ద్వారా ఈ ప్రమాదాన్ని తగ్గించవచ్చని సూచించింది. అయితే దేశీయ మౌలిక సదుపాయాల అడ్డంకులు, మార్కెట్ పరిమితుల లోపాలను సరిదిద్దుకుంటే సమస్యలు పరిష్కరమవుతాయని పేర్కొంది.

# రెండేళ్లలో రూ.10 కోట్లు... ఇన్‌స్టాగ్రామ్ ఇన్‌ఫ్లుయెన్సర్ సక్సెస్ స్టోరీ!



సోషల్ మీడియా ట్రెండ్స్‌ల వెనుక పరుగులు తీయకుండా, తన నిజ జీవిత కథలను పంచుకుంటూ ఒక మహిళా ఇన్‌స్టాగ్రామ్ క్రియేటర్ సంచలనం సృష్టించారు. అలెక్స్ పెట్రాకివా అనే ఈ కంటెంట్ క్రియేటర్, కేవలం రెండున్నర ఏళ్లలోనే 1 మిలియన్ డాలర్లకు పైగా (సుమారు రూ. 10 కోట్లు) ఆర్జించి ఎందరికో స్ఫూర్తిగా నిలుస్తున్నారు. 2024 జనవరిలో అలెక్స్ పోస్ట్ చేసిన ఒక వీడియో వైరల్ కావడంతో ఆమె ప్రయాణం వేగవంతమైంది. కేవలం రెండు నెలల వ్యవధిలోనే ఒక పోస్ట్‌కు 600 డాలర్లు సంపాదిస్తూ ఆమె తన మొదటి బ్రాండ్ డీల్‌ను దక్కించుకున్నారు. ఆ ఏడాది చివరి నాటికి డిజిటల్ ఉత్పత్తులు, కంటెంట్ క్రియేషన్ ద్వారా దాదాపు 1.20 లక్షల డాలర్ల ఆదాయాన్ని గడించారు. ఈ విజయంతో ఆమె తన కార్పొరేట్ ఉద్యోగానికి రాజీనామా చేయడమే కాకుండా, విస్తరిస్తున్న తన వ్యాపార బాధ్యతలను పర్యవేక్షించేందుకు తన భర్తను కూడా పూర్తిస్థాయి ఉద్యోగిగా నియమించుకున్నారు. తన విజయ రహస్యాలను వెల్లడిస్తూ, కేవలం ప్రాచుర్యం కోసం పాకులాడకుండా, నిజ జీవిత లక్ష్యాలను డాక్యుమెంట్ చేయడంపైనే దృష్టి సారించినట్లు అలెక్స్ తెలిపారు. ఎన్ని విఫల యత్నాలు ఎదురైనా వెనుకడుగు వేయకుండా, ఆశించిన ఫలితాలు రానప్పుడు సరికొత్త వ్యూహాలతో ప్రయోగాలు చేయడమే తనను ఈ స్థాయికి చేర్చిందని ఆమె పేర్కొన్నారు. ప్రస్తుతం తనలాంటి కంటెంట్ క్రియేటర్లకు చేయూతనిచ్చేందుకు అలెక్స్ జూలై 26న 'వన్ గుడ్ సిరీస్' అనే ప్రత్యేక కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నారు.



# ఎప్పటికైనా రాజమౌళి, సుకుమార్ దర్శకత్వంలో నటిస్తే చాలు

మాస్‌రాజా రవితేజ హీరోగా నటించిన మిస్టర్ బచ్చన్ చిత్రంతో తెలుగు సినీ పరిశ్రమలోకి హీరోయిన్‌గా భాగ్యశ్రీ బోర్సే అడుగుపెట్టింది. మొదటి సినిమా ఫ్లాప్ అయినా తన నటనతో మంచి గుర్తింపు తెచ్చుకుంది. తాజాగా భాగ్యశ్రీ, అఖిల్‌తో కలిసి నటించిన లెనిన్ సినిమా ఆమె కెరీర్‌కు మలుపు తిప్పింది. తాజాగా ఈ బ్యూటీ ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ తన కెరీర్‌పై ప్రత్యేకమైన కలలు ఏమీ పెట్టుకోలేదని స్పష్టం చేసింది. నాకు ఎలాంటి డ్రీమ్ రోల్స్ లేవు.. ఫ్లోలో వెళ్లిపోవడమే. టార్గెట్లు లాంటివి పెట్టుకుంటే టెన్షన్ వస్తుంది. చిన్న చిన్న టైమ్ లైన్స్ పెట్టుకొని ముందుకు సాగితే మనసుకు చాలా హాయిగా ఉంటుందని ఆమె చెప్పింది.తెలుగు ఇండస్ట్రీలోనే సెటిల్ అవ్వాలని నిర్ణయించుకున్న భాగ్యశ్రీ, తన చివరి చిత్రం కూడా తెలుగులోనే చేస్తానని ఇప్పటికే తెలిపింది. అలా ఈ గ్యాప్‌లో రాజమౌళి, సుకుమార్ దర్శకత్వంలో నటిస్తేచాలని ఆమె ఆశాభావం వ్యక్తం చేసింది. ప్రస్తుతం భాగ్యశ్రీ తెలుగు నేర్చుకుంటోంది. అంతేకాదు తెలుగు సంస్కృతికి కూడా అలవాటు పడుతోంది. ఉదయం అల్పాహారం నుంచి డిన్నర్ వరకు అన్నింటిలో తెలుగు వంటకాలను ఇష్టపడుతోంది. బ్రేక్‌ఫాస్ట్‌లో ఇడ్లీ, దోశ, ఊతప్పం, ఉప్మా వంటి వంటకాలు తన ఫేవరెట్ లిస్ట్‌లో ఉన్నాయని వెల్లడించింది.

ఇక తనకు ప్రత్యేకంగా ఏ నగరంలో సెటిల్ అవ్వాలని లేదని, కానీ హిల్ స్టేషన్లు అంటే చాలా ఇష్టమని తెలిపింది. బీచ్‌ల కంటే కొండ ప్రాంతంలో ఉండడమే తనకు హాయిగా అనిపిస్తుందని చెప్పింది. ఇటీవల తన సంపాదనతో తల్లికి మొబైల్ ఫోన్ కొనిచ్చిందని తెలిపింది. తనది మధ్యతరగతి కుటుంబమని.. కానీ తల్లిదండ్రుల కోసం ఎంత ఖర్చు పెట్టినా తప్పులేదని ఆమె భావోద్వేగంగా చెప్పింది.



# ఎన్టీఆర్ డ్రాగన్.. మరో స్టార్ నటుడి ఎంట్రీ..!

జూనియర్ ఎన్టీఆర్- ప్రశాంత్ నీల్ కాంబోలో ఓ పవర్‌ఫుల్ యాక్షన్ ఎంటర్‌టైనర్ రాబోతోంది. ఈ మూవీకి డ్రాగన్ అనే టైటిల్ పెట్టనున్నారని ప్రచారం జరుగుతోంది. కేజీఎఫ్ తర్వాత నీల్ తెరకెక్కిస్తోన్న మూవీ కావడంతో టాలీవుడ్ అభిమానుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి. ప్రస్తుతం ఈ మూవీ షూటింగ్ శరవేగంగా జరుగుతోంది. ఈ నేపథ్యంలోనే డ్రాగన్‌కు సంబంధించిన ఓ క్రేజీ టాక్ వైరలవుతోంది. ఈ చిత్రంలో బాలీవుడ్ స్టార్ నటుడు మనోజ్ భాజ్‌పేయి నటించనున్నారని లేటేస్ట్ బజ్ వినిపిస్తోంది. ఇప్పటికే అతన్ని మేకర్స్ సంప్రదించారని టాక్. ఓ కీలక పాత్ర కోసం మనోజ్‌ను చిత్ర యూనిట్ అడిగినట్లు తెలుస్తోంది. ఓకే అయితే వచ్చే షూటింగ్ షెడ్యూల్‌లోనే మనోజ్ ఎంట్రీ ఇస్తాడని సమాచారం. దీనిపై ఇంకా అధికారిక ప్రకటన రావాల్సి ఉంది. ఈ చిత్రంలో కాంతార బ్యూటీ రుక్మిణి వసంత్ హీరోయిన్‌గా కనిపించనుంది. కాగా.. ఈ సినిమాను మైత్రీ మూవీ మేకర్స్ బ్యానర్‌లో భారీ బడ్జెట్‌తో నిర్మిస్తున్నారు. ఈ మూవీకి నందమూరి కల్యాణ్‌రామ్, నవీన్ యేర్నెని, వై. రవిశంకర్, కొసరాజు హరికృష్ణ నిర్మాతలుగా వ్యవహరిస్తున్నారు. ఈ చిత్రం వచ్చే ఏడాది థియేటర్లలో సందడి చేయనుంది.

# అగధ ప్రచార జాతర

దర్శక,నిర్మాత ఎంఎస్ రాజు రూపొందించిన డివైన్ మిస్టిక్ థ్రిల్లర్ 'అగధ'. కాశీ విశాలాక్షి బలుసు నిర్మించారు. కామాక్షి భాస్కర్ల, శ్రవణ్‌రెడ్డి ప్రధానపాత్రధారులు. ఆగస్ట్ 14న సినిమా విడుదల కానున్నది. ఈ సందర్భంగా తెలంగాణలోని చారిత్రక, ఆధ్యాత్మిక పుణ్యక్షేత్రం బల్కంపేట ఎల్లమ్మ-పోచమ్మ దేవాలయంలో అమ్మవార్ల దివ్య ఆశీస్సులతో ఈ చిత్ర ప్రచారానికి శ్రీకారం చుట్టారు. 'కొంతమేర అమ్మవారిపై ఆధారపడ్డ కథ ఇది. అనుకోకుండా బల్కంపేట అమ్మవార్ల ఆశీస్సులతో ప్రచారం మొదలవ్వడం ఆనందంగా ఉంది. భారీ బడ్జెట్‌తో ఈ సినిమాను నిర్మించాం. గ్రాండ్‌గా విడుదల చేస్తున్నాం. త్వరలోనే ట్రైలర్ రానుంది' అని ఎంఎస్‌రాజు తెలిపారు. ఈ మధ్యకాలంలో ఇలాంటి సినిమా రాలేదు. ఈ తరహా కథలకు ఇదో ట్రెండ్ సెట్టర్ అవుతుంది. ఎంఎస్‌రాజు నిర్మించిన 'దేవి' సంచలన విజయం సాధించింది. 'అగధ' విషయంలో మళ్లీ ఆ చరిత్ర రిపీట్ కానుంది' అని నిర్మాత కాశీ విశాలాక్షి బలుసు నమ్మకం వెలిబుచ్చారు. కథానాయిక కామాక్షి భాస్కర్ల ప్రత్యేకంగా అలంకరించుకొని భక్తిశ్రద్ధలతో అమ్మవార్లకు బోనాలు సమర్పించారు. చిత్ర సమర్పకులు అజయ్ కేఆర్, ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్ ఎన్వీఎన్‌లతోపాటు నటులు సుబ్బరాజు, హీరో శ్రవణ్‌రెడ్డి కూడా పాల్గొన్నారు.




# పారితోషికంగా 20కోట్లు?

ఇండియన్ ఫిల్మ్ ఇండస్ట్రీలోని టాప్ 5 హీరోయిన్లలో సాయిపల్లవి కచ్చితంగా ఉంటారు. ఇప్పటివరకూ సాయిపల్లవి రిజక్ట్ చేసిన సినిమాలు ఉన్నాయి గానీ, సాయిపల్లవిని రిజక్ట్ చేసిన సినిమాలు లేవు. దటీజ్ సాయిపల్లవి. ఆమెను మెప్పించాలంటే ముందు మంచి కథతో వెళ్లాలనేది దేశవ్యాప్తంగా ఉన్న దర్శకనిర్మాతల మాట. కథకు, పాత్రకూ తొలిప్రాధాన్యతనిచ్చే సాయిపల్లవి.. అసలు పారితోషికం ఎంత తీసుకుంటుంది? అనేది మాత్రం చాలామందికి తెలీదు. కానీ ప్రస్తుతం బీటౌన్ సమాచారం ప్రకారం నితేష్ తివారీ దర్శకత్వంలో ఆమె నటిస్తున్న 'రామాయణ' చిత్రానికి రెండు భాగాలకు గాను రూ.20 కోట్లను ఆమె రెమ్యునరేషన్‌గా అందుకుంటున్నదని తెలిసింది. అంటే సినిమా పదికోట్లన్నమాట. ఈ స్థాయి పారితోషికం అందుకునే తారలు ఇండియాలో అరుదు.



EDITOR, PRINTER AND OWNER BY B.JAVEED BASHA Printed at M/S Aliya Publication, #7/235 - A Maniyar Street,Near Main Bazar, Tadipatri -515411,Anantapur District Andra Pradesh,Published at #1/111, SC PETA,RAMPAYARRAM PALEM,GOKARAM (V&P),GOKARAM (M), GOKARAM.EAST GODAVARI-533286Andra Pradesh EDITOR B.JAVEED BASHA PRGI. NO : APTEL/26/A4786, Cell : 83339 79192 , 83339 75354 , E-mail : akshratimes@gmail.com